ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కడప
: fb.com/vaartha Digital
Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
22-8-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 202 పేజీలు: 10+4 వెల: 6.50

పార్లమెంటు ఉభయ సభలు నిరవధికంగా వాయిదా

ఇపిఎఫ్ 'డెత్ రిలీఫ్ ఫండ్' రూ. 15 లక్షలకు పెంపు

5లో


# మరింత సమర్థంగా గ్రామ పాలన

## పంచాయతిరాజ్ చట్ట సవరణలు గ్రామీణాభివృద్ధికి దోహదం

### అధికార భాష కమిషన్‌కు 'మండలి' పేరు

### వార్డు సచివాలయాల్లో 993, చింతూరు సిహెచ్‌సిలో 56 కొత్త పోస్టులు

### కేబినెట్ సమావేశంలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీ రాజ్ చట్టసవరణలు గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తాయని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. గ్రామీణపాలన,ఇతరంశాలపై సుదీర్ఘ కసరత్తు నేపథ్యంలో ప్రభుత్వం మార్పులు తీసుకుని వచ్చిందన్నారు.అంశాలపై మంత్రులకు అవగాహన ఉండాలి.ప్రజలకు వివరించాలన్నారు. సచివాలయంలో ఎపి మంత్రివర్గ సమావేశం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగింది. కేబినెట్ భేటీలో దాదాపు 33కిపైగా అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలపింది.ఎపి సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ 2025-30పై చర్చించి నిర్ణయం తీసుకున్నారు.. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు కోసం రూపొందించిన మార్గదర్శకాలపైనా చర్చించింది. అధికారిక భాషా కమిషన్ పేరుని మండలి వెంకట కృష్ణారావు అధికారిక భాషా కమిషన్‌గా మార్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పునకు సంబంధించి నాలా చట్ట సవరణలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

51వ సిఆర్‌డిఎ సమావేశం ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది.అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో 904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు మంత్రవర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారు. సిఆర్‌డిఎ పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపుల సమీక్షకు మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించి ఎపిజిఎస్ అండ్ డబ్ల్యూఎస్ చట్టం, 2023కి అవసరమైన సవరణలపై కేబినెట్‌లో చర్చకు వచ్చింది. రాజధాని అమరావతిలో చేపట్టే వివిధ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటుకు సిఆర్‌డిఎ అథారిటీ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదాన్ని తెలియచేసింది.

రాజధానిలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు, స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రీస్, రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, రోప్‌వే లాంటి ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు చేసేందుకు అంగీకారాన్ని తెలిపింది. మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్‌లో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటుకు ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద భూ సమీకరణ చేసేందుకు అమోదించింది. మంగళగిరి లోని ఆత్మకూరు వద్ద 78 ఎకరాల్లో గోల్డ్ క్లస్టర్‌ను ఏర్పాటు చేసేందుకు భూ సమీకరణ చేయాలన్న సిఆర్‌డిఎ ప్రతిపాదనకు అథారిటీ అమోదాన్ని తెలియచేసింది. దీని కోసం ప్రత్యేకంగా ఎల్పీఎస్ నిబంధనలకు కూడా అథారిటీ ఆమోదించింది. గోల్డ్ క్లస్టర్ వద్ద ప్రత్యేక ఎకో సిస్టం వచ్చేలా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు జారీచేసిన ఆదేశాలపై మంత్రిమండలి చర్చించిందిజ.రూ.5 వేల కోట్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని.20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని సిఆర్‌డిఎ అథారిటి అభిప్రాయాన్ని కేబినేట్ మద్దతు తెలిపింది. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామ >>2



గురువారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి పదవికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి. చిత్రంలో సోనియా, ఖర్గే, ప్రియాంక తదితరులు

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు

### ఉపరాష్ట్రపతి పదవికి విపక్షాల అభ్యర్థి

### ఆయనకు మద్దతుగా 160 మంది ఎంపీల సంతకాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, శరద్‌పవార్ సహా విపక్ష పార్టీల నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్‌సిపి (ఎస్పీ) అధినేత శరద్‌పవార్, ఎస్పీ నేత రామ్ గోపాల్ యాదవ్, డిఎంకె తిరుచ్చి శివ, టిఎంసి >>2

# ఢిల్లీ వెళ్లిన సిఎం

### నేడు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం ఢిల్లీవెళ్లారు. సాయంత్రం 6 గంటలకు విజయవాడ ఎయిర్ పోర్ట్‌నుంచి బయలుదేరి ఢిల్లీవెళ్లారు. 22 వతేది మధ్యాహ్నం 2 గంటలకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మాలా సీతారామన్‌తో సిఎం భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర మంత్రికి వివరించి ఆర్థిక సాయం కోరనున్నారు. సాస్కితోపాటు పూర్వోదయ పథకం తరహాలో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా రాష్ట్రానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేయనున్నారు. రేపు సాయంత్రం 5 గంటలకు ఢిల్లీలోని ఓ ప్రైవేటు హోటల్‌లో ఎకనమిక్ టైమ్స్ నిర్వహించే వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సుకు సిఎం హాజరవుతారు. అదే రోజు రాత్రి సిఎం చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతికి తిరుగు ప్రయాణం అవుతారు.

## ప్రముఖ టెన్నిస్ ప్లేయర్

# సాకేత్‌కు భారీ నజరానా

### రెవెన్యూలో డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం

### రిటైర్డ్ అంగన్‌వాడీ ఉద్యోగులకు మరిన్ని ప్రయోజనాలు: మంత్రి పార్థసారథి



**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ టెన్నిస్‌ప్లేయర్ సాకేత్‌సాయి మైనేనికి స్పోర్ట్స్ కోటా కింద డిప్యూటీ కలెక్టర్ (గ్రూప్1 సర్వీసెస్)గా ఉద్యోగం ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర సమాచార, ప్రజా సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు.సచివాలయం పబ్లిసిటీ సెల్‌లో ఆయన గురువారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ ఏపీ. (అపాయింట్మెంట్స్ టు పబ్లిక్ సర్వీసెస్ అండ్ రేషనలైజేషన్ ఆఫ్ స్టాఫ్‌ప్యాటర్న్ అండ్ పే స్ట్రక్చర్) చట్టం, 1994 (చట్టం 2 ఆఫ్ 1994) లోని సెక్షన్ 4ను సవరించేందుకు ఎపి శాసనసభ బిల్లు ప్రవేశపెట్టే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందని మంత్రి వివరించారు..

సాకేత్ సాయి మైనేని 2014లో దక్షిణ కొరియాలోని ఇంచియాన్‌లో జరిగిన ఆసియా క్రీడల్లో మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణ పతకాన్ని పురుషుల డబుల్స్‌లో రజత పతకాన్ని సాధించారు. అలాగే 2016 మరియు 2019 సంవత్సరాల్లో జరిగిన ఆసియా క్రీడల్లో 2 స్వర్ణ పతకాలు మరియు 2 రజత పతకాలను సాధించారు. మొత్తంగా 15 అంతర్జాతీయ ఛాలెంజర్ టైటిల్స్,28 అంతర్జాతీయ ఫ్యూచర్ టైటిల్స్ గెలుచుకున్నారు.

వీరి అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా 2017లో ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డు ప్రదానం చేయబడింది. భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి క్రీడా రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా వీరిని రెవెన్యూ శాఖలో డిప్యూటీ కలెక్టర్‌గా నియమించాలని ప్రతిపాదించడం జరిగిందన్నారు. భారత ఉన్నత న్యాయస్థానం క్రిమినల్ రిట్ పిటిషన్ (క్రిమినల్) నెం.511 ఆఫ్ 2024లో ఇచ్చిన ఉత్తర్వులు, నిబంధనలతో పాటు సిబ్బందితో పాటు శ్రీకాకుళంలో స్పెషల్ కోర్టును ఏర్పాటు జేసి. కేశవరావు అలియాస్ దున్న కేశవరావుకు వ్యతిరేకంగా నమోదై విచారణ జరుగుచున్న16 కేసుల విచారణను అదనపు జిల్లా సెషన్స్ కోర్టకమ్ స్పెషల్ కోర్ట్‌గా నియమించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.

ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ఆధారంగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్‌సెంటర్‌లో ఐబిఎం క్వాంటం కంప్యూటర్ ఇన్‌స్టాలేషన్‌కు ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ఈ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు వల్ల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే తొలిసారిగా ఒక ఫిజికల్ క్వాంటం కంప్యూటర్‌కలిగిన రాష్ట్రంగా నిలుస్తుంది. ఔషధ ఆవిష్కరణ, వ్యవసాయం, పదార్థ శాస్త్రం, కృత్రిమమేధస్సు మరియు సైబర్ సెక్యూరిటీ వంటి రంగాలలో విప్లవాత్మక సామర్థ్యాలను అందిస్తుంది. విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు గ్లోబల్ భాగస్వాములతో కలసి అత్యాధు నిక పరిశోధనలు చేయగలుగుతాయి. అలాగే కొత్తస్టార్టప్‌లు, పరిశ్రమలు మరియు ప్రతిభావంతులైన >>2

# కసిరెడ్డి ఆస్తుల జప్తునకు ఉత్తర్వులు

### లిక్కర్ కుంభకోణం కేసు



**విజయవాడ, ఆగస్టు21, ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కుంభకోణంలో కీలక నిందితుడు, ఏ1గా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆస్తులు జప్తునకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. రూ. 13 కోట్లతో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆస్తులు కొనుగోలు చేసినట్లు సెట్ అధికారులు గుర్తించారు. ఈ ఆస్తుల్లో కొన్ని ఆయన బంధువుల పేర్లపై కూడా ఉన్నట్లు వారు కొనుగోన్నారు. ఈ ఆస్తులను జప్తు చేసేందుకు కొత్త రూల్ మేరకు హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మద్యం కుంభకోణంలో నేటి వరకు రూ. 120 కోట్లు మేర ఆస్తులు జప్తు చేసినట్లు అయింది. అందులో 90 శాతం నగదు.. ఈ కుంభకోణం కేసులో ఏ1గా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డివే కావడం గమ >>2



# నటుడు విజయ్ బహిరంగ సభలో తొక్కిసలాట

### ఒకరు మృతి, స్పృహతప్పిన 400 మంది

### 12 మంది పరిస్థితి విషమం

### రెండు లక్షలు పైగా వచ్చిన అభిమానులు

**మదురై, ఆగస్టు 21:** తమిళనాడులోని మదురైలో గురువారం నిర్వహించిన తమిళగ వెట్రి కజగం (టివికె) రెండో మహానాడుకు భారీ ఎత్తున విజయ్ అభిమానులు పోటెత్తారు. దీంతో బహిరంగ సభలో రద్దీ ఏర్పడి.. తోపులాట జరిగింది. ఈ క్రమంలో 400 మంది అభిమానులు, కార్యకర్తలు స్పృహతప్పి పడిపోయారు. వీరిలో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. మరో 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అస్వస్థతకు గురైన వారిని చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.

అంతకు ముందు విజయ్ జెండా ఎగురవేసేలా 100 అడుగుల పోల్‌ను ఏర్పాటు చేస్తుండగా విరిగి కారుపై పడింది. దీంతో వాహనం పూర్తిగా ధ్వంసమై.. అందులో ఉన్న ఒకరు మృతిచెందారు. ఈ బహిరంగ సభకు భద్రత కోసం మొత్తం 3 వేల మంది పోలీసులు, 2 వేల మంది ప్రైవేటు సెక్యూరిటీ, 500 మంది మహిళా బౌన్సర్లను వినియోగించారు. మదురై వద్ద అరుప్పుకోట్టైతూత్తుకుడి సాలైలో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో వేదిక ఏర్పాటు చేశారు. 2 లక్షల మంది కూర్చునేలా గ్యాలరీలు, వాహన పార్కింగ్, తాగునీరు, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. అలాగే, వేదికపై నుంచి కార్యకర్తల మధ్యకు విజయ్ నడిచివచ్చేలా 300 మీటర్ల పొడవునా ర్యాంపు ఏర్పాట్లు చేశారు. ఈ సభ నుంచి ఎన్నికల శంఖారావం పూరించిన విజయ్.. తాను మదురై తూర్పు >>2

## రాష్ట్ర 'రెవెన్యూ'కు రెండు

# స్కోచ్ అవార్డులు

### వచ్చేనెల 20న ఢిల్లీలో ప్రదానం

### రెవెన్యూలో ఉత్తమ విధానాలకు ఇది నిదర్శనం: మంత్రి సత్యప్రసాద్



**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రెవెన్యూ శాఖ రెండు విభాగాల్లో 2025 ఏడాదికి గాను ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డులను కైవసం చేసుకుంది. ఆన్ లైన్ కోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ రీసర్వే 2.0కు అవార్డులు లభించాయి. వచ్చే నెల 20వ తారీఖున ఢిల్లీలో జరిగే ప్రతిష్టాత్మక స్కోచ్ సమ్మిట్‌లో అవార్డుల ప్రధానోత్సవం జరుగుతుంది. ఎపి రెవెన్యూ శాఖకు జాతీయ స్థాయిలో గౌరవం దక్కడం సంతోషాన్నికలిగించిందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకిరాగానే గత వైఎస్సార్సీ ప్రభుత్వంలో నిర్వీర్యమైన రెవెన్యూ శాఖను తిరిగి బలోపేతం చేసే దిశగా, సిఎం చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశంలో అమలు చేసిన వినూత్న సంస్కరణల ఫలితంగా ఈ 2 స్కోచ్ అవార్డులు దక్కాయి అనడంలో సందేహ లేదన్నారు.

గత 14నెలలుగా రెవిన్యూ శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.(ఆన్‌లైన్ కోర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ప్రారంభించి రెవెన్యూకోర్టు వ్యవహారాలను డిజిటలైజ్‌చేసి కేసుల పరిష్కా >>2



### ఫైనల్ కీ, స్కోర్ కార్డు మాత్రమే విడుదల

### ఇంకా విడుదల కాని మెరిట్‌లిస్ట్

### ఎంపికైన అభ్యర్థులకు మెసేజ్‌లు వస్తాయని ప్రచారం

### స్పష్టత ఇవ్వని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు

## మెగా డిఎస్సీ అభ్యర్థుల్లో

# గందరగోళం!

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మెగా డిఎస్సీ ఫైనల్‌కీ, స్కోర్ కార్డు విడుదల అయ్యింది. కానీ మెరిట్ లిస్ట్ విడుదల కాలేదు. ఎంపికైన అభ్యర్థులకు నేరుగా మిసెజులు వస్తాయని విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. కానీ రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వకపోవడంతో అభ్యర్థుల్లో గందరగోళం నెలకొంది.

రాష్ట్ర ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి ఈ ఎడాది ఏప్రిల్ 20న మెగా డిఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇందుకు రాష్ట్ర వ్యాప్తంగా 3,35,401 మంది అభ్యర్థులు 5,77,675 దరఖాస్తులు చేసుకున్నారు. అందులో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 807 పోస్టులుకూడా భర్తీ కానున్నాయి. అభ్యర్థులకు జూన్ 6 నుండి జూలై 2 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు (సిబిటి) నిర్వహించారు. ఈ మెగా డిఎస్సీ పరీక్షలకు సంబంధించిన ఫైనల్ కీ ఆగస్టు 2న, స్కోర్‌కార్డు ఈనెల 11న విడుదల అయ్యాయి. ఆ స్కోర్ కార్డు ద్వారా తమకు ఎన్ని మార్కులు వచ్చాయని అన్నది అభ్యర్థులు తెలుసుకున్నారు. టెట్ మార్కులలో ఇంకా ఏవైనా అభ్యంతరాలు ఉంటే గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు ఎడిట్ ఆప్షన్ ఇచ్చారు.

కానీ ఇంత వరకు విద్యాశాఖ మెరిట్‌లిస్టును విడుదల చేయకపోవడంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఒక వైపు మెరిట్‌లిస్టు రాదని, మరొక వైపు కేవలం ఎంపికైన అభ్యర్థులకుమాత్రమేవారి మొబైల్‌కు మిస్సెజ్ వస్తుందని విస్తృత ప్రచారం జరుగుతుంది. దీంతో స్పష్టతలేక అభ్యర్థులు గందరగోళానికి గురవుతున్నారు. తాజాగా కానిస్టేబుల్ ఫలితాలు విడుదల కావడంతో మెరిట్ లిస్టు కూడా విడుదల అయ్యింది. ఆ విధంగా డిఎస్సీకి సంబంధించిన మెరిట్‌లిస్టును విద్యాశాఖ విడుదల చేయకపోవడంతో ఏ అభ్యర్థికి ఎన్ని మార్కులు వచ్చాయో అన్నది అందరికి తెలియడం లేదు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారులను సంప్రదిస్తే ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదని అభ్యర్థులు వాపోతున్నారు. >>2

# వరద ముంపులో వందలాది గ్రామాలు

### శబరి నది ఎగపోటుతో నీటమునిగిన అంతర్రాష్ట్ర రహదారులు

### ఎపి, చత్తీస్‌గఢ్, ఒడిశాలకు నిలిచిన రాకపోకలు

### పడవలు, ట్రాక్టర్లపై ఐఎఎస్ అధికారుల పర్యటన



ట్రాక్టర్‌పై వరద ముంపు ప్రాంతాలకు వెళ్తున్న కలెక్టర్, సబ్‌కలెక్టర్, ఎయస్‌పి

**చింతూరు/కూనవరం ఆగస్టు 21 ప్రభాతవార్త :** గోదావరి-శబరి ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు దంచికొడుతున్నాయి.దాంతో భద్రాచలం వద్ద గోదావరి,చింతూరు వద్ద శబరి నదులు ఉగ్రరూపం దాల్చి పొంగిప్రవహిస్తున్నాయి. వరద ప్రభావంతోనాలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఎపిలోని ముంపు మండలాలైన చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక మండలాల్లోని వందలాది గ్రామాలను గోదావరి వరద నీరు చుట్టుముట్టింది. లోతట్టు ప్రాంతాలు,రహదారులు మొత్తం జలమయమై జనజీవనం స్తంభించిపోయింది. అనేక చోట్ల రహదారులు నీటమునగటంతో అవకాశంఉన్న చోట్ల పడవలు,కాస్త వరద తక్కువ >>2

# ఎపిఎం టెర్మినల్స్‌తో మారిటైమ్ బోర్డు ఒప్పందం

**విజయవాడ, ఆగస్టు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో 1053 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతంలో ప్రతీ 50 కిలోమీటర్లకు ఒక పోర్టు, లేదా హార్బర్ నిర్మాణం చేపట్టేలా కార్యాచరణ చేపట్టామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు., ఆంధ్రప్రదేశ్‌ను సముద్ర వాణిజ్యంలో తూర్పుతీర గేట్‌వేగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నప్రయత్నాలు వాస్తవరూపం దాలు >>2



భారత్ వ్యోమగామి శుభాంశు శుక్లా గురువారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ దృశ్యం

# నామినేషన్ దాఖలు

>> నేత శతాబ్ది రాయ్, శివసేన (యుబిటి) సంజయ్‌రౌత్, సిపిఎం జాన్ బ్రిటాస్‌లు ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారు. దాదాపు 160 మంది ఎంపిలు ఆయనకు మద్దతుగా సంతకాలు చేసినట్లు సమాచారం. నామినేషన్ పత్రాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి రశీదును అందజేశారు.

ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగ విలువలపై నిబద్ధత, వినయభావంతో నామినేషన్ దాఖలు చేస్తున్నానని అన్నారు. తన జీవితం ప్రజాస్వామ్య సంప్రదాయాలతో ముడిపడి ఉందన్న ఆయన.. ప్రతివ్యక్తి గౌవరం పైనే భారత్ వాస్తవశక్తి ఆధారపడి ఉందన్నారు. మరోవైపు ఎన్డీయె కూటమి అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్ ఈ నెల 20న నామినేషన్ దాఖలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులమీదుగా ఆయన తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించిన విషయం తెలిసిందే. సెప్టెంబరు 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. మొత్తం ఎలక్ట్రోరల్ కాలేజీ సంఖ్య 781 కాగా మెజారీ మార్కు 391. అధికార పక్షానికి 422 మంది సభ్యుల మద్దతు ఉంది.




గురువారం న్యూఢిల్లీలో 'బిజినెస్ స్టాండర్డ్' సదస్సులో మాట్లాడుతున్న కేంద్ర రవాణా మంత్రి గడ్కరి

# మరింత సమర్థంగా గ్రామ పాలన

>> పంచాయితీల్లో డ్రెయిన్లు, నీటి సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కోసం ఎల్పీఎస్ జోన్స్ క్రిటికల్ ఇన్ ఫ్రా అండ్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ కింద రూ.904 కోట్లతో పనులు చేపట్టేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. భూసమీకరణ పథకం కింద ఇచ్చే యాజమాన్య ధృవీకరణ సర్టిఫికెట్‌లో అసైన్డ్ అనే పదాన్ని తొలగిచేందుకు కూడా మంత్రి మండలి ఆమోదాన్ని తెలిపింది. అమరావతి రాజధాని నగరంలో సివరేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు రూ.411 కోట్లు, వాటర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను రూ. 376.60 కోట్లతో ఏర్పాటు చేసేందుకు అథారిటీ అంగీకరించింది. విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకుకూడా అదనపు భూకేటాయింపులు చేసేందుకు సీఎం అధ్యక్ష తన అథారిటీ ఆమోదం తెలిపింది. విట్‌కు 100 ఎకరాలు, ఎస్ఆర్ఎంకు 100 ఎకరాలచొప్పున అదనపు భూకేటాయింపులకు సిఆర్‌డిఎ అథారిటీకి అనుమతించింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో డిప్యుటేషన్, అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2 వేల 778 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపే అంశంపై చర్చ జరిగింది. 1785 గ్రామ, వార్డు సెక్రటేరియట్ ఫంక్షనరీలను సముచితంగా మార్చేందుకు 993 కొత్త పోస్టుల మంజూరుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. మద్యం ప్రాథమిక ధరలు, విదేశీ మద్యం బ్రాండ్‌లకు టెండర్ కమిటీ సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎపి యాచక నిరోధక చట్ట సవరణ ముసాయిదా బిల్లుపై కేబినెట్‌లో చర్చకు వచ్చింది. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో తోట వెంకటాచలం పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రధాన కాలువ అభివృద్ధి పనులకు ఆమోదం తెలపనున్నారు. చింతూరులో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ని అల్లూరి జిల్లా 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి, 56 కొత్త పోస్టుల మంజూరు ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ ఎస్ మైనేనికి స్పోర్ట్స్ కోటాకింద డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగం కల్పించడానికి మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

పంచాయతీ రాజ్ చట్టంలోని పలు సెక్షన్ల చట్ట సవరణకు ఆమోదం తెలిపే అంశంపై మంత్రి మండలి చర్చించింది. కడప జిల్లా మైలవరం మండలం ఎపి సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేటు లిమిటెడ్‌కు 250 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి అదానీ సోలార్ ఎనర్జీకి 200.05 ఎకరాల భూమి కేటాయింపుపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. గుంటూరులోని టిడిపి కార్యాలయానికి ఉన్న 2 వేల 954 చదరపు గజాల మున్సిపల్ భూమి లీజు కాలపరిమితిని 33 ఏళ్ల నుంచి 99 ఏళ్లకు పెంచే అంశంపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోద ముద్ర వేసింది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025- 30కి ఆమోదం తెలిపింది. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోదం. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణలకు ఆమోదం, రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతులకు ఆమోదం, సిఆర్‌డిఎ పరిధి సంస్థలకు భూకేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు ఆమోదం, గ్రామ, వార్డు సచివాలయాల ఏపీజీఎస్, డబ్ల్యూఎస్ చట్ట సవరణకు ఆమోదం తెలిపింది

**గాడితప్పుతున్న ఎమ్మెల్యేల తీరు: సిఎం**

కేబినెట్ ముగిసినఅనంతరం తాజా రాజకీయ పరిణామాలపై సిఎం చంద్రబాబు మంత్రులతో చర్చించారు. ఎమ్మెల్యేల ప్రవర్తనపై మంత్రులతో మాట్లాడారు. కొంతమంది ఎమ్మెల్యేల వ్యవహారం తలనొప్పిగా మారిందని అన్నారు. గాడి తప్పుతున్న ఎమ్మెల్యేల వ్యవహారంలో ఇన్చార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. దస్త్రాలు క్లియరెన్స్‌లో మంత్రుల వేగం పెంచాలని సూచించారు. అధికారుల స్థాయిలో మంత్రులు ఇంకా స్పీడ్ పెంచాలని స్పష్టం చేశారు. నేతలు ఇష్టమొచ్చినట్లుగా ప్రవర్తిస్తే ఉపేక్షించేంది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యేలే అడ్డగోలుగా వ్యవహరిస్తే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో క్రిమినల్ మాఫియా ఒకటి తయారైందని ధ్వజమెత్తారు. వీళ్ల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు వారి పరిధిలోని ఎమ్మెల్యేలను పిలిపించి వెంటనే మాట్లాడాలని సిఎం చంద్రబాబు సూచించారు ఇక ఉదయం కేబినెట్ సమావేశానికి ముందు సిఎం నివాసంలో మంత్రి నారా లోకేష్‌తో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో మంత్రులు పాల్గొన్నారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో కూడా పలు జాగ్రత్తలను మంత్రి లోకేష్ సూచించారు. ఏడుగురు ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విషయం మంత్రులు లోకేష్ వద్దప్రస్తావించారు. ఇలా రోడ్డు మీద పడి దాడి చేయడం ఏమిటని లోకేష్ ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. సిఎం చంద్రబాబు కూడా చాలా సీరియస్‌గా ఉన్నారని చెప్పారు. సంక్షేమ పథకాలు ముఖ్యంగా స్త్రీ శక్తి పథకం బాగా జనంలోకి వెళ్లాయని తెలిపారు.

## నేరస్థులకు రాజకీయాల్లో స్థానం లేదు

**-ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

**విజయవాడ,ఆగస్టు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** నేరస్థులకు రాజకీయాల్లో స్థానం లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే భాధ్యతను చేపట్టే వారు నేర ప్రవర్తనలకు దూరంగా ఉండేలా చేసే 2025 రాజ్యాంగ (130వసవరణ) బిల్లును స్వాగతిస్తున్నామని బుధవారం ఎక్స్‌లో పోస్టుచేశారు. గతంలోటఅవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ జైలు నుంచి పాలన సాగించిన ఉదాహరణలు చూశామని, ఈ సవరణతో అలాంటివాటికి ఇక అవకాశం ఉండదని అన్నారు.

## భారీ నజరానా

>> యువతకు అవకాశాలు లభిస్తాయి.

ప్రస్తుతప్రభుత్వఎన్నికల వాగ్దానాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 62 సంవత్సరాల వయస్సునిండిన అంగన్‌వాడీవర్కర్లు మరియు అంగన్‌వాడీ హెల్పర్లకు సర్వీస్ ముగింపు (రిటైర్మెంట్ బెనిఫిట్స్) ప్రయోజనాలకు బదులుగా, అంగన్‌వాడీ వర్కర్ల (మినీ, మెయిన్)కు రూ.1,00,000/ అంగన్‌వాడీ హెల్పర్లకు రూ.40,000/ గ్రాట్యుటీగా చెల్లించడానికి ప్రభుత్వం అత్యవసరంగా జారీ చేసిన ఉత్తర్వులు జిఒ ఎంఎస్ నెంబర్.8,ని ర్యాటిఫై చేయడానికి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం మరియు సీనియర్ సిటిజన్ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.

# డిఎస్సీ అభ్యర్థుల్లో గందరగోళం!

>> గతంలో విద్యాశాఖ డిఎస్సీ ఫైనల్ కీ విడుదల చేసి, వెంటనే మెరిట్‌లిస్టును కూడా విడుదల చేసేది. అప్పుడు ఏ అభ్యర్థికి ఎన్ని మార్కులు వచ్చాయో, ఏ అభ్యర్థి ఎంపిక అయ్యారో అన్నది అందరికి స్పష్టంగా తెలిసేది. మెరిట్ ప్రకారంగా ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలన చేసి ఆ తర్వాత కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలలు కేటాయించేది. కానీ ప్రస్తుత రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆ ప్ర క్రియ ప్రకారంగా కాకుండా కేవలం ఫైనల్ కీ, స్కోర్ కార్డును మాత్రమే విడుదల చేశారు. ఇప్పటి వరకు మెరిట్‌లిస్టును విడుదల చేయకపోవడం, నేరుగా మీరు ఎంపికైయ్యారు, ఫలాన రోజు సర్టిఫికెట్ల పరిశీలను రావాలని అభ్యర్థులకు మెస్సెజ్‌లు వస్తున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాలని అభ్యర్థులు కోరుతున్నారు.

**దరఖాస్తుల పరిశీలను టీంలు ఏర్పాటు :**

ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారులు మెగా డిఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలను 40 టీంలను ఏర్పాటు చేస్తూ మూడు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. ఆ టీంలకు బుధవారం విజయవాడలో రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు శిక్షణ ఇచ్చారు. మరొక సారికూడా టీంలకు శిక్షణ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఇచ్చారు. అంతే కాకుండా సర్టిఫికెట్లు పరిశీలనకు ఏర్పాటు కూడా చేస్తున్నారు.

**22న మెరిట్‌లిస్టు విడుదల : డిఇఒ ఎం.ప్రసాద్ బాబు**

మెగా డీఎస్సీకి సంబంధించి ఫైనల్ కీ, స్కోర్ కార్డు విడుదల అయ్యింది. ఈనెల 22న మెరిట్‌లిస్టును కూడా విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి సమాచారం వచ్చింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా, పాదర్శకంగా నియామక ప్రక్రియ కొనసాగుతుంది.

# మారిటైమ్ బోర్డు ఒప్పందం

>> స్తున్నాయి. అంతర్జాతీయ షిప్పింగ్ లాజిస్టిక్స్, పోర్టుల నిర్వహణలో అగ్రశ్రేణి కంపెనీ ఎపి మోలర్ మేర్స్క అనుబంధ సంస్థ ఎపిఎం టెర్మినల్స్ రాష్ట్రంలోని పోర్టుల అభివృద్ధికి మారి టైమ్ బోర్డుతో అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. రూ. 9 వేల కోట్ల పెట్టుబడితో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాలను ఎపిఎం టెర్మినల్స్ కల్పించనుంది. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో మారిటైమ్ బోర్డు ఏపీఎం టెర్మినల్స్ సంస్థలు ఒప్పందాన్ని చేసుకున్నాయి. ఈ పోర్టుల్లో ఆధునిక టెర్మినల్స్, కార్గో హ్యాండ్లింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసి నిర్వహణను చేపట్టనుంది. తద్వారా ప్రత్యక్షంగా 10 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కే అవకాశం ఉంది. మరోవైపు దేశీయంగా ఉన్న మార్కెట్‌లో సరకు రవాణాకూ ఎపిఎం టెర్మినల్స్ సంస్థ సేవలు ఉపకరించాలని సిఎం స్పష్టం చేశారు.

పోర్టులకు అనుబంధంగా ఆర్థిక ఎకో సిస్టంను రూపొందించాలని సిఎం సూచించారు. పోర్టులు, లాజిస్టిక్స్‌తో ఎపిని ఫ్యూచర్ ఎకానమీగా తయారు చేయాలన్నదే తమ లక్ష్యమని సిఎం అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైలు, రోడ్డు, అంతర్గత జలమార్గాలు, వాయు మార్గాల ద్వారా రవాణా అయ్యే కార్గోకు సంబంధించి సమగ్ర ప్రణాళిక రూపకల్పనలో సహకారం అందించాలని ఏపీఎం టెర్మినల్స్ సంస్థను సీఎం కోరారు. తెలంగాణా, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్నాటక, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలు ఏపీలోని పోర్టులపైనే ఆధారపడుతున్నాయని..

ఈ రాష్ట్రాల నుంచి వచ్చే సరకు అతి తక్కువ వ్యయంతో రవాణా అయ్యేలా ఈ ప్రణాళిక ఉండాలని సీఎం సూచించారు. ఎపిఎం టెర్మినల్స్ మారిటైమ్ బోర్డు మధ్య అవగాహనా ఒప్పందం కార్యక్రమానికి మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ సహా ఇతర ఉన్నతాధికారులు, ఏపీఎం టెర్మినల్స్ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

# కసిరెడ్డి ఆస్తుల జప్తునకు ఉత్తర్వులు

>> నార్హం. అయితే ఈ రోజు జారీ చేసిన జీవోతో కలుపుకుని కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి చెందిన ఆస్తులు ఎక్కువగా ఉన్నాయని సిట్ అధికారులు చెబుతున్నారు. ఇక మొదటి చార్జిషీట్‌లోనే రూ. 30 కోట్ల ఆస్తులను సిట్ సీజ్ చేసింది. ఆ తర్వాత రెండో చార్జిషీట్‌కు ముందు హైదరాబాద్ శంషాబాద్ సమీపంలోని ఒక ఫామ్ హౌస్‌లో రూ.11 కోట్ల నగదును సిట్ అధికారుల స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ కుంభకోణంలోని నిందితులకు చెందిన వివిధ అకౌంట్లలో సుమారు రూ. 15 కోట్లు స్వాధీన పరుచుకున్నారు. ఇక రాజ్ కసిరెడ్డికి చెందిన వివిధ కంపెనీలు, బినామీ కంపెనీలలో ఉన్న బినామి ఆస్తులను అత్యధికంగా స్వాధీనం చేసుకున్నట్టు సిట్ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే సుమారు రూ. 90 కోట్ల ఆస్తుల జప్తునకు కోర్టు నుంచి సిట్ అనుమతి పొందింది.

# బహిరంగ సభలో తొక్కిసలాట

>> నియోజకవర్గం నుంచి పోటీచేయనున్నట్టు ప్రకటించారు.

ఈ సందర్భంగా కేంద్రంలోని ఎన్డీయె, రాష్ట్రంలోని డిఎంకె ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో విజయ్ విమర్శలు గుప్పించారు. నీట్‌ను ప్రధాని మోదీ రద్దు చేయగలరా? అని ప్రశ్నించారు. '800 మంది తమిళనాడు మత్స్యకారులపై శ్రీలంక నేవీ దాడి చేసింది. మా మత్స్యకారుల భద్రతను నిర్ధారించడానికి, కచ్చతీవు (దీవులు) తిరిగి మాకు ఇవ్వండి' అని డిమాండ్ చేశారు. 'దొంగచాటు ఒప్పందాలు చేసుకోడానికి, పొత్తులు పెట్టుకుని ప్రజలను మోసం చేయడానికి టీవీకే ఓ పార్టీ కాదు... మేము ఎవరికీ భయపడం.. తమిళనాడు ప్రజలు, మహిళలు, యువత మా వెంట ఉన్నారు' అని విజయ్ స్పష్టం చేశారు.

'సింహానికి గుంపులో ఎలా ఉండాలో.. ఒంటరిగా ఎలా ఉండాలో తెలుసు.. వేటాడేందుకు మాత్రమే వస్తుంది.. వినోదం కోసం కాదు.. ప్రాణాలతో ఉన్నవారిని మాత్రమే వేటాడుతుంది..' అని పరోక్షంగా తాము ఎవరితో పొత్తు పెట్టుకోవడం లేదని తేల్చిచెప్పారు.

వచ్చే ఏడాది మార్చి ఏప్రిల్‌లో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల జరగనుండగా.. అధికారమే లక్ష్యంగా విజయ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. గతేడాది లోక్‌సభ ఎన్నికలకు ముందు విజయ్ పార్టీని ప్రకటించినా.. పోటీకి మాత్రం దూరంగా ఉన్నారు. తన టార్గెట్ 2026 అసెంబ్లీ ఎన్నికలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ప్రశాంత్ కిషోర్ విజయ్ పార్టీకి ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరిస్తున్నారు.

# రెండు స్కోచ్ అవార్డులు

>> రంలో పారదర్శకత, వేగం పెంచామన్నారు. రెవెన్యూ కోర్టుల్లో కేసుల పెండెన్సీని తగ్గించామన్నారు. పౌరులకు సలభమైన యాక్సిస్ కల్పించామన్నారు. ఈ సిస్టమ్ కారణంగా అధికారుల సమయ పాలనలో బాధ్యత పెరిగిందన్నారు. పౌరులు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గిందన్నారు. రాష్ట్ర స్థాయి పాలసీ మానటరింగ్ కు విశ్లేషణాత్మక డేటా లభ్యమోతుందన్నారు.

ముఖ్యంగా గత వైఎస్సార్సీ హయాంలో తప్పులతడకగా జరిగిన రీసర్వే 1.0 ద్వారా తలెత్తిన భూవివాదాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. రీ సర్వే జరిగిన గ్రామల్లో గ్రామసభలు నిర్వహించగా 2 లక్షల 80 వేల అర్జీలు వచ్చాయన్నారు. వాటన్నింటినీ పరిష్కరించామన్నరు. రీ సర్వే 2.0లో ఎటువంటి తప్పిదాలకు అస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకొని గత ప్రభుత్వంలో జరిగిన తప్పులకు ఆస్కారం లేకుండా పక్కా ప్రణాళికా యుతంగా రీసర్వేను చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామాన్ని బ్లాకులుగా విభజించి ఒక్కో బ్లాక్ లో 200 నుండి 250 ఎకరాల వరకు రీసర్వే చేస్తున్నామన్నారు. ఒక్కో బ్లాక్‌కు ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్వో, ఒక విఆర్‌ఏను ఇచ్చామని, ఆ బ్లాక్‌లో ఉన్న రైతులందరితో కలిపి ఒక వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేశామని చెప్పారు. రోజుకు 20 ఎకరాలు మాత్రమే సర్వే చేస్తున్నామని, సర్వే చేసే ముందు అందరికీ నోటీసులు ఇచ్చి వారికి ముందుగానే సమాచారం ఇస్తున్నామని తెలిపారు. రీ సర్వే 2.0ను 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని చెప్పారు రెవెన్యూ పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉత్తమ విధానాలకు స్కోచ్ అవార్డులు నిదర్శనమన్నారు. రెవిన్యూ శాఖ అధికారులు, సిబ్బంది చేసిన కృషి ఫలితమే ఈ అవార్డులు అని సగర్వంగా తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ రెవెన్యూ శాఖ స్పెషల్ సిఎస్, సిసిఎల్ఎ జయలక్ష్మి, సర్వే శాఖ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఢిల్లీ పాఠశాలలకు బాంబు బెదిరింపులు

## వారంలో ఇది మూడోసారి

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చాయి. గురువారం ఉదయం ప్రసాద్‌నగర్‌లోని ఆంధ్రా స్కూల్ సహా ఆరు పాఠశాలలకు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు, ఫైర్ సిబ్బంది, బాంబ్ స్క్వాడ్ హుటాహుటిన ఆయా పాఠశాలల్లో గాలింపు చేపట్టాయి. ద్వారక సెక్టార్‌లోని బిజిఎస్ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్, మ్యాక్స్‌ఫోర్ట్, ఇంద్రప్రస్థ ఇంటర్నేషనల్ స్కూల్, ఛావ్లాలోని రావ్ మాన్‌సింగ్ సీనియర్ సెకండరీ స్కూల్‌లలో బాంబులు పెట్టామంటూ బెదిరింపులు వచ్చాయి. ఢిల్లీలోని స్కూళ్లకు ఇలాంటి బెదిరింపులు రావడం వారం రోజుల్లో ఇది మూడోసారి.

బుధవారం 50కిపైగా స్కూళ్లకు దుండగులు మెయిల్ బెదిరింపు చేశారు. టెర్రరైజర్స్ 111 అనే గ్రూపు వివిధ స్కూళ్లకు మెయిల్ చేసినట్లు తెలుస్తోంది. డిఎవి పబ్లిక్ స్కూల్, ఫెయిత్ అకాడమీ, దూన్ పబ్లిక్ స్కూల్, సర్వోదయ విద్యాలయతోపాటు ఇతర స్కూళ్ల బెదిరింపులు వచ్చాయి.

25వేల డాలర్లు ఇవ్వాలంటూ ఆ బెదిరింపు మెయిల్‌లో పేర్కొన్నారు. క్రిప్టోకరెన్సీ రూపంలో 5వేల డాలర్లు ఇవ్వాలంటూ అదే గ్రూపు ఈ నెల 18న బాంబు బెదిరింపులక పాల్పడింది.

ప్రిన్సిపాళ్లు, అడ్మినిస్ట్రేటర్లకు బెదిరింపు గ్యాంగ్ బల్క్ మెయిల్ పంపింది. ఐటి సిస్టమ్స్‌ను ఉల్లంఘించినట్లు తెలిపారు. స్కూల్ ఆవరణల్లో 48 గంటల్లోగా బాంబులు పేల్చుతామని మెయిల్‌లో పేర్కొన్నారు. మేం టెర్రరైజర్స్ 111 గ్రూపునకు చెందిన వాళ్లమని, మీ బిల్డింగ్‌లో పేలుడు పదార్థాలు అమర్చామని, క్లాస్‌రూమ్‌లూ.. ఆడిటోరియాలు, స్టాఫ్‌రూమ్‌లు, స్కూల్ బస్సులను శక్తివంతమైన సి4 బాంబులతో పేల్చివేస్తామని బెదిరింపు మెయిల్‌లో పేర్కొన్నారు.

# పూర్తి డిజిటల్ అక్షరాస్యత రాష్ట్రంగా కేరళ!



**తిరువనంతపురం, ఆగస్టు 21:** భారతదేశంలో మొట్టమొదటి పూర్తి డిజిటల్ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా కేరళ అవతరించింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ గురువారం సెంట్రల్ స్టేడియంలో ప్రకటించారు. 'ఇది నిజంగా కేరళకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి మలయాళీకి గర్వకారణమైన క్షణం. ఈరోజు, మన రాష్ట్రం ఒక మైలురాయిని సాధించింది. కేరళ భారతదేశంలో మొట్టమొదటి పూర్తి డిజిటల్ రాష్ట్రంగా అవతరించింది. అంకితభావం వల్ల ఈ విజయం సాధ్యమైంది. మన యువతకు నా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను.' అని సిఎం పేర్కొన్నారు. '1991లో దేశంలో మొట్టమొదటి పూర్తి అక్షరాస్యత రాష్ట్రంగా కేరళ నిలిచినట్లే, నేడు మనం మరొక మైలురాయిని చేరుకోవడం ద్వారా చరిత్రను పునరావృతం చేసాం. రెండు విజయాలు లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వ నాయకత్వంలో వచ్చాయి. ఇది పురోగతి కోసం సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకురావడానికి అవసరమైన నిబద్ధత, దృఢ సంకల్పాన్ని నొక్కి చెబుతుంది' అని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు.

'ఈ విజయం పుల్లంపురలో ప్రారంభమైంది. కేరళలో మొట్టమొదటి పూర్తిగా డిజిటల్ అక్షరాస్యత కలిగిన మొదటి పంచాయతీ ఇది అని సిఎం చెప్పారు. సవాళ్లను అధిగమించి, స్వచ్ఛందసేవకులు, స్థానిక ప్రతినిధులు, విద్యార్థులు, వృద్ధులు, గృహిణులు సహా సాధారణ పౌరులు కూడా డిజిటల్‌గా సాధికారత పొందేలా తోడ్పాటునిచ్చారు. ఒకప్పుడు కంప్యూటర్లు లేదా స్మార్ట్‌ఫోన్‌లను తక్కువగా ఉపయోగించే వారు నేడు ఆన్‌లైన్‌లో బిల్లులు చెల్లిస్తున్నారు. సేవలను ఉపయోగిస్తున్నారు. సోషల్ మీడియాలో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ విజయం 'దేశమంతటికీ ఒక నమూనా' అని కూడా కేరళ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. 'జాతీయ, ఇంకా ప్రపంచ గణాంకాలతో పోల్చినప్పుడు కేరళసాధించిన విజయంగొప్పది. భారతదేశంలో కేవలం 38శాతం కుటుంబాలు మాత్రమే డిజిటల్ అక్షరాస్యత కలిగి ఉన్నాయి.

# వరద ముంపులో వందలాది గ్రామాలు

>> ఉన్న ప్రాంతాల్లో ట్రాక్టర్లపై ప్రజలు వరదనీటిని దాటి గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. భద్రాచలం వద్ద గురువారం సాయంత్రం గోదావరి నది నీటిమట్టం 52.1అడుగులు దాటి మూడవ ప్రమాద హెచ్చరికకు దగ్గరలో ఉంది. చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 37.5 అడుగులు దాటింది. తెలంగాణాని భద్రాచలం నుండి ఎపిలోని ముంపు మండలాలైన నెల్లిపాక, కూనవరం, వి.ఆర్.పురం, చింతూరుతో పాటు ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.30 మునిగిపోయింది. దాంతో రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు పూర్తిస్థాయిలో నిలిచిపోయాయి. భద్రాచలం నుండి నెల్లిపాక మీదుగా కూనవరం, వి.ఆర్.పురం మండలాలను కలిపే రహదారి పూర్తిగా మునిగిపోయింది. చింతూరు నుండి ఒరిస్సాను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.326 మునిగిపోవటంతో వందలాది వాహనాలు గమ్యం చేరే మార్గం లేక చింతూరు వద్ద బారులుదీరాయి. శబరి నది ఎగపోటు కారణంగా కుయుగూరు వాగు ఉప్పొంది చింతూరు మండల కేంద్రాన్ని చుట్టుముడుతుంది. దాంతో వందలాది ఎకరాల్లో పంటలు నీటిమునిగాయి. చింతూరు నుండి వి.ఆర్.పురం మండలాన్ని కలిపే 33కిలోమీటర్ల రహదారి అనేక చోట్ల మునిగిపోవటంతో వందలాది గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. వి.ఆర్.పురం మండల కేంద్రాన్ని కలిపే ఉమ్మడివరం వంతెన ఇప్పటికే కొట్టుకోని పోవటంతో ఆ మండలంలోని అనేక గ్రామాలకు మండల కేంద్రంతో సంబంధాలు లేకుండాపోయింది. కూనవరం-వి.ఆర్.పురం మండలాలను కలిపే శబరి వంతెన వద్ద గోదావరి నీరు శబరి నదిలోకి ఎగబాకుతుంది. వరదభయంతో ముంపు మండలాల్లో ఆందోళనకర పరిస్థితి తలెత్తింది. ప్రజలు వరద భయంతో వణుకుతున్నారు. 2022 వరదలు పునరావృతం అవుతాయన్న భయం ముంపు మండలాల ప్రజలను వెంటాడుతుంది. గురువారం అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి వరద భాధిత కుటుంబాలను పరమర్శించి, ఎటువంటి పరిస్థితి ఎదురైనా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వరద ముంపును దృష్టిలో పెట్టుకోని అధికారులంతా నిత్యం అందుబాటులో ఉంటు ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన సూచించారు. నిత్యం వరదలతో ఈ భాధలు పడలేమని, తమకు ఆర్ అండ్ ఆర్ చెల్లించి పునఃరావా కేంద్రాలకు తరలించాలని జిల్లా కలెక్టర్‌ను ముంపు ప్రాంతాల ప్రజలు కోరారు. బంగాళా ఖాతంలో వరుస వాయుగుండాల కారణంగా గోదావరి, శబరి ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. ఎడతెరపి లేని వర్షాల కారణంగా జనజీవనం స్థంభించింది. శబరి నదికి ఎగువన ఉన్న ప్రాజెక్టులు నిండుకుండాల ఉండటంతో ఏ క్షణమైనా వరద నీటిని దిగువకు వదులుతారు అనే వదంతులు వ్యాప్తి చెందుతున్నాయి. దాంతో ప్రజలు సైతం అప్రమత్తంగాఉండి సురక్షిత ప్రాంతాలకు తరలిపోవటానికి సిద్దంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఇది గోదావరి, శబరి నది ఉగ్రరూపంతో ముంపుమండలాల తాజా పరిస్దితితో పాటు ముంపు మండలాల మీదుగా ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సాలకు పూర్తి స్థాయిలో రాకపోకలు నిలిచిపోయాయి. వందలాది గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది. ప్రజలు వరద భయంతో బిక్కు బిక్కు మంటున్నారు.

## వారం - వర్జ్యం

**22-08-2025, శుక్రవారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,**
**శ్రావణ మాసం, దక్షిణాయణం**
**వర్ష ఋతువు, కృష్ణపక్షం**
చతుర్దశి ఉ.11.59
ఆశ్లేష రా.12.19
వర్జ్యం : మ.12.38-2.16
దు.ఉ.8.25-9.15, 2) మ.12.37-1.27
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ప్రతి చిన్న విషయానికి జీవితభాగస్వామితో సలహాలు సంప్రదింపులు సాగిస్తారు.

**వృషభం:** ముఖ్య వ్యవహారాలలో సహోద్యోగులు, స్నేహితులు అండదండగా నిలుస్తారు.

**మిథునం:** అనేకాంశాలు అనుకూలంగా ఉంటాయి. శ్రమకు తగిన ప్రతిఫలం ప్రతిపనిలోనూ కనబడుతుంది.

**కర్కాటకం :** మాట తీరు వలన నష్టపోయే అవకాశాలు ఉన్నాయి. జాగ్రత్తలు పాటించండి.

**సింహం:** ముఖ్యమైన దరఖాస్తు ఫారాలకు జయచేయవలసిన పత్రాలను పరిశీలించుకోవడం చెప్పదగిన సూచన.

**కన్య :** ఆర్థికపరమైన లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి. ఋణాలు తీరుస్తారు.

**తుల :** నూతన పెట్టుబడులకు నిదానం అవసరం. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** వాహనాలు నడిపేటప్పుడు మెలుకువలు పాటించండి. సోదరుల కలయిక.

**ధనుస్సు:** ప్రజాసంబంధాలు వృద్ధి చేసుకోవడానికి విశేషంగా కృషిచేస్తారు.


**మకరం:** కుటుంబ వ్యవహారాలలో ఇతరుల జోక్యం అధికం కాకుండా జాగ్రత్తలువహించండి.

**కుంభం:** వృత్తి ఉద్యోగాల పరంగా చెప్పుకోదగిన మార్పులు, చేర్పులు ఉండవు.

**మీనం :** మనస్సును అదుపులో ఉంచుకోండి. కొనుగోలు, అమ్మకాలు అనుకూలంగా ఉంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విపత్తు నిర్వహణలో కీలకంగా అవేర్ 2.0 వ్యవస్థ



## వర్షాలు, తుఫాన్లపై 7 రోజుల ముందుగానే హెచ్చరికలు..

## వాతావరణం, నీటినిర్వహణ సూచికల కోసం అవేర్ 2.0

## సిఎం చంద్రబాబు ఆదేశాలతో అవేర్2.0 డాష్ బోర్డు తెచ్చిన ఆర్టిజిఎస్

**విజయవాడ, ఆగస్టు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతి వైపరీత్యాల సంభవించిన సందర్భంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించాలని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. వాతావరణ ముందస్తు అంచనాలు, విపత్తు నిర్వహణ, నదులు, జలాశయాల్లో నీటి నిల్వలపై పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తోంది. అవేర్ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలోని వివిధ అంశాల్లో ముందస్తు సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వం మరిన్ని రంగాలను కూడా ఈ వ్యవస్థకిందకు తీసుకువస్తూ నిర్ణయం తీసుకుంది. వాతావరణంతో పాటు రాష్ట్రంలోని నదులు, జలాశయాల్లో నీటి నిల్వలు, సాయిల్ మాయిశ్చర్, గాలి నాణ్యత, కాలుష్యం, భూగర్భ జలాలు ఇలా వేర్వేరు అంశాలను పర్యవేక్షించేలా, ప్రజలకు వేగంగా సమాచారాన్ని అందించేలా అవేర్ 2.0ను రూపొందించింది. భారీ వర్షాలు, పిడుగులు, తుపాన్లు, తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలు లాంటి వాతావరణ అంశాలపై ముందస్తు సమాచారాన్ని సేకరించి అప్రమత్తం చేయటం ద్వారా ప్రజల ప్రాణాలను, ఆస్తిని కాపాడేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఏపీ వెదర్ ఫోర్ కాస్టింగ్ అండ్ ఎర్లీ వార్నింగ్ రీసెర్చ్ సెంటర్ అవేర్ 2.0 వ్యవస్థను ఆర్టీజీఎస్ ఏర్పాటు చేసింది. ఈ వ్యవస్థ ద్వారా వర్షాలు, వరదలు, పిడుగులు, గాలివానలు, జలాశయాల నీటి స్థాయిలు, నదుల ప్రవాహాలపై ముందస్తు అంచనాలు ఇచ్చి విపత్తు నిర్వహణలో కీలక సమాచారాన్ని ముందుగానే అందుబాటులోకి రానుంది. వాతావరణంలో వచ్చే మార్పులను 7 రోజుల ముందుగానే అవేర్2.0 వ్యవస్థ పసిగట్టి హెచ్చరికలు జారీ చేయనుంది. ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమై ప్రజల ప్రాణాల్ని, ఆస్తుల్ని, మూగజీవాలను కాపాడేందుకు ఆస్కారం ఏర్పడింది. ఆవేర్ 2.0 తో ప్రకృతి విపత్తుల వల్ల కలిగే ప్రాణ, ఆస్తి నష్టాలను చాలా వరకు తగ్గించే అవకాశం కలుగుతుందని ఆర్టీజీఎస్ చెబుతోంది. కొత్త వ్యవస్థతో పూర్తిగా మరణాలను నివారించేందుకు ఆస్కారం ఏర్పడిందని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అవేర్ 2.0 ద్వారా వారం రోజుల ముందుగానే వర్షపాతం, గాలి వేగం, మెరుపులు, పిడుగుపాటుపై ఖచ్చితమైన అంచనాలు లభిస్తున్నాయని ఆర్టీజీఎస్ వెల్లడించింది. ఈ సమాచారం ఆధారంగా రైతులు పంటల నిర్వహణ, మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయొచ్చని అధికారులు చెబుతున్నారు. తుపాన్లకు సంబంధించి ముందస్తు సమాచారం లేకపోవటంతో మత్స్యకారులు సముద్రంలో చిక్కుకుంటున్న పరిస్థితులు నెలకొంటున్నాయని ఈ కారణంగా వారి విలువైన ప్రాణాలు కోల్పోవటం లేదా పొరుగుదేశాల సరిహద్దుల్లోకి వెళ్తున్న ఘటనలు నమోదు అవుతున్నట్టు ఆర్టీజీఎస్ తెలిపింది. ప్రస్తుతం అవేర్ -2.0 వ్యవస్థతో సముద్రంలో జరిగే ప్రమాదాలను నివారించవచ్చని స్పష్టం చేసింది. మరోవైపు రాష్ట్రంలోని 109 జలాశయాలు, కృష్ణా-గోదావరి వంటి ప్రధాన నదులపై రియల్ టైమ్ మానిటరింగ్ ను కూడా చేస్తున్నట్టు ఆర్టీజీఎస్ తెలిపింది. రిజర్వాయర్లలో నీటి నిల్వలు, ప్రవాహాలపై కూడా అవేర్ తో తక్షణం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు.

# 1న అన్ని జిల్లాల్లో వాటర్ బులెటిన్ల విడుదల

## జాతీయ జలసంఘం విడుదల చేసిన టాప్ 10 రాష్ట్రాల్లో ఎపి ఫస్ట్



:మైనర్ ఇరిగేషన్,స్వర్ణాంధ్ర తదితరంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

## అక్టోబర్ 2న స్వచ్ఛాంధ్రఅవార్డులు ప్రదానం

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సెప్టెంబరు 1వ తేదీన అన్ని జిల్లాల్లో డిస్ట్రిక్ట్ వాటర్ బులిటెన్లను విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు.మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు,స్వర్ణాంధ్ర ప్రదేశ్ మానిటరింగ్ డాష్ బోర్డ్,స్వామిత్వ,స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పునరుద్దరించేందుకు చర్యలు తీసుకోవాలని ఇప్పటి వరకు ఈసీజన్లో మెరుగైన రీతిలో వర్షాలు పడ్డాయని రానున్న రెండు మాసాల్లో కూడా సాధారణం కంటే అధిక వర్షాలు పడతాయని అంచనా ఉందని అన్నారు.అన్ని జిల్లాల్లోను భూగర్భ జలాలను పెంపొందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు.సెప్టెంబరు 1న జిల్లా వాటర్ బులిటెన్లను విడుదల చేయాలని కలక్టర్లను ఆదేశించారు.గత వారం వాటర్ బులిటెన్లకు సంబంధించి జాతీయ వాటర్ మిషన్ విడుదల చేసిన టాప్ 10 రాష్ట్రాల్లో ఎపి మొదటి స్థానంలో నిలవడంతో పాటు టాప్ 10 జిల్లాల్లో ఎపి నుండి 6 జిల్లాలు పార్వతీపురం మన్యం,ఎఎస్ఆర్,అన్నమయ్య,శ్రీకాకుళం, విజయనగరం తదితర జిల్లాలు ఉండడం అభినందనీయమని పేర్కొంటూ ఆయా జిల్లాల కలక్టర్లను సిఎస్ ప్రత్యేకంగా అభినందించారు. ఈనెల 23వతేది శనివారం రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సిఎస్ విజయా నంద్ చెప్పారు.రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మెరుగైన సేవలు అందిస్తున్న వారికి తగిన గుర్తింపును ఇచ్చే లక్ష్యంతో వచ్చే అక్టోబరు 2వతేదీ గాంధీ జయంతినాడు స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఉత్తమంగా నిలిచిన సంస్థలు, ఎన్జిఓలకు స్వచ్ఛాంధ్ర అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో 50,జిల్లా స్థాయిలో 55 అవార్డులను వివిధ కేటగిరీల్లో ఎంపికచేసి ఈఅవార్డులు అందించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీ,స్వచ్ఛ గ్రామం,స్వచ్ఛ పాఠశాల,స్వచ్ఛ అంగన్వాడీ కేంద్రం,స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయం, ప్రభుత్వాసుపత్రి సహా ఉత్తమ ఎన్జిఓలు,గ్రీన్ అంబాసిడర్లు తదితర కేటగిరీల్లో ఉత్తమంగా సేవలందించిన వారిని ఎంపిక చేసి జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో అవార్డులు అందించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా ఇన్చార్జి మంత్రి సమక్షంలో అవార్డులు ఇచ్చే కార్యక్రమం జరిగేలా కలక్టర్లు తగిన ఏర్పాట్లు చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు. అంతకు ముందు స్వర్ణాంధ్ర మానిటరింగ్ డాష్ బోర్డు గురించి మాట్లాడుతూ ఈనెల 25లోగా ఆ డాష్ బోర్డులో డేటాను నమోదు చేయాలని కలక్టర్లను సిఎస్ ఆదేశించారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై నాయకత్వం అప్రమత్తంగా ఉండాలి: సజ్జల

**విజయవాడ..,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:**ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై నాయకత్వం అప్రమత్తంగా ఉండాలని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. కేంద్ర కార్యాలయం నుండి ఆయన పార్టీ క్యాడర్‌తో టెలికాన్ఫరెన్స్ మాట్లాడారు. పోలింగు బూత్‌లలో ఓటర్ల సంఖ్యను బట్టి ఓటర్లను మారుస్తుంటారని, ఇటువంటి అంశాలపై అవగాహనతో ఉండాలన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తతో వ్యవహరించాలని, ఏమరుపాటు ఉండకూదని పేర్కొన్నారు. బూత్ కమిటీలను నియమించుకోవడం అత్యంత ప్రధానమని వివరించారు. ఓటర్ లిస్టుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. బిఎల్ఏ నియామకంపై ఇప్పటి నుండి పనిలో దిగాలని అన్నారు. 20 బూత్‌ల పరిధిలో ఒక సీనియర్ లీడర్‌ను నియమించుకుని టాస్క్‌ఫోర్స్ టీములాగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఓటర్ల లిస్టులో ఏ మార్పు జరిగినా వెంటనే తెలుస్తుందని వివరించారు.

బాబూ ష్యూరిటీ మోసం గ్యారంటీ పథకంపై అందరూ పనిచేయాలని, అధ్యక్షుడు జగన్ దీనిపై నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని పేర్కొన్నారు. శాసన మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ బూత్ లెవల్ ఏజెంట్ల విషయంలో పార్టీ సూచనలు అందరూ పాటించాలని అన్నారు. అమరావతి వరదను కృష్ణానది పశ్చిమ కాలువలో పంప్ చేశామని ప్రభుత్వమే చెప్పిందని వైసిపి నాయకులు అంబటి మురళీకృష్ణ, దొంతిరెడ్డి వేమారెడ్డి, డైమండ్‌బాబు తెలిపారు. కొండవీటివాగు ఇన్‌టేక్ నుండే కొండవీటివాగు మొదలవుతుందని వివరించారు. కొండవీటివాగు నాలుగు ఉప వాగులనూ డైవర్ట్ చేశారని అన్నారు. వరద ప్రవాహానికి శాశ్వత పరిష్కారం చూపకుండా రాజధాని నిర్మాణం పూర్తి కాదని అన్నారు.మెగా డిఎస్‌సి ఫలితాల వెల్లడిలో కూటమి సర్కార్ దగా చేసిందని, మెరిట్ లిస్టు విడుదల చేయకుండా అభ్యర్థులకే మెసెజేస్‌లు చేయడం ద్వారా టీచర్ పోస్టులను అమ్ముకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వైసిపి విద్యార్థి విభాగం అధ్యక్షులు పానుగంటి చైతన్య, రవిచంద్ర అన్నారు.

గతంలో రిజర్వేషన్ కోసం రోస్టర్ కింద జాబితాలు వెల్లడించేవారని, ఇప్పుడు అటువంటి పద్ధతి లేకుండా చేశారని అన్నారు.



## టిటిడి సిబ్బంది నిజాయితీ

### - రూ.1.10లక్షలు విలువైన బంగారువస్తువులు అప్పగింత

**తిరుమల,ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులు గదిని ఖాళీచేసి వెళ్ళే హడావిడిలో విలువైన వస్తువులు మరచివెళ్ళిన సంఘటన గురువారం ఉదయం జరిగింది. గదిని శుభ్రం చేయడానికి వెళ్ళిన సిబ్బంది గమనించి ఆ వస్తువులను పై అధికారుల ద్వారా భక్తులకు అప్పగించారు. ప్రకాశంజిల్లాకు చెందిన కల్లూరి వెంకట సుబ్బారావు కుటుంబంతో తిరుమలకు వచ్చాడు. పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలోని కృష్ణసదన్ విశ్రాంతి గృహంలో గదిని పొందారు. గురువారం ఉదయం శ్రీవారి దర్శనానంతరం గదిని ఖాళీచేసి వెళ్ళిపోయారు. అందులో అటెండర్‌గా పనిచేస్తున్న మహిధర్‌రెడ్డి 1.10లక్షలు రూపాయలు విలువైన బంగారు బ్రాస్‌లెట్, చేతిగడియారం గుర్తించారు. దీన్ని పద్మావతి విచారణ కార్యాలయం సూపరింటెండెంట్ విజయకుమార్‌కు అప్పగించారు. ఆయన రికార్డుల్లోని వివరాల మేరకు భక్తునికి ఫోన్‌చేసి మరచివెళ్లిన వస్తువులను తిరిగి భద్రంగా అందజేశారు. టిటిడి సిబ్బంది నిజాయితీ సేవలను భక్తుడు అభినందించాడు.

# గణేశ్ ఉత్సవాలకు సింగిల్ విండో అనుమతులు

**విజయవాడ, ఆగస్టు 21, ప్రభాతవార్త :** గణేశ ఉత్సవాలకు సింగిల్ విండో ద్వారా 24 గంటల్లో అనుమతి, ఎన్ఓసి ఇవ్వటానికి నిర్ణయం తీసుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకు గణేశ ఉత్సవ సమితి అభినందనలు తెలిపింది. హిందువులు 9 రోజుల పాటు నిర్వహించుకునే ఈ గణేశ చతుర్థి ఉత్సవాలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తూ గణేశ ఉత్సవ సమితి గౌరవాధ్యక్షులు, మాజీ ఎంపి గోకరాజు గంగరాజు తదితరులు అభినందించారు. ఈనెల 27న ప్రారంభమయ్యే ఉత్సవాలు సెప్టెంబర్ 4వరకు జరుగుతాయని ఈ ఉత్సవాలకు కావాల్సిన సహాయ సహకారాలను గణేశ ఉత్సవ సమితి అందిస్తుందని గోకరాజు ఈ సందర్భంగా తెలిపారు. అన్ని జిల్లాల్లో కమిటీ ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బంది రాకుండా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యుత్తు వాడకం కోసం కోరిన వారికి ఉచిత విద్యుత్తు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే చిన్న పాటి కారణాలను చూపి ఉత్సవాలకు ఆటంకాలు కలిగించవద్దని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. సింగిల్ విండో అనుమతులు ఎలాంటి రుసుము లేకుండా ఇవ్వాలని కోరారు. సెప్టెంబర్ 4న పట్టణ, నగరాల్లో ఒక శోభాయాత్రగా నిమజ్జనం కోసం బయల్దేరి గణేశుని రథాలకు గౌరవ స్వాగతం చెబుతూ వేదికలు ఏర్పాటు చేస్తామన్నారు. పర్యావరణ కోసం మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.



మీడియాతో మాట్లాడుతున్న సమితి గోకరాజు రంగరాజు తదితరులు

# గుంతకల్లు-నిజాముద్దీన్‌ల మధ్య మిక్స్‌డ్ రైలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 21,ప్రభాతవార్త** ప్రస్తుతం వారానికి నాలుగు రోజుల పాటు రేణిగుంట-హాజరత్ నిజామొద్దీన్-రేణిగుంట మధ్య తిరుగుతున్న నెంబర్ 00761/62దూద్ దురంతో ప్రత్యేక రైలు సర్వీసులకు, ప్రజల సౌకర్యార్థం అదనంగా ప్రయాణికుల బోగీలను జతచేసి గుంతకల్లు-నిజామొద్దీన్-గుంతకల్లు మధ్య మిక్స్‌డ్ రైలుగా నడిపేందుకు సంబంధించిన ప్రతిపాదనలను దక్షిణ మధ్య రైల్వే, రైల్వే బోర్డుకు పంపింది. దేశ రాజధాని ఢిల్లీవాసుల సౌకర్యార్థం గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రేణిగుంట-నిజామొద్దీన్‌ల మధ్య 10పాలట్యాంకర్లు,మూడు పార్సల్ వ్యాన్లు,గార్డు బోగీలతో కలిపి మొత్తం 14బోగీల ఫార్మేషన్‌తో దూద్ దురంతో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు తిరుగుతుంది. ఈ రైలు సర్వీసుల ద్వారా చిత్తూరు మిల్క్‌డైరీ ఉత్పత్తి చేసే పాలను హాజరత్ నిజామొద్దీన్‌కు రవాణా చేస్తోంది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని,రైల్వే డివిజన్ పరిధిలోని గుంతకల్లు,ధర్మవరం,పాకాల,తిరుపతి,రేణిగుంట,విజయవాడ,బల్హార్షాల మీదుగా హాజరత్ నిజామొద్దీన్ వరకు అదనంగా మరో 10ప్రయాణికుల బోగీలను జతచేసి మొత్తం 24బోగీలతో దూద్ దురంతో మిక్స్‌డ్ రైలుగా నడిపేందుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసామన్నారు.



## రామచంద్ర యాదవ్‌చే శ్రీమహా సుదర్శన యాగం

**పుంగనూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త** భారతీయ చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ చే గురువారం మహా సుదర్శన యాగం ప్రారంభమైంది. పట్టణంలోని ఆయన స్వగృహం శ్రీ సునంద నిలయంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన వేద పండితులు రుత్వికులతో వైభవంగా యాగాన్ని ఉదయం రామచంద్ర యాదవ దంపతులు ప్రారంభించారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల నుంచి వందలాదిగా పాల్గొన్న భక్తులు యాగ వైభవాన్ని చూసి తరించిపోయారు. వేదోచారణలు హోమ వైభవాలు మంగళ వాయిద్యాలు నడుమత్యం శ్రద్ధ భక్తులతో శ్రీ మహా సుదర్శన జరిగింది. ఇటీవల కృష్ణాష్టమి సందర్భంగా వేలాదిమంది సారథ్యంలో పట్టణంలో శ్రీకృష్ణసంచారం అత్యంత వైభవంగా నిర్వహించిన ఘనత యాదవ్‌కు దక్కింది. పట్టణ చరిత్రలో ఎంతవరకు మహా సుదర్శన యాగాన్ని నిర్వహించిన దాఖలాలు జమీందారీ కాలం తర్వాత లేవు. రామచంద్ర యాదవ్ అత్యంత వైభవంగా భారీ ఖర్చుతో నిర్వహించిన ఈ యాగం లో పాల్గొనేందుకు జనం పోటీపడ్డారు. రాష్ట్రానికి మంచి రోజులు రావాలని పేదలకు మద్దతుగా బీసీవై పార్టీ అధికారంలో వచ్చేందుకు భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకున్నట్లు తెలిపారు. వేలాదిగా పాల్గొన్న భక్తులకు యాదవ దంపతులు ప్రసాదాలు దుస్తులు పంపిణీ చేశారు.

## రాష్ట్రం మీదుగా తిరిగే పలు ప్రత్యేక రైళ్లు సెప్టెంబరు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 21,ప్రభాతవార్త** రాష్ట్రం మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరుగుతున్న పలు ప్రత్యేక రైలుసర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం సెప్టెంబరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి సోమవారం షాలిమార్ నుంచి చెన్నై సెంట్రల్ మధ్య తిరిగే నెంబర్ 02841ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 25నుంచి సెప్టెంబరు 15వరకు అలాగే ప్రతి బుధవారం చెన్నై సెంట్రల్ నుంచి షాలిమార్‌కు బయలుదేరే నెంబర్ 02842ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27నుంచి సెప్టెంబరు 17వరకు పొడిగించారు. ప్రతి గురువారం శాంత్రగచ్చి నుంచి యశ్వతపూర్‌కు బయలుదేరే నెంబర్ 02863ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబరు 4నుంచి 18వరకు, ప్రతి శనివారం యశ్వంతపూర్ నుంచి శాంత్రగచ్చికు బయలుదేరే నెంబర్ 02864ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబరు 6నుంచి 20వరకు పొడిగించారు.

## గోవిందుని చెంత శోభిత దంపతులు

**తిరుమల,ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు నాగచైతన్య నటి శోభిత దంపతులు సామాన్యభక్తుల్లాగే వైకుంఠమ్ 1 క్యూలైన్‌లో తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఈ దంపతులు సాంప్రదాయ దుస్తులు ధరించారు. చైతన్య పట్టువస్త్రాలు ధరించగా, శోభిత ఎరుపురంగు చీరలో,నుదుటిన పెద్దబొట్టు ,చేతులకు గాజులతో పాపిట సింధూరం ధరించి ఆలయంలోనికి చేరుకున్నారు. ఈ సినీదంపతులును చూసి భక్తులు,అభిమానులు ఆలయం వెలుపల సింప్లిసిటీకి ప్రత్యేకత అని చర్చించుకున్నారు. ఆలయంలోపల శ్రీవారిని దర్శించుకున్న దంపతులకు వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల జంటను చూసి భక్తులు అభిమానులు సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు.

# తిరుమల సమాచారం

## కపిలేశ్వర ఆలయంలో లక్షకుంకుమార్చన



**తిరుమల,ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిఆధ్వర్యంలోని తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం (నేడు) లక్ష కుంకుమార్చన జరగనుంది. ఆలయంలోని కామాక్షిఅమ్మవారికి శ్రావణ మాసంలో పవిత్రంగా లక్షకుంకుమార్చన నిర్వహించడం శాస్త్రోక్తం. ఉదయం 6గంటల నుండి మద్యాహ్నం 12గంటల వరకు గణపతిపూజ, లక్షకుంకుమార్చన నిర్వహించనున్నారు. సాయంత్రం 6గంటలకు స్వామిఅమ్మవార్లు తిరువీధి ఉత్సవంలో ఊరేగింపుగా భక్తులకు దర్శనమిస్తారు.

## తిరుమలలో కల్యాణకట్ట ఆధునీకరణకు ప్రణాళికలు

**తిరుమల,ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకు వస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా స్వామివారికి సమర్పించుకుంటున్న కానుకల్లో తలనీలాలు ఇవ్వడం మరింత విశ్వాసంతో కూడుకుంది. ఎప్పుడో పదిదశాబ్దాల క్రిందట తిరుమలలో నిర్మించిన కల్యాణకట్ట ఇప్పటి భక్తుల రద్దీ అవసరాలకు తగ్గట్లు సౌకర్యాలు లేకపోవడం, సరిపోవడం లేదు. అదేగాక తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యకు తగ్గట్లు 10వరకు మినీకల్యాణకట్టలను కూడా టిటిడి నిర్వహిస్తోంది. యాత్రికుల వసతి సముదాయాల్లో రెండు, పద్మా వతి విచారణ కార్యాలయం, నందకం, కౌస్తుభం, సన్నిదానం, వరాహస్వామి,ఎంబిసి ఇలా కొన్నిచోట్ల అతిధిగృహాలకు, విశ్రాంతి గృహాలకు అనుబంధంగా భక్తుల సౌలభ్యంకోసం నిర్వహిస్తున్నారు. అయినా చాలావరకు సామాన్యభక్తులు ఎంతో పవిత్రంగా సమర్పించే తలనీలాలు ప్రధాన కల్యాణకట్టకు వెళ తుంటారు. దీంతో సాధారణరోజుల్లోనూ కల్యాణకట్టలో రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో కల్యాణకట్టను అన్ని హంగులతో ఆధునీకరించాలని ఇటీవల టిటిడి ధర్మకర్తలమండలి, అధికారులు నిర్ణయించారు. ఈ పనులు చేపడితే కల్యాణకట్టలో మరింతగా పారిశుధ్యం నిర్వహణ, రద్దీనియంత్రణ, భద్రత ప్రమాణాలను మెరుగుపరచడంత బాటు తలనీలాలు సమర్పించే భక్తులకు పవిత్రత కల్పించినట్లవుతుంది. కల్యాణకట్టలో రద్దీ,అసౌకర్యాలపై పలుమార్లు టిటిడికి భక్తులు ఫిర్యాదు చేసిన సందర్భాలు ఉన్నాయి. రోజువారీగా తిరుమలకు 80వేలమంది వరకు భక్తులు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటుంటే 30వేలమంది వరకు భక్తులు తలనీలాలు సమర్పించుకుంటున్నారు. రద్దీ రోజుల్లో 40వేలమందినుండి 50వేలమందివ రకు కూడా భక్తులు ఈ మొక్కులు తీర్చుకుంటారు. గత ఏడునెలల కాలంలో 10లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించినట్లు టిటిడి గణాంకాలు. ఇలా నెలవారీగా లక్షమంది వరకు భక్తులు శ్రీవారికి తలనీలాల మొక్కులు ఇస్తున్నారనేది టిటిడి వర్గాల సమాచారం. ఈ దశలో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కల్యాణకట్ట ఆధునీకరించాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి భక్తుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకున్నారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. భక్తులు సమర్పించే తలనీలాల ద్వారా టిటిడికి ఆదాయం సమూకూరుతోంది. గతంలో ప్రతినెలా వేలంపాటద్వారా విక్రయించే తలనీ లాలు ద్వారా వందలకోట్ల రూపాయలు ఆదాయం ఉంది.

# జవాబుదారీతనంలేని కూటమి ప్రభుత్వం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఆగస్టు21 (ప్రభాతవార్త):** కూటమి ప్రభుత్వంలో జవాబు దారీతనం లేదని శాసనమండలి విపక్షనేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు. గురువారం స్థానిక బొమ్మూరు లోని వైఎస్ ఆర్ సీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల మంచి కోరే ప్రభుత్వం ఉందా అని అన్నారు. రైతు భరోసా నిధులను ప్రభుత్వం సంవత్సరం పాటు ఎగ్గొట్టిందని, అర్హులైన అందరికీ రైతు భరోసా ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లో ఇంకా 70 నుంచి 80 వేల మంది కి ఇవ్వాలని చెప్పారు.7 నుంచి 8 లక్షల మందికి తల్లికి వందనం లో డబ్బులు రావాలని అన్నారు. ప్రభుత్వం వచ్చిన 14 నెలల కాలంలో కొత్తగా ఒక్క వితంతు పించన్ ఇచ్చారా అని ప్రశ్నించారు.పనికి ఆహారం కింద 7 వారాల నుంచి కూలీ ఇవ్వట్లేదు.100 రోజులలో గుంతలు పూడ్చి వేస్తామని గంభీరంగా చెప్పారు. కనీసం 20 శాతం ఏమైనా రోడ్డు పూడ్చారా అని ప్రశ్నించారు.ఇంటింటికి కుళాయి పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు. ప్రజాభివృద్ధిపై పర్యవేక్షణ లేదు. ప్రజలపట్ల నిబద్ధత లేదని ఆక్షేపించారు. మహిళల పై అత్యాచారాలు, కిడ్నాప్, హత్యలు పెరిగి పోయి శాంతి భద్రతలు విఫలం అయ్యాయని విమర్శించారు.మా ఐదేళ్ల పాలనను మీ 14 నెలల పాలనను పరిశీలించండని సూచించారు. భూకబ్జాలు, దోపిడీ లు పెరిగి పోయాయని మంత్రులు,శాసన సభ్యులు వారితాబేదార్లు కబ్జాలలో ఉన్నారని ఆరోపించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేస్తే ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉందని ఎద్దేవా చేశారు.

బీజేపీ మంత్రులు పెద్దలు దీనిపై మాట్లాడరేమిటని ప్రశ్నించారు.16 సార్లు సీఎం ఢిల్లీ వెళ్లి ఏమిటి సాధించారని ఆక్షేపించారు.ఎందుకు విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ వద్దని చెప్పడం లేదని ప్రశ్నించారు.

8 మంది ఎంపీలు వెళ్లి రాయితీలు ఇవ్వండి అని అడుగుతారు తప్ప అప్పుడే విశాఖ ఉక్కు గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayIndia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

టెండర్ ప్రకటన నం: G/E.29/Tr./ టెండర్ ప్రకటన/18/2025-26 తేది: 18.08.2025

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రాక్షన్/గుంతకల్ వారు భారత రాష్ట్రపతి తరపున ఈ క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం.: GTL-TRD-29-eTN-36-2025-26. పని యొక్క పేరు: గుంతకల్ డివిజన్-4 సంవత్సరాల కాలానికి RU-GDR, RU-KPD మరియు RU-BKPT సెక్షన్లు మరియు GTLW/TSS & NKDO/ SPRTU's మధ్య SCADA సిస్టమ్ యొక్క వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్. సుమారు విలువ (రూ): 85,34,880/-, బయానా (రూ): 1,70,700/-

టెండర్ ముగింపు తేదీ & సమయం: 09.09.2025 15.00 గం. వద్ద

గమనిక:
1. టెండర్‌దారులచే ఉచితంగా www.ireps.gov.in నుండి టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
టెండర్ బిడ్డింగ్‌కు మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. సవరణ ఏవైనా ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్

ఇ-టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా)

భారత రాష్ట్రపతి తరపున CE/C-III/SC, CE/C/Plg & Survey/SC & CE/C-V/SC నిర్మాణ సంస్థ, SC రైల్వే, సికింద్రాబాద్ వారు క్రింది పనులకు ఇ-టెండర్ ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 నిట్ నం.: PMS 01-CAO-C-SC-2025, తేది: 11.08.2025, పని యొక్క పేరు: SCR నిర్మాణ సంస్థ- 1) విజయవాడ డివిజన్‌లో రాజమండ్రి రైల్వేస్టేషన్ యొక్క పునర్-అభివృద్ధి 2) తిరుపతి రైల్వేస్టేషన్ యొక్క మేజర్ స్థాయి పెంపుదల యొక్క పీరియడ్ విస్తరణ 3) దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో నెల్లూరు రైల్వేస్టేషన్ యొక్క మేజర్ స్థాయి పెంపుదల పీరియడ్ విస్తరణ. ఈ ప్రాజెక్ట్‌లకు ప్రాజెక్ట్ మేనేజిమెంట్ సర్వీస్‌లు (PMS) ఏర్పాటు కొరకు అథారిటీ ఇంజనీర్ యొక్క నియామకం. అంచనా ధర (రూ): 6,17,21,952.00, బయానా (రూ): 4,58,600.00, పూర్తి చేయు కాలం: 42 (నలభై రెండు) నెలలు, తెరచుట యొక్క తేదీ: 30.09.2025 15.00 గం.లు.

క్ర.సం.: 02 నిట్ నం.: 18-CAO-C-SC-2025, తేది: 13.08.2025, పని యొక్క పేరు: దక్షిణ మధ్య రైల్వేలో CAO/ నిర్మాణం క్రింద గాజ్ కన్వర్షన్ పనులు మరియు ట్రిప్లింగ్, డబ్లింగ్, కొత్త BG లైన్‌ల నిర్మాణానికి ఇండియన్ రైల్వే మేన్యువల్ ఏర్పాట్లు ప్రకారం మెకానికల్ ప్రోవింగ్‌చే, వెల్డ్ టెస్టర్ ఫేజ్డ్ ఎరే అల్ట్రా సోనిక్ టెస్టింగ్ (PAUT) అనుమతింపబడిన కాంట్రాక్టర్ యొక్క RDSO ఉపయోగించటంచే అన్ని రకాల రైల్స్ యొక్క వెల్డ్ జాయింట్స్ ఫ్లాష్ బట్ (FB) యొక్క USFD టెస్టింగ్ నిర్వర్తించుట, అంచనా ధర (రూ): 2,32,00,133.40, బయానా (రూ): 2,66,000.00, పూర్తి చేయు కాలం: 36 (ముప్పై ఆరు), తెరచు తేది: 09.09.2025 15.00 గం.

క్ర.సం.: 03 నిట్ నం.: PMS-02-CAO-C-SC-2025, తేది: 12.08.2025, పని యొక్క పేరు: SCR నిర్మాణ సంస్థ, నాందేడ్ డివిజన్-"దక్షిణ మధ్య రైల్వే యొక్క నాందేడ్ డివిజన్‌లో మహారాష్ట్ర రాష్ట్రంలో మరియు మధ్యప్రదేశ్‌లో అకోలా- ఖండ్వా గాజ్ కన్వర్షన్ ప్రాజెక్ట్‌తో సంబంధించి విద్యుత్ సాధారణ సర్వీస్ పనులు కలుపుకొని ఖర్వార్ కలన్ మరియు అకోట్ స్టేషన్‌లు మధ్య కిమీ: 652.700 నుండి కిమీ: 726.700 ట్రాక్ యొక్క కొత్త BG లైన్/గాజ్ కన్వర్షన్ యొక్క నిర్మాణానికి ఇంజనీరింగ్ పనులు" కొరకు ప్రాజెక్ట్ మేనేజిమెంట్ సర్వీస్‌ల ఏర్పాటు కొరకు ఇంజనీర్ అథారిటీ యొక్క నియామకం, అంచనా ధర (రూ): 21,50,99,600.00, బయానా (రూ): 12,25,500.00, పూర్తి చేయు కాలం: 42 (నలభై రెండు) నెలలు, తెరచు తేది: 18.09.2025 15.00 గం.

i) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాలకు వెబ్‌సైట్ https://ireps.gov.in కు దయచేసి లాగిన్ అవ్వండి. ii) టెండర్‌దారులు టెండర్ ముగింపుకు ముందు 15 రోజుల కాలంలో టెండర్ దాఖలు పీరియడ్‌లో ఆన్‌లైన్‌లో వారి ఆఫర్‌లను దాఖలు చేయవచ్చును. iii) టెండర్ దాఖలు పీరియడ్ ప్రారంభం యొక్క తేదీ వరకు టెండర్‌దారులు ఏ సవరణకైనా పరిశీలించుకొనవలెను. (ఆన్‌లైన్ మాత్రమే జారీ అయినవి)

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, నిర్మాణం, సికింద్రాబాద్

టెండర్ ప్రకటన నం: G/E.29/Tr./ టెండర్ ప్రకటన/17/2025-26 తేది: 19.08.2025

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రాక్షన్/గుంతకల్ వారు ఈ క్రింది పనులకు ఇ-టెండర్ కోరుతున్నారు.

టెండర్ నం.: GTL-TRD-29-eTN-35-2025-26, పని యొక్క పేరు: గుంతకల్ డివిజన్-YA/SP యొక్క చిట్ట చివరి కొస వద్ద లో ఓల్టేజ్, తగ్గింపు నిమిత్తం జమ్ములమడుగు/SSPని SPలోని కన్వర్షన్. సుమారు విలువ (రూ): 1,37,51,636/-, బయానా (రూ): 2,18,800/-

టెండర్ ముగింపు తేదీ & సమయం: 10.09.2025 15.00 గం. వద్ద.

గమనిక:
1. టెండర్‌దారులచే ఉచితంగా www.ireps.gov.in నుండి టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
టెండర్ బిడ్డింగ్‌కు మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. సవరణ ఏవైనా ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్
A1236

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద చూడవచ్చును.

వార్త

జ్ఞానులు పొందలేని దానిని కోరరు, నశించిపోయిన దానిని గురించి విచారించడానికి ఇష్టపడరు. ఆపదలలో కూడా చలించరు.

-హెన్రీఫోర్డ్

# ప్రజారోగ్యాన్ని పట్టించుకోరా?

ఏవరి గోల వారికి ఆనందం అంటారు. దేశంలో వివిధ వ్యాధులతో కోట్లాది మంది ప్రజలు విలవిల్లాడుతుంటే రాజకీయాలతో వ్యూహాలు, ప్రతివ్యూహాలు, ఎత్తుగడలతో నేతలు మునిగితేలుతున్నారు. దేశంలో డెంగ్యూ, చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలతోపాటు డయేరియా, మలేరియా, ఒకటేమిటి అన్నిరకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడి చేస్తున్నాయి. ఈ విషజ్వరాల బారినపడి ఎందరో అసువులు బాస్తుండగా కోట్ల సంఖ్యలో ఆస్పత్రిపాలవుతున్నారు. ఎడతెరిపిలేని వర్షాల వెన్నంటే విజృంభిస్తున్న విషజ్వరాలతో దేశంలో ప్రజలు వణికిపోతున్నారు. చల్లబడిన వాతావరణం, ఎక్కడికక్కడ గుట్టలు, గుట్టలుగా పేరుకుపోయిన చెత్తా చెదారం, పొంగిపొర్లుతున్న మురుగునీరు తోడు కావడంతో కుప్పలు కుప్పలుగా పుట్టుకొస్తున్న దోమలే ప్రాణాంతక వ్యాధులను మోసుకు వస్తున్నాయి. ప్రజారోగ్యం ఇంతటి తీవ్ర పరిస్థితులను ఎదుర్కొంటున్నా బాధ్యత కలిగిన పాలకులు ఏదో సూచనలు, సలహాలతో కాలం వెళ్లదీస్తున్నారే తప్ప ఆ విషజ్వరాల బారి నుండి కాపాడేందుకు నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారనే చెప్పొచ్చు. ఈ వ్యాధులతోపాటు కేన్సర్, ఎయిడ్స్‌వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా ప్రబలిపోతున్నాయి. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవ జాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూ వీరు అని కాకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తి ముందు మానవుడు ఎప్పటికప్పుడు తలవంచుకోవాల్సిన వాస్తవాలను చాటుతూ వ్యాధులు ప్రజల ప్రాణాలను తీస్తున్నాయి. వయసుతో సంబంధం లేకుండా పదేళ్లలోపు చిన్నారులు కూడా గుండెపోటుతో తనువులు చాలిస్తున్నారు. అత్యున్నత వైద్యసేవలు అందుబాటులో ఉండి కూడా నిష్ప్రయోజనమవుతున్నాయనేందుకు చికిత్స అందుకుంటూనే ప్రాణాలు కోల్పోతున్నారు. సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిందని కొత్త కొత్త మందులు కనుగొంటున్నామని చెప్పుకుంటున్న మానవుడి మేధశక్తిని సవాల్ చేస్తూ ఎప్పటికప్పుడు కొత్త జబ్బులు వస్తూనే ఉన్నాయి. ఈ యేడాది గత రెండు నెలలుగా రకరకాల జ్వరాలు విజృంభించాయి. అవి ఎందుకు వస్తాయో? ఎలా వస్తాయో? చెప్పలేని పరిస్థితి. కనుమరుగవుతుందనుకున్న మలేరియా వ్యాధి కూడా ప్రబలిపోతున్నది. మూడు రకాల దోమల కారణంగా మలేరియాతోసహా ఆరు ప్రాణాంతక వ్యాధులు దాపురిస్తున్నాయని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. చికెన్‌గున్యా లాంటి వ్యాధులతో ప్రాణాలకు ఇబ్బందిలేకపోయినా ఒకటి, రెండు రోజులు కాదు వారాల తరబడి, నెలల తరబడి మంచానికే పరిమితం కావాల్సి వస్తున్నది. మరొకరి సహాయం లేకుండా కాలకృత్యాలు తీర్చుకోలేని పరిస్థితి. వాస్తవంగా చికెన్‌గున్యా ఇప్పటికిప్పుడు పుట్టింది కాదు. డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ వంటి జ్వరాలు కూడా వీర విహారం చేస్తున్నాయి. పరిస్థితి ఇంతటి తీవ్ర రూపం దాల్చు తున్నా ప్రజారోగ్యం ఆందోళనకరంగా మారినా పాలకులు అవసరం మేరకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా ఈ వ్యాధులు సోకిన లక్షాధికారుల సంగతి అలా ఉంచినా మధ్యతరగతి, ముఖ్యంగా రెక్కాడితే కానీ డొక్కాడని రోజువారీ కూలీలు, చిన్నాచితక వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగించేవారి పరిస్థితి దారుణంగా ఉంది. అసలు వ్యాధి నిర్ధారణకు జరిపే పరీక్షలకే వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. ప్రభుత్వ రంగంలో ఉన్న ఆస్పత్రులు కొంత మేరకు చేయూతనిస్తున్నా అది ప్రజల అవసరాలను తీర్చ లేకపోతున్నాయి. మందుల కొరత, చాలీచాలని సిబ్బంది, బెడ్‌లు లేమి ఒక్కటేమిటి అన్నీ సమస్యలే. ఇలా రకరకాల సమస్యల వలయంలో ప్రభుత్వ రంగంలోని ఆస్ప త్రులు మునిగితేలుతున్నాయి. ఇక ప్రైవేట్ రంగంలోని ఆస్పత్రుల గూర్చి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. డెంగ్యూ లాంటి వ్యాధి సోకితే నిర్ధారణకే వేలాది రూపాయలు ఖర్చు చేసి ఆ తర్వాత చికిత్సకు లక్షల్లో వ్యయం చేయా ల్సి వస్తున్నది. ఇలా జ్వరాలకే కాదు గుండె జబ్బులు, కిడ్నీ రోగాలు, ఇతర వ్యాధులకు డాక్టర్లు, వైద్యం ఉన్నా వాటికి అయ్యే వ్యయం సామాన్యులు అందుకోలేనంతగా పెరిగిపోయింది. వైద్యం ఒక వ్యాపారంగా రూపాంతరం చెందింది. కార్పొరేట్ రంగం ప్రవేశించినప్పటి నుండి బీదాబిక్కి బడుగు వర్గాలకే కాదు మధ్యతరగతి వారికి కూడా అందని పండుగా తయారైంది. రోగిని, రోగాన్ని పరిశీలించి, పరీక్షించి చికిత్స చేసే రోజులు పోయి ఇన్సూరెన్స్, రోగి జేబును చూసి వైద్యం అందించే దురదృష్టపు రోజులు దాపురించాయి. సొంత డబ్బో, లేక బ్యాంకుల నుండి అప్పోసొప్పో చేసి నక్షత్రపు హోటళ్ల స్థాయిలో ఆస్పత్రులను నిర్మించడం, ఆ తర్వాత పెట్టుబడిని వడ్డీతో సహా రాబట్టుకోవడం కోసం చేయరాని, చేయకూడని పనులు కూడా చేయడానికి కొన్ని యాజమాన్యాలు వెను కాడడంలేదు. ఈ సంపాదన ఆరాటపు పోటీలో నైతిక విలువలను కూడా పాటించడం లేదు. అందరూ అలానే ప్రవర్తిస్తున్నారని చెప్పడం లేదు కానీ అధిక శాతం కార్పొరేట్ రంగంలోని ఆస్పత్రులు అదే మార్గంలో పయనిస్తున్నాయి. ఈ విషయంలో పాలకులు ప్రేక్షకపాత్ర వహించడం బాధాకరం. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లుతెరవాలి. వైద్య, ఆరోగ్య శాఖ రోగులకు చికిత్స అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రజారోగ్య సంరక్షణ బాధ్యత ప్రభుత్వంపై మాత్రమే వదలకుండా వ్యాధులు సోకడానికి కారణాలైన పారిశుద్ధ్యం, కలుషిత నీరు లాంటి విషయాల్లో ప్రజలు, స్వచ్ఛంధ సంస్థలు పాలుపంచుకోవాలి.

చదువులో ఆనందాన్ని పొందితే, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటావు.



మహాత్మా గాంధీ

ఆదర్శాన్ని నిలపడానికి వెయ్యిసార్లు ప్రయత్నించండి. ఆ వెయ్యి సార్లు విఫలమయితే మరోసారి ప్రయత్నించండి.



స్వామి వివేకానంద

# రాజకీయాల కోసం రైతు బలికావాలా?

**ఎరువుల సరఫరా వంటి అంశాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలని వారు హెచ్చరిస్తున్నారు. ఒక రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే యూరియా ముందుగా ఆ రాష్ట్ర రైతులకు ఇవ్వాలి. మిగతావి ఇతర రాష్ట్రాలకు పంపాలి అని వారు సూచిస్తున్నారు. ఈ విధమైన వివక్ష రైతుల మనసుల్లో కేంద్రంపై అవిశ్వాసం పెంచుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణలో దాదాపు 70 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు జరుగుతోంది. యూరియా సరఫరాలో లోటు వలన మూడు లక్షల టన్నుల లోటు ఏర్పడింది. ఈ లోటు రైతుల ఆర్థిక పరిస్థితిని మరింత కష్టాల్లోకి నెడుతోంది. వంట దిగుబడి తగ్గిపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మొత్తం కుదేలవుతుంది. విత్తనం వేసిన రైతు అప్పులు తీర్చలేకపోతాడు. ఇది వ్యక్తిగత సమస్య కాదు, సమాజం మొత్తం ఎదుర్కొంటున్న సమస్య అని మేధావులు హెచ్చరిస్తున్నారు. రైతాంగ సంస్థలు కేంద్రానికి గట్టి హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. రామగుండం ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే యూరియాను ముందుగా రాష్ట్ర రైతులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.**



మన్నారం నాగరాజు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలు కొత్త రాష్ట్రం అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆశలు పెట్టుకున్నారు. విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, ఐటీ రంగం అభివృద్ధి చెందినా, రాష్ట్ర రైతాంగం మాత్రం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూనే ఉంది. దేశవ్యాప్తంగా ఎరువుల ఉత్పత్తి పెరుగుతూనే ఉన్నా, తెలంగాణ రైతులకు సరిపడా యూరియాఅందకపోవడం వారిలో తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. వ్యవసాయం రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు వెన్నెముక. రాష్ట్రంలో సగానికి పైగా ప్రజలు నేరుగా లేదా పరోక్షంగా వ్యవసాయంపైనే ఆధారపడుతున్నారు. కానీ రైతులకు అత్యవసరమైన ఎరువుల సరఫరా విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందనే భావన బలపడుతోంది. యూరియా సరఫరా విషయంలో కేంద్రం రాజకీయాలను మేళవిస్తోందనే ఆరోపణలు నిరంతరం వినిపిస్తున్నాయి. నిపుణుల లెక్కల ప్రకారం ఖరీఫ్ సీజన్లో తెలంగాణలో దాదాపు 10.4 లక్షల టన్నుల యూరియా అవసరం ఉంటుంది. కానీ అంత అవసరం ఉన్న రాష్ట్రానికి సరిపడా యూరియా అందించడం లేదు. ఇతర రాష్ట్రాలకు మళ్లించడం అన్యాయం అని రైతులు, ప్రతిపక్షాలు, మేధావులు ఒకే స్వరంతో చెబుతున్నారు. 2024 ఏప్రిల్ నుండి జూన్ వరకు కేంద్రం తెలంగాణకు 1.3 లక్షల టన్నుల యూరియాను కేటాయించగా, 2025 లో అదే కాలానికి కేవలం 71,773 టన్నులు మాత్రమే కేటాయించడం రైతుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. గతేడాదితో పోలిస్తే ఇది దాదాపు 45 శాతం తగ్గింపుగా ఉంటుంది. రైతులు ఆశ్చర్యపోతున్నారు – దేశవ్యాప్తంగా యూరియా ఉత్పత్తి పెరుగుతూనే ఉండగా, తమ రాష్ట్రానికి మాత్రం సరఫరా తగ్గించడం ఎందుకు జరుగుతోంది అని. రామగుండం ఆర్‌ఎఫ్‌సి ప్లాంట్ నుండి ప్రతి నెల 60 వేల టన్నుల యూరియా రావాలి. కానీ ఈసారి కేవలం 30వేల టన్నులు కేటాయించగా, అందులో ఇప్పటివరకు 10 వేల టన్నులు మాత్రమే వచ్చాయి. రామగుండం ఆర్‌ఎఫ్‌సి ప్లాంట్ తెలంగాణ గర్వకారణం. పెద్దపల్లి లోక్‌సభ పరిధిలో ఉన్న ఈ ప్లాంట్ ఏటా 12.7 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి ఉంది. రాష్ట్ర రైతుల అవసరాలను ముందుగా తీర్చాల్సిన ఈ ప్లాంట్ నుండి ఎక్కువ భాగం యూరియా ఇతర రాష్ట్రాలకు వెళ్తోందని గణాంకాలు చూపుతున్నాయి. 2023 మే నెలలోనే ఆర్‌ఎఫ్‌సి ప్లాంట్ 1.17 లక్షల టన్నుల యూరియాను ఉత్పత్తి చేయగా, రాష్ట్రానికి కేవలం 44,701 టన్నులు మాత్రమే అందించారు. మిగతా యూరియాను ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ వంటి బిజెపి పాలిత రాష్ట్రాలకు పంపడం రైతులలో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. ఈ ఏడాది కూడా అదే విధానం కొనసాగుతుండటంపై రైతులు మండిపడుతున్నారు. తమ నేలలో ఉత్పత్తి అవుతున్న యూరియానే తెలంగాణ రైతులకు అందకపోతే, మరెక్కడి రైతులకు వస్తుందని వారు ప్రశ్నిస్తున్నారు. యూరియా సరఫరాలో కొరత కారణంగా రైతులు గోదాముల ముందు క్యూలలో గంటల తరబడి నిలబడవలసి వస్తోంది. మధ్యవర్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని బ్లాక్ మార్కెట్‌లో యూరియాను రెట్టింపు ధరలకు విక్రయిస్తున్నారు. దానివల్ల రైతులు అధిక ధరలు



చెల్లించవలసి వస్తోంది. ఎరువు సమయానికి రాకపోవడం వలన పంటల పెరుగుదల మందగిస్తుంది. పంటలు ఆశించిన విధంగా పండకపోతే దిగుబడులు తగ్గుతాయి. అప్పులు తీసుకుని విత్తనాలు వేసిన రైతులు లాభాలు పొందలేక అప్పుల్లో కూరుకుపోతున్నారు. ఈ పరిస్థితులు మానసిక ఒత్తిడికి దారితీస్తూ, రైతు ఆత్మహత్యల ముప్పు మరింత పెరుగుతుందనే భయాందోళనలు గ్రామీణ ప్రాంతాల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రతిపక్షాలు కేంద్రప్రభుత్వంపై విరుచుకు పడుతూ, రైతుల జీవితాలతో ఆటలు ఆడుతోంది అని ఆరోపిస్తున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాలకు సరఫరా సజావుగా జరుగుతుంటే, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు కోతలు విధించడం అన్యాయం అని చెబుతున్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బిజెపి ఎంపీలు గెలిచినా, వారు రైతులసమస్యలను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారి మౌనం రైతుల్లో మరింత అసంతృప్తిని పెంచుతోంది. ఇక రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతుల పక్షాన నిలిచి కేంద్రాన్ని నిరంతరం నిలదీస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదే పదే ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని కలుస్తున్నారు. అనేకసార్లులేఖలు రాసి తెలంగాణకు సరిపడా యూరియా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. కానీ ఫలితంగా పెద్ద మార్పు కనిపించకపోవడం రైతుల్లో ఆవేదన కలిగిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతగా కృషి చేసినా, కేంద్రం పట్టించుకోకపోవడంనగ్నసత్యంగా రైతులు చెబుతున్నారు. వ్యవసాయ నిపుణులు కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా చెబుతున్నారు. ఎరువుల సరఫరా వంటి అంశాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలని వారు హెచ్చరిస్తున్నారు. ఒక రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యేయూరియా ముందుగా ఆ రాష్ట్ర రైతులకు ఇవ్వాలి. మిగతావి ఇతర రాష్ట్రాలకు పంపాలి అని వారు సూచిస్తున్నారు. ఈ విధమైన వివక్ష రైతుల మనసుల్లో కేంద్రంపై అవిశ్వాసం పెంచుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణలో దాదాపు 70 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు జరుగుతోంది. యూరియా సరఫరాలో లోటువలన మూడు లక్షల టన్నుల లోటు ఏర్పడింది. ఈలోటు రైతుల ఆర్థికపరిస్థితిని మరింత కష్టాల్లోకి నెడుతోంది. పంట దిగుబడి తగ్గిపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మొత్తం కుదేలవుతుంది. విత్తనం వేసిన రైతు అప్పులు తీర్చలేకపోతాడు. ఇది వ్యక్తిగత సమస్య కాదు, సమాజం మొత్తం ఎదుర్కొంటున్న సమస్య అని మేధావులు హెచ్చరిస్తున్నారు. రైతాంగ సంస్థలు కేంద్రానికి గట్టి హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. రామగుండం ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే యూరియాను ముందుగా రాష్ట్ర రైతులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సరఫరాలో పారదర్శకత ఉండాలని, బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రైతుల అవసరాలు రాజకీయ లాభ నష్టాలకు బలికాకూడదని, వారి సమస్యల పట్ల నిరంతరం పని చేయాల్సిన అవసరం ఉందని వారు నొక్కిచెబుతున్నారు. ఇక కేంద్రం ఈ విధమైన కక్షపూరిత వైఖరిని కొనసాగిస్తే తెలంగాణ రైతులు ఆవేదనను ఉద్యమాల రూపంలో వ్యక్తపరచక తప్పదని భావిస్తున్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రైతులు సమావేశాలు నిర్వహిస్తూ కేంద్ర విధానాలను వ్యతిరేకిస్తున్నారు. ఒకవేళ సరఫరా సమస్యలు కొనసాగితే రాబోయే నెలల్లో రైతాంగ ఉద్యమాలు ఉధృతమయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రైతు కడుపు నిండితేనే దేశం కడుపు నిండుతుంది అనే సామెత నేడు మళ్లీ మళ్లీ వినిపిస్తోంది. పంటల కోసం యూరియా అత్యవసరం అయిన ఈ సమయంలో కేంద్రం రైతుల అవసరాలను విస్మరించడం న్యాయం కాదు. ఇది కేవలం ఎరువుల సమస్య కాదు, రైతు జీవన సమస్య. పంటలు పండకపోతే దేశానికి అన్నం రాదు. రైతులు బ్రతకకపోతే దేశం బ్రతకదు. అందుకే కేంద్రం తన వైఖరిని మార్చుకుని, రాజకీయాలను పక్కన పెట్టి తెలంగాణ రైతుల పక్షాన నిలబడాలి. రైతు బ్రతికితేనే దేశం బ్రతుకుతుంది. రైతు కడుపు నిండితేనే ప్రజల కడుపు నిండుతుంది. రాజకీయాలు పక్క నబెట్టి రైతాంగాన్ని కాపాడడం దేశ భవిష్యత్తును కాపాడటమే అవుతుంది. ●

# అణగారిన వర్గాలపై ఆగడాలకు అంతం ఎప్పుడు?

బుగ్గన మధుసూదనరెడ్డి

గత అనేక సంవత్సరాలుగా అణగారినవర్గాలపై, నిరుపేదలపై కొంత మంది ఉన్నత వర్గాలవారి పెత్తనమే రాజ్యం ఏలుతున్నది. వారుచెప్పేదే వేదం, వారు చేసేదే న్యాయం, మరొక ప్రశ్నకు తావులేదు. చట్టం, న్యాయం అంటే వారికి లెక్కేలేదు. ఎందుకంటే వారు తమ అధిపత్య ధోరణిని తమకు అనువుగా మార్చుకొని వారు ఎర వేసే కరెన్సీ నోట్లకు కొంతమంది పోలీసుశాఖకు చెందినవారు గాని, న్యాయవ్యవస్థకు సంబంధించిన వారు కాని లొంగిపోవాల్సిందే. ఇక పేదవారికి, అణగారినవర్గాలకు న్యాయం ఎలా లభిస్తుంది. వారికి న్యాయం అనేది ఎప్పటికి అందని ద్రాక్షనే? ఈ మధ్యకాలంలో మనం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించినప్పటికీ ఇప్పటికి అనేక గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు అంటే ఇంకా అక్కడ పెత్తందారీ, జమిందారీ పోకడలు, ఫ్యాక్షన్ రాజకీయాలు నడుస్తుండటమే. అంటే లేనివారు ఇంకా బీదవారిగా మారిపోతున్నారు. ఉన్నవారు తమకున్న వనరులతో రాజకీయంగా అత్యున్నత పదవులు పొందుతూ, భవంతులపై భవంతులు కడుతూ తమ ఆస్తిపాస్తులను ఇబ్బడిముబ్బడిగా పెంచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. పేద,సామాన్య ప్రజానీకం బలహీనతలను ఆధారం చేసుకొని తమతమ పబ్బం గడుపుకుంటూ కోట్లాది రూపాయల ప్రభుత్వ, సామాన్య ప్రజానీకం ఆస్తులను అన్యాక్రాంతం, కబ్జా చేస్తూ ప్రజల, ప్రభుత్వాల నోట్లో మట్టికొడుతున్నారు. అధికారమదంతో విర్రవీగుతూ తామేమి చేసిన అడిగేవారులేరనే అహంభావంతో పేదవారిపై దౌర్జన్యాలు పాల్పడుతూ వారికి అడ్డువస్తే డబ్బుకు అమ్ముడుపోయిన తమ అనుచరులతో వారి జీవితాలకు చరమగీతం పాడుతున్నారు వారి అడ్డుతొలగించుకుంటున్నారు అనేది నూటికి నూరుపాళ్లు నిజం. ఏదిఏమైనా సామాన్య, పేద ప్రజానీకంపై కొంతమంది ఉన్నతవర్గాల వారు అనుసరిస్తున్న ఈ అత్యంత దుర్మార్గపు వైఖరికి చెక్ పెట్టాలంటే,వారి అధిపత్యానికి గండి కొట్టాలంటే మన పెద్దలు సెలవిచ్చిన ఐక్యమత్యమే మహాబలం అనే రాజనీతి సూత్రం ఆధారంగా ఏ ఒక్కరికి అన్యాయం జరిగిన అందరు ఏకతాటిపై నిలిచి వారి దుష్టపన్నాగాలను ఎప్పటికప్పు డు త్రిప్పికొట్టి ఉన్నత వర్గాలవారిపై పైచేయి సాధించే దిశ గా,అత్యంత వివేకంగా ఎత్తులకు పైఎత్తులు వేస్తూ వారికి తగినగుణపాఠం చెప్పాల్సిన అవశ్యకత ఎంతయినా వుంది. అప్పుడే కొంతమంది ఉన్నత వర్గాల వారి దాష్టీకాలకు, వారి కిరాతక చర్యలకు ఫుల్స్టాప్ పెట్టవచ్చు. లేకపోతే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నా చందన వారి పైశాచిక చర్యలు ఎప్పటిలాగే కొనసాగుతూనే ఉంటాయి. అందుకుపేదవారు, సామాన్య ప్రజలు ప్రేక్షక పాత్ర వహించాల్సిందే. ఏమైనా ఎన్ని తరాలు, యుగాలు మారిన ఈ పెత్తందారి పోకడలకు కాలంచెల్లే రోజులు రావడం లేదు. సామాన్య ప్రజలకు ఈ రాక్షస ధోరణిల నుంచి విముక్తి లభించడం లేదు. దురదృష్ట వశాత్తు ఇలాంటి అనారోగ్య, అనాగరిక వాతావరణలోనే సామాన్య ప్రజలు కాలం వెళ్లదిస్తుండటం ఈ ప్రజాస్వామ్య నికి సంబంధించి ఓ మాయని మచ్చ వంటిది అనే మాట అక్షర సత్యం!. ●

# ప్రజావాక్కు



### బాత్ రూం ప్రమాదాలు స్వయంకృతమే

కాలుజారితే కలెక్టర్ అయినా పడతాడు అనుపల్లె సామెత వలె ఈ మధ్య సామాన్యుల నుండి ప్రముఖుల వరకు బాత్ రూమ్స్ లో పడిపోయి తీవ్ర గాయాల పాలవటం, కొన్ని సందర్భాల్లో మరణించటం వంటి సంఘటనలు పెరిగిపోతున్నాయి. అందుకుకారణం గతంలో ఇళ్ళు, బాత్ రూమ్స్ సిమెంటు ఫ్లోరింగ్ తోనో నాపరాళ్ళ ఫ్లోరింగ్ తో గానీ వుండటం వల్ల నడిచి వెళ్ళేటప్పుడు జారి పోకుండా పట్టుదొరికేది. ఐతే నేడు ఆధునిక హంగులతో నిర్మించే ఇళ్ళు, అపార్ట్ మెంట్లలో ఇంటి ఫ్లోరింగ్‌తో పాటు అటాచ్డ్ బాత్ రూముల్లో కూడా తమ అభిరుచికి తగిన విధంగా ఖరీదైన నున్నటి ఫ్లోరింగ్ వేయిస్తున్నారు. వయసు పెరిగే కొద్దీ కొద్దీ మనుషుల వేలి ముద్రలు, పాదముద్రలు కూడా అరిగిపోయి, నునుపుగా మారతాయి.

- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

### ఖాళీలను భర్తీ చేయాలి

అనివార్యంగా ఏర్పడ్డ ఉపరాష్ట్రపతి పదవి ఖాళీను భర్తీ చేయడానికి బిజెపి ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నరుగా పని చేస్తున్నఆర్.ఎస్.ఎస్.క్యాడర్‌కు చెందిన సి.పి.రాధాకృష్ణన్‌ను ప్రతిపాదించింది. ఈయనఎన్నిక నల్లేరుపై బండి నడక అయినప్పటికీ ప్రతిపక్షాలు కూడా పోటీ చేయడం కోసం పోటీ పడుతున్నాయి. ఇండియా కూటమి తమ తరఫున తెలంగాణా రాష్ట్రానికి చెందినసుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అయిన బి.సుదర్శనరెడ్డిని నిలబెడుతోంది. వీరు రాజ్యాంగ విలువలకు ఉన్నతస్థానం ఇచ్చిన వ్యక్తిగా పేరు పొందారు. ఈ పోటీలు తమ అస్థిత్వం చాటుకో డానికి మాత్రమేనని అందరకు తెలుసు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### సామాజిక భద్రతకు విస్తృత వ్యాప్తి

భారతదేశం సామాజికభద్రతారంగంలో ఒక చారిత్రాత్మక మైలురాయిని దాటింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 95 కోట్లకు పైగా పౌరులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల నుండి లాభం పొందుతున్నారు. ఇది కేవలం ఒక గణాంకం కాదుఇది ఒక మారుతున్న భారత దేశ కథ – సమగ్ర అభివృద్ధిప్రజాసంక్షేమానికి అంకితమైన దృక్పథాన్ని ప్రతిబింబించేది. ఈ గొప్ప విజయానికి కేంద్ర ప్రభుత్వపు దూరదృష్టి నిబద్ధత కారణం.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### కుక్క కాటుకి తీర్పు దెబ్బ

సుప్రీంకోర్టు ఢిల్లీలో ఉన్న వీధికుక్కల్ని తరలించి రక్షిత కేంద్రాల్లో ఉంచాలని తీర్పునిచ్చింది. వీధికుక్కల బారినపడి గాయాలు పాలై ప్రాణాలు పోగొట్టుకున్న ఉదంతాల పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ఈ విధంగా ఆదేశాలిచ్చింది. ఈ తీర్పు పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తమౌతున్నా, కారణం పరిశీలిస్తే ధర్మాగ్రహమే అన్న అభిప్రాయం కలుగుతోంది. ఇది ఢిల్లీకి మాత్రమే పరిమితమైన సమస్యకాదు. దేశమంతాఎదుర్కొంటున్నది. సమస్య ఎంత తీవ్రమైనదంటే తీర్పు వచ్చిన వారంలోనే నాలుగైదు కుక్క కాట్లు, ఒక మరణం సంభవించిన వార్తలు వచ్చాయి. దేశ వ్యాప్తంగా కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. ఒక్క రాజధాని నగరంలోనే అవి పది లక్షలు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం రేబీస్ మరణాల్లో 37 శాతం భారత్ లోనే. ఒక్క ఏడాదిలో భారత్‌లో నమోదైన కుక్క కాట్ల కేసులు 37 లక్షలంటే సమస్య తీవ్రతఎంతన్నది తెలుస్తోంది. ఇవి నమోదైన లెక్కలు మాత్రమే. గ్రామీణ ప్రాంతాల్లో జరిగి, రికార్డ్ కానివి ఇంకా ఎక్కువగా ఉంటాయి.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### రైతులకు యూరియా అందించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూరియాను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలి. వ్యవసాయం ముమ్మరంగా సాగుతున్న తరుణంలో రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడింది. రైతులు బారులు తీరి యూరియా కోసం లైన్లో గంటలు తరబడి నిలబడుతున్నారు. అయినా రైతులకు యూరియా బస్తాలు అందడం లేదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సంబంధిత వ్యవసాయ అధికారులకు ఆదేశాలు జారీ చేసి కేంద్ర, ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుని రైతులకు యూరియాను అందుబాటులోకి తీసుకురావాలి.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### ట్రైబల్ టూర్ నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ట్రైబల్ టూర్ నిర్వహించాలి. గిరిజనుల ఆర్థిక సామాజిక రాజకీయ విద్య వైద్యం రవాణా సౌకర్యాలు మౌలిక వసతులు వంటి అంశాలతోపాటుగా ప్రభుత్వ పరంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలగురించి అవగాహనచైతన్య కార్యక్రమాలను నిర్వహించాలి. కొమురం భీం, బిర్సా ముండా జీవిత చరిత్రలపై అవగాహన కల్పించాలి. గిరిజన సంక్షేమశాఖలో గురుకులాలు వివిధ స్థాయిలో పనిచేస్తున్న వారిని గుర్తించి ట్రైబల్ టూర్ నిర్వహించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# హైడ్రాతో వరద ముంపు తగ్గిందా!



డాక్టర్ సంగని మల్లేశ్వర్

మేఘాలకు చిల్లు పడిందా అన్నట్లు రాష్ట్రంలో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. చరిత్రలో ఎన్నడూ లేనంత కుంభవృష్టి పడుతోంది. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత పది రోజులుగా కురిసిన జడివానలో దాదాపు అన్ని జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. చెరువులు,కుంటలు ఉప్పొంగి పొర్లుతున్నాయి. ప్రధాన రహదారులు చెరువుల్లా మారి రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇప్పటికే పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. వర్షం ఎప్పుడూ వస్తదో తెలియదు. ప్రాణం ఎప్పుడూ పోతదో తెలియదు అన్న సామెతలా రాత్రింబవళ్లు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు వరంగల్, ఖమ్మం, నల్లగొండ, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల్లోని లోతట్టు ప్రాంతం జలమయం అయింది. మహానగరానికి వస్తే మూసి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. సెలవుల్లో ఉన్న అధికారులు సైతం విధుల్లో చేరి అప్రమత్తం చేస్తున్నారు. ఇంకా అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు హెచ్చరిస్తుంది. ప్రతి రోజు ఎక్కడో ఒకదగ్గర పడుతున్న భారీ వర్షాలకు రాష్ట్రంలో ఉన్న జలపాతాలు సైతం పరవళ్ల తొక్కుతున్నాయి. ఐదు రోజులు వరసగా సెలవుల వల్ల పర్యాటకుల తాకిడి నేపథ్యంలో పలుచోట్ల పోలీసులు ముందు జాగ్రత్తతో అనుమతించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ పెట్టి ప్రాణనష్టం జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు. ప్రధానంగా విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖల్లో అధికారులు, సిబ్బంది 24/7 అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వం ఒక్కడుగు ముందుకేసి పలు జిల్లాల్లో రెడ్ అలర్ట్ జారీచేసింది. రాష్ట్రంలో జల ప్రళయానికి విలవిలాడింది తెలంగాణ తల్లి. అకాల వర్షాలతో శివుని సిగలోని గంగమ్మకు కోపమొచ్చి చిల్లులు పడిన మేఘాలకు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న అన్నదాతలపై ప్రకృతి కాటేసిందా? అంటే నిజమే అనిపిస్తున్నది. రోజుల వారీగా రాత్రివేళ దంచికొట్టిన వానలతో భారీ వర్షపాతం నమోదైంది. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో 21.76 సెంటీమీటర్ల అత్యధికంగా, ఉమ్మడి వరంగల్ జిల్లా సంగెంలో,నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో 20సెంటీమీటర్ల వర్షపాతం రికార్డ్ అయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగారం, తిరుమలగిరిలో అతి భారీ 19 సెంటీమీటర్ల వర్షపాతం, ఆదిలాబాద్ జిల్లా తాంసీ మండలంలో 17.3 నమోదు అయింది. అతి తక్కువ10 సెంటిమీటర్ల వర్షానికి తగ్గకుండా నమోదు అయింది. ప్రకృతి విలయతాండవంతో గోదావరి ప్రాజెక్టులకు వరదతాకిడి ఎక్కువైంది. ప్రాజెక్టులన్నీ నిండుకుండలా మారాయి. అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని కిందకి విడుదల చేస్తున్నారు. నగరంలోఉన్న జంట జలాశయాలకు వరద ఉధృతి పెరిగింది. ఉస్మాన్ సాగర్,హిమాయత్ సాగర్ జలాశయాలకు ఎగువ ప్రాంతాల్లో చెరువులు, వాగులు పొంగి, పొర్లి ప్రవహిస్తుండడంతో గురువారం 10గేట్లను



ఎత్తి దిగువ మూసీ నదిలోకి విడుదల చేసారు. నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్‌కు కూడా భారీగా వరద నీరు చేరుతున్న కారణంగా నాలకు ఇరువైపులా ఉన్న బస్తి వాసులను కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేసారు. రాష్ట్రంలో విస్తారంగా కురిసిన భారీ వర్షాలతో తెలంగాణ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. వరద కట్టడిలో హైడ్రా కీలకంగా మారింది. నాడు దుడ్డు ఉన్నోడిదే బఱ్ఱె అన్నట్టుగా ప్రభుత్వ పెద్దల అండదండలతో రహదారులకు అడ్డంగా కట్టుకున్న అనధికారిక నిర్మాణాలను కూల్చివేసి వరద కాలనీలోకి రాకుండా మార్గం సుగమం చేసారు. ప్రకృతి ప్రళయం సృష్టిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ఏజెన్సీ (హైడ్రా) తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించింది. గతేడాది ఆర్డినెన్స్‌తో ప్రత్యేక ఏజెన్సీగా హైడ్రా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. విపక్షాల విమర్శలు, వివాదాలను ఎదుర్కొని ప్రభుత్వ స్థలాలు, నీటి వనరులను అక్రమార్కుల చెర నుడి విముక్తి చేసింది. ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకాన్ని పెంచిన హైడ్రా రాజకీయ విమర్శలు ఎదుర్కొని, వివాదాల్లో న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటూ వేల కోట్ల భూములను కాపాడింది. అన్యాక్రాంతమైన భూముల్లో ఆక్రమణలను గుర్తించి హైడ్రా నెలమట్టం చేసింది. చెరువుల పునరుద్దరణ, ఎఫ్టీల్ పరిధిలో, బఫర్ జోన్లలోని ఆక్రమణల తొలగింపు ద్వారా వరదనీరు సాఫీగా వెళ్లి విశ్వనగరం ముంపుకు గురికాకుండా ఉందనే అభిప్రాయం ఏర్పడింది. ప్రజలుఅవసరం అయితే తప్ప ఇళ్ల నుండి బయటకు రావొద్దని తీవ్రమైన సూచనలు జారీ చేసింది. ప్రధానంగా సైబరాబాద్ పరిధిలో భారీ, అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎప్పటికప్పుడు ప్రజానీకానికి సమాచారం అందిస్తుంది. ఇంకా భారీ వర్షాలు కురిసి సాధారణ వర్షపాతం కంటే ఎక్కువగా నమోదైతే మహానగరంలో జలప్రళయానికి దారితీసే ప్రమాదం ఉంది. లోతట్టు ప్రాంతాల్లో, నాలాల సమీపంలో నివసించే ప్రజలు ప్రమాదంలో చిక్కుకోకుండా అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించింది. హైడ్రా అంటే కూల్చివేతలకే కాదు నగరంలో విపత్తుల నిర్వహణ కూడా భుజానికెత్తుకుంది. విపక్షాలు చేసిన విష ప్రచారంతో పీకల్లోతు కోపంతో ఉన్న ప్రజలు అభినందించడం ముదావహం. భారీ వర్షాలకు మొన్నటి వరకు బోసిపోయి కనిపించిన చిన్ననీటి వనరులు,ఒక్కసారిగా నీటితో నిండిపోయాయి. వరద నష్టంతో గండ్లు పడిన చెరువులు, కాల్వలు, లిఫ్టుల మరమ్మతు కోసం ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇప్పటికే కేంద్రం వివక్ష కారణంగా యూరియా కొరతపై ఆందోళన చెందితే భారీ వర్షాలతో అన్నదాతల ఆశలు అడియాసలు అయ్యాయి. వ్యవసాయ భూముల్లో నీళ్లు నిలిచి పత్తి, మిర్చి, కంది,మొక్కజొన్న,కూరగాయలు లాంటి పంటలకు నష్టం జరిగే అవకాశం ఉంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నాటి నుంచి మూడు దఫాలుగా వర్షాల కారణంగా పంటలు నీట మునిగి,రైతులకు అపార నష్టం వాటిల్లిందనే అభిప్రాయం నెలకొంది. ఇప్పటికే ప్రతిజిల్లాకు వరదసాయం కోసం కోటిరూపాయల నిధులు ప్రభుత్వం విడుదలచేసింది. వర్షాలు పూర్తిగా తగ్గితేకానీ, అన్నదాతలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయలేరు. అన్నదాతలకు జరిగిన నష్టం మూలిగే నక్కమీద తాటిపండుపడ్డట్టు ప్రభుత్వానికి అదనంగా భారం పడింది. హైడ్రా ద్వారా రియల్ ఎస్టేట్ పడిపోయినదని, రెచ్చగొట్టి గోబెల్స్ ప్రచారం చేసారు. హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై సర్వేఆఫ్ ఇండియా సాయంతో హైడ్రా కొరడా ఝుళిపించడం ప్రారంభించాక చెరువులు, కుంటల కబ్జాల బాగోతం బయటపడింది. హైడ్రా పుణ్యమాని నాలాలో ఆక్రమణలు తొలగించడం వల్ల వరద ముప్పు తప్పిందనే అభిప్రాయం ఉంది. రాష్ట్రంలోని అన్ని పట్టణాలకు హైడ్రాను విస్తరించాలని రాష్ట్ర ప్రజలు కోరడం గమనార్హం. ●

# పార్లమెంటు నిరవధికంగా వాయిదా

## విపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ ఓంబిర్లా అసహనం

### ఆన్‌లైన్ గేమింగ్ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించిన రాజ్యసభ

### 14లో 12 బిల్లులను ఆమోదించిన లోక్‌సభ



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ సమావేశాల్లో ప్రతిపక్ష ఎంపీల ప్రవర్తనపై అసహనం వ్యక్తం చేసిన స్పీకర్ ఓం బిర్లా, ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. గురువారం ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించాయి. దీంతో సభను స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత కూడా పరిస్థితి మారకపోవడంతో నివధికంగా వాయిదా వేశారు. అటు ఆన్‌లైన్ గేమింగ్ బిల్లును ఆమోదించిన తర్వాత రాజ్యసభ నిరవధికంగా వాయిదా పడింది. ప్రతిపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ అసహనం లోక్‌సభ వర్షాకాల సమావేశాల ముగింపు సందర్భంగా నినాదాలు, తగువులు, ప్లకార్డులు ప్రదర్శించడం వంటివి పార్లమెంట్ గౌరవానికి విఘాతం కలిగిస్తున్నాయని స్పీకర్ ఓం బిర్లా విచారం వ్యక్తం చేశారు. సభ్యులంతా మర్యాద, శాంతి, గౌరవం పాటించాలని స్పీకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రతిపక్ష ఎంపీల ప్రవర్తన పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. సభా కార్యకలాపాలకు పదే పదే అంతరాయం కలిగించారని విచారం వ్యక్తం చేశారు. దాదాపు నెల రోజులపాటు జరిగిన ఈ సమావేశాల్లో పెద్దగా చర్చ జరగలేదని, దీనిపై అందరూ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం మరోవైపు ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. బుధవారం లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందగా గురువారం రాజ్యసభలో ఆమోదం లభించింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజ్యసభలో ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు2025ను ప్రవేశపెట్టారు. విపక్ష సభ్యుల నిరసనల మధ్య ఎటువంటి చర్చ జరగకుండానే మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించారు. ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపనున్నారు. రాష్ట్రపతి ఆమోదం లభిస్తే బిల్లు చట్టరూపం దాల్చనుంది. కేంద్రం ప్రవేశపెట్టిన 14 బిల్లుల్లో 12 బిల్లులకు లోకసభ ఆమోదం జూలై 21 నుంచి ప్రారంభమైన వర్షాకాల సమావేశాలు గురువారంతో ముగిశాయి. ఈ సమావేశాల్లో కేంద్రం ప్రవేశపెట్టిన 14 బిల్లుల్లో 12 బిల్లులకు లోకసభ ఆమోదం తెలిపింది. ఆపరేషన్ సిందూర్‌పై అత్యధికంగా 37 గంటలపాటు జూలై 28, 29 తేదీల్లో ప్రత్యేక చర్చ నడిచింది. ఆగస్టు 18న భారత అంతరిక్ష కార్యక్రమ విజయాలపై కూడా ప్రత్యేక చర్చ మొదలైనా ప్రతిపక్ష ఎంపీల నిరసనల కారణంగా చర్చ పూర్తికాలేదు. ఈ సమావేశాల్లో చర్చించాల్సిన జాబితాలో 419 ప్రశ్నలు ఉన్నా, కేవలం 55 ప్రశ్నలపై మాత్రమే చర్చ జరిగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చ చేపట్టాలంటూ ప్రతిపక్షాలు సభ మొదలైన నాటి నుంచి రోజూ కార్యకలాపాలకు అంతరాయం కలిగించాయి. మరోవైపు ప్రతిపక్షాల నిరసనల మధ్యే కేంద్రం 14 బిల్లులను సభలో ప్రవేశపెట్టగా అందులో 12 బిల్లులకు ఆమోదం తెలిపింది. గోవా అసెంబ్లీ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్యం పునర్వ్యవస్థీకరణ బిల్లు 2025. మర్చంట్ షిప్పింగ్ బిల్లు 2025. మణిపూర్ వస్తువులు, సేవల పన్ను (సవరణ) బిల్లు 2025. మణిపూర్ కేటాయింపుల (నం.2) బిల్లు, 2025. జాతీయ క్రీడా పాలన బిల్లు 2025. జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు 2025. ఆదాయపు పన్ను బిల్లు 2025. పన్ను చట్టాలు (సవరణ) బిల్లు 2025. ఇండియన్ పోర్ట్స్ బిల్ 2025. గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు 2025. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (సవరణ) బిల్లు 2025. ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్, నియంత్రణ బిల్లు 2025.

# ట్రంప్ శాంతి చర్చల వేళ..

## - ఉక్రెయిన్‌పై మళ్లీ విరుచుకుపడిన రష్యా

## - 574 డ్రోన్లతో భారీ దాడి



**కీవ్, ఆగస్టు 21:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దీనిపై ఇరు దేశాల అధినేతలతో భేటీ అయి చర్చలు కూడా జరిపారు. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. దాదాపు 500కు పైగా డ్రోన్లతో రష్యా విరుచుకుపడిందని కీవ్ ఆరోపించింది. ఉక్రెయిన్ వైమానిక దళం ఈ మేరకు గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. తమ దేశంలోని పశ్చిమ ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు తెలిపింది. 574 డ్రోన్లు, 40 క్షిపణులు తమవైపు దూసుకువచ్చాయని వెల్లడించింది. రష్యా చేసిన వైమానిక దాడుల్లో ఈ యేడాది ఇదే అతిపెద్దదని పేర్కొంది. ఈ దాడుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. 15 మంది గాయపడ్డారని స్థానిక అధికారులు తెలిపారు. కాగా.. పశ్చిమ ఉక్రెయిన్‌లోని ప్రధాన అమెరికన్ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థపై రష్యా దాడి చేసిందని ఆ దేశ విదేశాంగమంత్రి ఆండ్రీ సిబిహా పేర్కొన్నారు. అయితే, దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. సుమారు నాలుగేళ్లుగా రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం కొనసాగుతోంది. దీని ముగింపునకు ఇటీవల కీలక అడుగులు పడ్డాయి. అలాస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ట్రంప్ భేటీ అయి కీవ్‌లో శాంతి నెలకొల్పడంపై చర్చించారు. ఆ చర్చల్లో ఎలాంటి ఒప్పందం జరగనప్పటికీ.. అవి సానుకూలంగా జరిగాయని ఇరువురు నేతలు ప్రకటించారు. ఈ క్రమంలో వాషింగ్టన్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతోపాటు యూరోపియన్ నేతలతో సమావేశమయ్యారు. ఉక్రెయిన్‌తోపాటు ఐరోపాకూ అమెరికా మధ్య త్రైపాక్షిక భేటీ ఏర్పాటు చేస్తానని ట్రంప్ చెప్పారు. ఇది ఎప్పుడు, ఎక్కడ ఉంటుందనే దానిపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో రష్యా దాడులు చేయడం గమనార్హం.



# నటి ఆరోపణలతో కేరళ యూత్ కాంగ్రెస్ చీఫ్ రాహుల్ మామకుటత్తిల్ పదవికి రాజీనామా!

**తిరువనంతపురం, ఆగస్టు 21:** కేరళ కాంగ్రెస్‌లో ఓ నటి ఆరోపణలు కలకలం రేపాయి. దీంతో ఆ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు రాహుల్ మామకుటత్తిల్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన పాలక్కాడ్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగానూ ఉన్నారు. అదూర్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ తన రాజీనామాను ప్రకటించారు. తనపై వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చారు. ఓ ప్రముఖ పార్టీకి చెందిన యువనేత తనతో అనుచితంగా వ్యవహరిస్తున్నాడని, మూడేళ్లుగా వేధిస్తున్నారంటూ రీని జార్జ్ అనే నటి ఓ ఇంటర్వ్యూలో ఆరోపించారు. ఈ విషయాన్ని పలుమార్లు ఆ పార్టీ సీనియర్ల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని వాపోయారు. రాహుల్ పేరును ఆమె నేరుగా ప్రస్తావించనప్పటికీ బిజెపి, సిపిఎం శ్రేణులు ఆయన ప్రమేయం ఉందని ఆరోపిస్తున్నాయి. రాజీనామా చేయాలని నిరసనలు చేపడుతున్నాయి. ఈ వ్యవహారంపై పార్టీలో అంతర్గత విచారణ చేపట్టినట్లు, దోషులు తప్పించుకోలేరని కాంగ్రెస్ సీనియర్ నేత విడి సతీశన్ ప్రకటించారు. ఈ పరిణామాల నడుమే యూత్‌కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాహుల్ రాజీనామా ప్రకటించారు. 'నాపై వచ్చిన ఆరోపణల విషయంలో పార్టీ పెద్దలతో మాట్లాడాను వారెవరూ నన్ను రాజీనామా చేయాలనిడిమాండ్ చేయలేదు. ఆ నటి నా స్నేహితురాలు. ఆమె ఆరోపణలు చేసిన వ్యక్తి నేను కాదని నమ్ముతున్నాను. నేను ఎటువంటి చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడలేదు' అని పేర్కొన్నాను.

# భావజాల శత్రువు బిజెపి.. రాజకీయ విరోధి డిఎంకె

## మదురై ఈస్ట్ నుంచి పోటీ చేస్తా: టివికె అధ్యక్షుడు విజయ్



**చెన్నై, ఆగస్టు 21:** తమ భావజాల శత్రువు బిజెపి.. రాజకీయ విరోధి డిఎంకె అని టివికె అధ్యక్షుడు, నటుడు విజయ్ పేర్కొన్నారు. వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకెకు, తమ పార్టీ టివికెకు మధ్యే ప్రధాన పోటీ ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటి తలుపు తడతామన్నారు. అసెంబ్లీ ఎన్నికకల సన్నాహాలను ఉద్ధృతం చేసిన ఆయన.. మదురైలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఈ మేరకు ప్రసంగించారు. తనను ఎంత విమర్శిస్తే అంత ఎడుగుతానని వ్యాఖ్యానించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విప్లవం సృష్టిస్తామన్నారు. తాను మదురై ఈస్ట్ నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. 'కులం కాదు.. మతం కాదు.. తమిళుడికే ప్రాధాన్యం ఇస్తాం. బిజెపితో పొత్తు ప్రసక్తే లేదు. మనుగడ కోసమే ఇతర పార్టీ పొత్తు పెట్టుకుంటున్నాయి. ఆరెస్సెస్ ముందు మనం ఎందుకు తలవంచాలి? తమిళ అస్తిత్వాన్ని ప్రతిపక్షాలు తగ్గిస్తున్నాయి. మీరు కచ్చతీవు దీవులను తీసుకురాగలరా? అని ప్రధానిని ప్రశ్నించారు. బిజెపి తన సైద్ధాంతిక శత్రువని..డిఎంకె రాజకీయ ప్రత్యర్థి అని విజయ్ స్పష్టం చేశారు. టివికె తక్షణ రాజకీయ లాభం కోసం స్థాపించలేదని.. ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం పోరాడుతుందన్నారు. టివికె చీఫ్ తన ప్రసంగంలో సామాజిక సమస్యలను ప్రస్తావించారు. మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతే తమ పార్టీ తొలి ప్రాధాన్యమని.. రైతులు, యువత, లింగమార్పిడి సమాజం, నిస్సహాయ వృద్ధులు, శారీరకంగా బలహీనంగా ఉన్నవారికి ప్రత్యేక మద్దతు ఇచ్చే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తమ పార్టీ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కట్టుబడి ఉందని విజయ్ అన్నారు. విజయ్ తన ప్రసంగాన్ని 'సింహం ఎప్పుడూ వినోదం కోసం బయటకు రాదు.. వేటాడేందుకు బయటకు వస్తుంది' అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. టివికె కేవలం రాజకీయాల కోసం కాదని.. ప్రజల కోసం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందని విజయ్ సందేశమిచ్చారు. 2024 ఫిబ్రవరిలో టివికెను స్థాపించినప్పటి నుంచి భారీ సభను నిర్వహించడం ఇది రెండోసారి. గతేడాది విల్లుపురం జిల్లాలో విక్రవందిలో తొలి సభ నిర్వహించారు.

# బైక్ టాక్సీ లగ్జరీ కాదు.. అవసరం: కర్ణాటక హైకోర్టు



**బెంగళూరు, ఆగస్టు 21:** రాష్ట్రం ప్రభుత్వం బైక్ టాక్సీలపై నిషేధం విధించడాన్ని కర్ణాటక హైకోర్టు తప్పుబట్టింది. బైక్‌టాక్సీ లగ్జరీ కాదని నగర ప్రజలకు అది అవసరమని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి విభు బఖ్రు నేతృత్వంలోని బెంచ్ పేర్కొంది. మధ్యతరగతి ప్రజలకు బైక్‌టీక్సీలు ఎంతో ఉపయోకరమైనవి. దేశంలోని దాదాపు 13 రాష్ట్రాల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంది. మోటారు వాహనాల చట్టం బైక్‌టాక్సీలను నిషేధిస్తుందనే రాష్ట్ర ప్రభుత్వ వాదనను తోసిపుచ్చింది. బైక్ టాక్సీలపై నిషేధం విధించడంవల్ల వాటిపైనే ఆధారపడిన ఎన్నో కుటుంబాలు రోడ్డునపడతాయని, ప్రజల జీవనోపాధి హక్కును పూర్తిగా హరించే అధికారం ఎవరికీ ఉండదని ఆగ్రహం వ్యక్తంచేసింది. బైక్‌టాక్సీలను మినహాయించడానికి రాష్ట్రం ఉద్దేశపూర్వకంగా విధాన వైఖరిని తీసుకుందా అని కోర్టు ప్రశ్నించింది. బైక్‌టాక్సీ డ్రైవర్లపై ప్రస్తుతానికి ఎటువంటి బలవంతపు లేదా శిక్షాత్మక చర్యలు తీసుకోకుండా చూసుకోవాలని అడ్వకేట్ జనరల్‌కు న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 22కి వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల్లో తన నిర్ణయాన్ని తెలియజేయాలని సూచించింది. కర్ణాటక హైకోర్టు వ్యాఖ్యలను తాము స్వాగతిస్తున్నట్లు బైక్ టాక్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకటించింది. చట్టబద్ధమైన, సురక్షిత కార్యకలాపాలను కొనసాగించడానికి తాము ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది.

# చైనా సమీపంలో ఉత్తర కొరియా క్షిపణి స్థావరం

**ప్యాంగ్‌యాంగ్, ఆగస్టు 21:** ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్తతలు నెలకొంటున్న సమయంలో తమ అణ్వాయుధ శక్తిని విస్తృతం చేయడానికి ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ పలు చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా ఉత్తర కొరియా ఆయుధ సంపత్తికి సంబంధించిన మరో విషయం వెలుగులోకి వచ్చింది. కిమ్ సేనలు చైనా సమీపంలోని తమ రహస్య స్థావరంలో దీర్ఘశ్రేణి క్షిపణులు, అధునాత ఆయుధాలను మోహరించినట్లు పలు నివేదికలు ఉన్నట్లు తెలుస్తోంది. చైనా సరిహద్దు నుంచి 27 కి.మీ. దూరంలో ఉన్న సిన్‌పుంగ్‌లోని స్థావరంలో అణ్వాయుధ సామర్థ్యంగల ఆరునుంచి తొమ్మిది ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు, వాటి మొబైల్ లాంచర్‌లతో ఉత్తర కొరియా ఓ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు నివేదికలు పేర్కొన్నాయి. దీనిద్వారా కిమ్ ప్రభుత్వం తమ సైనిక, అణుసామర్థ్యాలను వేగంగా మరింత విస్తరించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. ప్రస్తుతం అంచనాల ప్రకారం.. సంక్షోభం లేదా యుద్ధసమయాల్లో, ఈ లాంచర్లు, క్షిపణులను రహస్య స్థావరం నుంచి తరలించి ప్రత్యేక వార్‌హెడ్ నిల్వ, రవాణా యూనిట్లలో చేర్చే అవకాశం ఉంది. అయితే ఇలాంటి ప్రమాదకర ఆయుధాలతో తూర్పు ఆసియా, అమెరికాకు ముప్పు పొంచి ఉందని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇటీవల అమెరికా, దక్షిణకొరియా చేపట్టిన సైనిక విన్యాసాలను ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ప్రత్యర్థుల సైనిక కసరత్తులు శత్రుత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని, యుద్ధాన్ని ప్రేరేపించేలా ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అవి మునుపటికంటే ఎక్కువ ఉద్రిక్తతలు పెంచేవిగా ఉన్నాయని, వాటికి దీటుగా ప్రతిస్పందించేందుకు తమ అణ్వాయుధ దళాన్ని విస్తృతం చేస్తానని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో రహస్య స్థావరం గురించి వార్తలు బయటకు రావడంతో ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఆస్పత్రి నుంచి నవీన్‌పట్నాయక్ డిశ్చార్జ

## బిజెడి చీఫ్ కృతజ్ఞతలు



**భువనేశ్వర్, ఆగస్టు 21:** ఒడిశా మాజీ ముఖ్యమంత్రి, బిజు జనతా దళ్ (బిజెడి) అధినేత నవీన్ పట్నాయక్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. అస్వస్థత కారణంగా ఆస్పత్రిలో చేరిన ఆయన మూడు రోజుల అనంతరం బుధవారం సాయంత్రం డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా తాను త్వరగా కోలుకోవాలంటూ ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ బీజేడీ చీఫ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 17న ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. శనివారం రాత్రి (ఆగస్టు 16) నవీన్ పట్నాయక్ అసౌకర్యానికి గురికావడంతో వైద్యులు ఆయన నివాసానికి వెళ్లి పరీక్షి ంచారు. అయితే, పరిస్థితి మెరుగుపడకపోవడంతో ఆదివారం మధ్యాహ్నం తర్వాత భువనేశ్వర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. నవీన్ పట్నాయక్ డీహైడ్రేషన్‌తో బాధపడుతున్నట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. చికిత్సకు సహకరిస్తున్నారని, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిపాయి. ఇక మూడు రోజులు చికిత్స అనంతరం నిన్న సాయంత్రం నవీన్ పట్నాయక్ డిశ్చార్జ్ అయ్యారు. కొంతకాలంగా వయసు సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, ఇటీవలే ముంబైలో శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలిసిందే. ఆర్థరైటిస్ సమస్య కారణంగా వెన్నెముకకు జూన్‌లో శస్త్రచికిత్స చేయించుకున్నారు. అయితే, రెండు నెలల్లోనే ఆయన అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సుదీర్ఘకాలం ఒడిశా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన నవీన్ పట్నాయక్, వరుసగా ఐదుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి రికార్డు సృష్టించారు. మార్చి 2000 నుంచి జూన్ 2024 వరకు ఆయన సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. అయితే, 24 ఏళ్లు ఒడిశాకు సీఎంగా సేవలందించిన నవీన్ పట్నాయక్ దూకుడుకు బీజేపీ అడ్డుకట్టవేసింది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజు జనతాదళ్ పార్టీ పరాజయం పాలైంది. దీంతో ఆ రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం కొలువుదీరింది.

# ఇపిఎఫ్ 'డెత్ రిలీఫ్' ఫండ్ రూ. 15 లక్షలకు పెంపు

## నిబంధనలలో మార్పులు చేసిన భవిష్యనిధి సంస్థ

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఇపిఎఫ్ఒ ఖాతాదారులకు గుడ్‌న్యూస్. సర్వీస్‌లో ఉన్నప్పుడు చనిపోతే ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను ఇపిఎఫ్ఒ భారీగా పెంచింది. ప్రావిడెంట్ ఫండ్ అనేది ఉద్యోగులకు బంగారు నిధిలాంటిది. దేశంలో పనిచేసే దాదాపు ప్రతి ఉద్యోగికి పిఎఫ్ ఖాతా తప్పనిసరిగా ఉంటుంది. పిఎఫ్‌కు సంబంధించి ఇపిఎఫ్ఒ ఎప్పటికప్పుడు మార్పులు తీసుకొస్తుంటుంది. తాజాగా ఇపిఎఫ్ఒ ఖాతాదారు లకు, వారి కుటుంబ సభ్యులకు గుడ్‌న్యూస్ చెప్పింది. పిఎఫ్ ఖాతాదారుడు మరణిస్తే అతని కుటుంబానికి లభించే డెత్ రిలీఫ్ ఫండ్‌నుభారీగా పెంచింది. గతంలో ఉన్న రూ.8.8 లక్షలనుంచి రూ. 15 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ మొత్తాన్ని సిబ్బంది సంక్షేమ నిధి నుంచి ఇవ్వనున్నట్లు వెల్లడిం చింది. ఈ కొత్త నిబంధన 2025 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు స్పష్టం చేసింది. అంటే ఎవరైనా ఉద్యోగి ఈ తేదీ తర్వాత మరణిస్తే, అతని కుటుంబానికి రూ. 8.8 లక్షలకు బదులుగా రూ. 15 లక్షలు వస్తాయి. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ నుంచి ఈ మార్పుకు ఆమోదం లభించింది. ఈ మేరకు ఆగస్టు 19న సర్క్యులర్ జారీ చేసింది.

**ఇపిఎఫ్ఒ సర్క్యులర్‌లో ఏముందంటే..**

'డెత్ రిలీఫ్ ఫండ్ కింద ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ.8.80 లక్షలనుంచి రూ.15లక్షలకు పెంచడానికి సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్/ ప్రెసిడెంట్, సెంట్రల్ స్టాఫ్ వెల్ఫేర్ కమిటీ, ఎంప్లాయిస్ ప్రావి డెంట్‌ఫండ్ ఆర్గనైజేషన్ ఆమోదం లభించింది. సెంట్రల్‌బోర్డ్‌లో మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు (నామినీ లేదా చట్టపరమైన వారసులు) సిబ్బంది సంక్షేమ నిధి నుంచి రూ.15 లక్షల ఎక్స్ గ్రేషియాను చెల్లించాలి' అని ఇపిఎఫ్ఒ సర్క్యులర్‌లో పేర్కొంది. అలాగే ఇపిఎఫ్ఒ మరో గుడ్‌న్యూస్ కూడా చెప్పింది. 2026 ఏప్రిల్1నుంచి ఈ ఎక్స్‌గ్రేషియా ప్రతియేటా 5శాతం పెరుగుతుందని వెల్లడించింది. దీంతో మృతులకుటుంబాలకు అందించే ఆర్థిక సహాయం కాలక్రమేణా పెరుగుతుంది.

**2025లో ఇపిఎఫ్ఒలో ప్రధాన మార్పులు**

పీఎఫ్ ఖాతాదారుడు మరణించిన తర్వాత డబ్బు మైనర్ పిల్లలకు చెందాల్సి వస్తే, డెత్ క్లెయిమ్ ప్రక్రియను ఇప్పుడు మరింత సులభతరమైంది. ఇంతకుముందు గార్డియన్ షిప్ సర్టిఫికేట్ తప్పనిసరిగా సమర్పించాల్సి ఉండేది. దీంతో క్లెయిమ్ ప్రక్రియ ఆలస్యమయ్యేది. కానీ, ఇప్పుడు ఈ నిబంధనను తీసేశారు. ఈ మార్పుతో మైనర్ పిల్లలు డబ్బును త్వరగా పొందొచ్చు.

# రైళ్ల టాయిలెట్లలో నీళ్ల సమస్య..

## యేడాదిలో లక్ష ఫిర్యాదులు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** భారతీయ రైల్వేలో ప్రయాణికుల సమస్యలకు సంబంధించి భారీ స్థాయిలో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నట్లు తెలుస్తోంది. కేవలం ఒక ఏడాదికాలంలో టాయిలెట్‌లు, వాష్ బేసిన్‌లలో నీళ్లలేవని పేర్కొంటూ లక్ష ఫిర్యాదులు వచ్చినట్లు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక వెల్లడించింది. ఇందుకు సంబంధించిన నివేదికను కాగ్ పార్లమెంటుకు అందించింది. సుదూరం ప్రయాణించే రైళ్లలో పరిశుభ్రతకు సంబంధించి 2018-19 నుంచి 2022-23 వరకు భారతీయ రైల్వే పనితీరుపై కాగ్ నివేదిక రూపొందించింది. ఇందులో భాగంగా కేవలం ఒక్క 2022-23ఏడాదిలోనే టాయిలెట్లు, వాష్‌బేసిన్‌లలో నీళ్ల లేవని 1,00,280 ఫిర్యాదులు వచ్చినట్లు గుర్తించింది. వీటిలో 33,937 కేసులను సకాలంలో పరిష్కరించినట్లు తెలిపింది. నిర్దేశిత స్టేషన్లలో నీరు నింపడంలో వైఫల్యం కారణంగానే ఈ సమస్య తలెత్తుతున్నట్లు కాగ్ తన నివేదికలో వెల్లడించింది. అయితే ఆన్‌బోర్డు హౌస్‌కీపింగ్ సర్వీసులపై మాత్రం ప్రయాణికులు సంతృప్తితో ఉన్నట్లు తెలిపింది.

# నేపాల్ అభ్యంతరాన్ని తోసిపుచ్చిన భారత్

## చైనాతో సరిహద్దు వాణిజ్యం సబబేనన్న విదేశాంగ శాఖ

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** భారత్-చైనా మధ్య సరిహద్దు వివాదాలు తగ్గించుకుంటున్న క్రమంలో తెరపైకి నేపాల్ వచ్చింది. లిపులేఖ్ కనుమ ద్వారా చైనాతో భారత్ సరిహద్దు వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించడంపై నేపాల్ అభ్యంతరం వ్యక్తంచేసింది. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వశాఖ నేపాల్ అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఈ విషయంలో నేపాల్ వాదనలు అసమగ్రంగా ఉన్నాయని స్పష్టం చేసింది. భారత్-చైనా మధ్య సరిహద్దుల్లో ఘర్షణలను తగ్గించుకునేందుకు ఇరుదేశాలు చర్చలద్వారా ముందుకు సాగుతున్నాయి. ఈక్రమంలో హిమాలయ పర్వత ప్రాంతం ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ ప్రాంతం మీదుగా వాణిజ్య సరిహద్దులను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. దీనిపై నేపాల్ అభ్యంతరం తెలిపింది. ఈ క్రమంలో నేపాల్ వ్యవహారంపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. లిపులేఖ్ కనుమ ద్వారా భారత్, చైనా మధ్య సరిహద్దు వాణిజ్యం 1954లో ప్రారంభమైంది. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉంది. ప్రాదేశిక వాదనలను ఏకపక్షంగా విస్తరించడం సాధ్యం కాదు. వాణిజ్య మార్గంపై కఠ్మాండు ప్రాదేశిక వాదన అనుకూలమైనదికాదు. చారిత్రక వాస్తవాలు అధారంగా లేవు. కోవిడ్, ఇతర పరిణామాల కారణంగా వాణిజ్యానికి ఇటీవలి సంవత్సరాల్లో అంతరాయం కలిగింది.

## సంక్షిప్తంగా..

### అంతరిక్ష సమాచారం గగన్‌యాన్‌కు ఎంతో ఉపయోగం : శుభాంశు శుక్లా



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** అంతరిక్షయానం కోసం చాలా శిక్షణ తీసుకున్నట్లు భారత వ్యోమగామి కెప్టెన్ శుభాంశు శుక్లా తెలిపారు. ఢిల్లీలో ఆయన ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. అంతరిక్షంలో తన అనుభవాలను పంచుకున్నారు. 'ఇది దేశం మొత్తానికి చెందిన మిషన్. క్షేత్రస్థాయిలో నేర్చుకున్న దానికంటే అంతరిక్షంలో అనుభవం చాలా భిన్నంగా ఉంటుంది. అక్కడి నుంచి చూస్తే భూమి చాలా అద్భుతంగా కనిపించింది. యాక్సియ ం మిషన్ కోసం చాలా కష్టపడి పనిచేశాం. మన శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడ్డారు. ఐఎస్ఎస్ నుంచి కొన్ని ఫొటోలో తీసుకొచ్చాం. ఏడాదిగా ఈ మిషన్ కోసం ఎంతో సమాచారం సేకరించాను. ఈ సమాచారం గగన్‌యాన్ మిషన్‌కు ఉపయోగపడుతుంది. ప్రతి భారతీయుడి కలను నెరవేర్చడం నాకు గర్వ కారణం' అని తెలిపారు. 'అంతరిక్షయానం కోసం శరీరాన్ని సిద్ధం చేసుకోవడం మరచిపోలేని అనుభవం. అంతరిక్షయానం ఎంతో జ్ఞానాన్ని ఇచ్చింది. ఈ మిషన్‌ను చేపట్టడంపై భారత ప్రభుత్వానికి, ఇస్రోకు, శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు' అని శుభాంశు తెలిపారు. ఇక డిసెంబర్‌లో తొలి గగన్‌యాన్ టెస్టు మిషన్‌ను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని ఇస్రో చీఫ్ వి.నారాయణన్ తెలిపారు.

### ఢిల్లీ సిఎం రేఖా గుప్తాకు జెడ్ కేటగిరీ భద్రత



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై జరిగిన దాడి ఘటనను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ ఘటనపై స్పందిస్తూ రేఖా గుప్తాకు జెడ్ కేటగిరీ భద్రత కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ రోజు ఉదయం సిఆర్పీఎఫ్ బలగాలు సిఎం నివాసానికి చేరుకున్నాయి. సిఎం భద్రత బాధ్యతలను ఢిల్లీ పోలీసుల నుంచి స్వీకరించాయి. సిఎం వ్యక్తిగత భద్రతతో పాటు సిఎం నివాసానికి, క్యాంపు కార్యాలయానికి 24 గంటలూ భద్రత కల్పించేందుకు అధికారులు అదనపు బలగాలను మోహరించారు. జెడ్ కేటగిరీ భద్రతలో 20 మందికి పైగా సిబ్బంది, స్పెషల్ గార్డులు, డ్రైవర్లు, ఎస్కార్ట్ వామనాలను ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు సమకూర్చారు. కాగా, ఢిల్లీ సిఎంరేఖా గుప్తా 'జన్ సున్ వాయి' కార్యక్రమం నిర్వహిస్తుండగా ఆమెపై దాడి జరిగిన విషయం తెలిసిందే. తన సమస్యలు చెప్పుకోవడానికి వచ్చినట్లు నటించిన ఓ వ్యక్తి ఆమె చెంపపైకొట్టాడు. వెంటనే స్పందించిన సిఎం సెక్యూరిటీ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. సిఎంను ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు.

### నా పోరాటం మహిళల కోసమే: మలయాళ నటి రిని జార్జ్

**పాలక్కాడ్ (కేరళ), ఆగస్టు 21:** నా పోరాటం ఏ వ్యక్తిపైనా కాదు, నా పోరాటం మహిళల కోసమే అని కేరళ టివి జర్నలిస్ట్, సినీ నటి రిని ఆన్ జార్జ్ చెప్పారు. పాలక్కాడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రాహుల్ మమ్‌కూటథిల్ తన పదవికి రాజీనామా చేసిన కొద్దిసేపటికి ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 'నాపోరాటం మహిళల కోసమే, ఏ వ్యక్తికి వ్యతిరే కంగా కాదు. మహిళలు ముందుకువచ్చినప్పుడు, సమాజం దానివెనకఉన్న సత్యాన్ని గుర్తించి అర్థం చేసుకోవాలి. మొదట్లో, నేను మాట్లాడినప్పుడు, నన్ను కొంతమంది అవమానించారు. కానీ తరువాత చాలా మంది ఇతరులు కూడా ఫిర్యాదులతో ముందుకు రావడం ప్రారంభించారు.' అని రిని చెప్పారు. ఇది ఏ రాజకీయ పార్టీచే స్పాన్సర్ చేయబడలేదని కుండబద్దలు కొట్టిన రిని తన ఆరోపణల వెనక ఎలాంటి కుట్ర, ఇతరుల ప్రోద్బలం లేదన్న విషయాన్నిచెప్పకనే చెప్పారు. 'నేను ఏ వ్యక్తిని లేదా సంస్థను లక్ష్యంగా చేసుకోవడానికి ఇక్కడలేను. ఇది సమాజంలోని తప్పుడుధోరణులకు వ్యతిరేకంగా. ఒక రాజకీయ నాయకుడు ఎలా ఉండాలనే దాని గురించి నా ఆందోళన. ఇది ఒక వ్యక్తి గురించి కాదు. అలాంటి పరిస్థితులు తలెత్తినందుకు నేను ఎంతో బాధ పడ్డాను.' అని జార్జ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. రిని జార్జ్ తన ప్రకటనలో ఇంకా ఏమన్నారంటే.. 'రాజీనామాలు వంటివి నైతిక ప్రాతిపదికన ఉండాలి. ఆ వ్యక్తిలో స్వతహాగా మంచి మార్పులు రావాలి. నేను ఇప్పటికీ అతన్ని మంచి స్నేహితుడిగా భావిస్తున్నాను. కానీ సమాజానికి మంచి చేయడానికి రాజకీయ నాయకులు అవసరం. దానిని వారు గుర్తుంచుకుని మెలగాలి. సన్మార్గంలో మెలగాలి' అని ఆమె అన్నారు.

# క్రీడాకారుల సమగ్ర ఆరోగ్యానికి దంత సంరక్షణ కీలకం

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి: క్రీడాకారులకు ప్రభుత్వ పరంగా క్రీడ సౌకర్యాలతో పాటు ఆరోగ్య సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖ ల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం శాప్ కార్యాలయం ఇండియన్ అకాడమీ ఆఫ్ స్పోర్ట్స్ డెంటిస్ట్రీ (ఐఏఎస్‌డి) ఆధ్వర్యంలో క్రీడా దంత సురక్ష – ఛాంపియన్స్ విన్నింగ్ స్మైల్స్ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దంత సంరక్షణ ను కాపాడుకోవల్సిన ఆవశ్యకత ముఖ్యంగా క్రీడాకారులపై ఉందని, అందుకే ప్రభుత్వ పరంగా ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారుల సమగ్ర ఆరోగ్యానికి దంత సంరక్షణ కూడా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యంగా క్రీడాకారులకు దంత సంరక్షణ లో మెలుకువలు పాటించాల్సి ఉందన్నారు. రెగ్యులర్ గా డెంటల్ చెకప్ లు చేయించుకుంటే డెంటల్ సమస్యలను నివారించవచ్చన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ప్రతిభను కనబరచే వీలుందని మంత్రి తెలిపారు. డా. శ్రీవల్లి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక వర్క్‌షాప్‌లో క్రీడాకారులకు క్రీడల్లో నోటి ఆరోగ్య ప్రాముఖ్యత, విరిగిన పళ్ల అత్యవసర నిర్వహణ, క్రీడలకు ప్రత్యేకంగా ఉండే మౌత్‌గార్డ్ వినియోగంపై అవగాహన కల్పించారు. అదనంగా, క్రీడాకారులకు ఓరల్ హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించగా, రాబోయే నెల్లో బేసిక్ లైఫ్ సపోర్ట్ (బీఎల్ఎస్) సర్టిఫికేషన్ శిక్షణ కూడా అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, శాప్ వీసీ మరియు ఎండీ గిరీషా, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కోస్టల్ ఆంధ్రా బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ శిల్పా రావు, సెక్రటరీ డాక్టర్ అజయ్ బెనర్జీ, డాక్టర్ సుర్వే, క్రీడాకారులు, కోచ్ లు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తులతో సమానంగా మాజీ ఎన్నికల కమీషనర్లకు ప్రయోజనాలు

విజయవాడ,ఆగస్టు 20,ప్రభాతవార్త ప్రతినిధి:రాష్ట్ర మాజీ ఎన్నికల కమీషనర్లు,వారి జీవిత భాగస్వాములకు ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులతో సమానంగా గృహ సహాయం,ఇతర కనీస పదవీ విరమణ ప్రయోజనాలు అందించేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. పదవీ విరమణ చేసిన రాష్ట్ర ఎన్నికల కమీషనర్ల గృహ సహాయం,ఇతర ప్రయోజనాల నియమాలు–2025 పేరుతో రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఈ నోటిఫికేషన్ ఇచ్చారు. 2021 సెప్టెంబరు 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. గృహ సహాయకులు, కార్యాలయ సిబ్బంది,భద్రత,టెలిఫోన్ సౌకర్యం వంటివి వర్తిస్తాయని ఉత్తర్వుల్లో వివరించారు. గృహ సహాయకులను నియమించుకునేందుకు నెలకు రూ.45 వేలు ఏకీకృత మొత్తాన్ని అందించనున్నారు. ఇతర సదుపాయాలకు నెలకు రూ.15వేల చొప్పున చెల్లిస్తారు. వీటిని ఏటా 5% చొప్పున చెల్లిస్తారు.

# సీనియర్ జర్నలిస్టుల జాతీయ ఫెడరేషన్ ఆవిర్భావం

అనంతపురం, ఆగస్టు 21, (ప్రభాతవార్త బ్యూరో) సీనియర్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భవించింది. కేరళలోనీ త్రివేంద్రంలో గత మూడు రోజుల పాటు జరిగిన సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశంలో వారి కోర్కెల సాధన కోసం జాతీయ ఫెడరేషన్ ఏర్పడింది. గురువారం సమావేశంలో ఈ మేరకు ప్రకటించారు. సీనియర్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులుగా ఢిల్లీకి చెందిన సందీప్ దీక్షిత్ ,ప్రధాన కార్యదర్శిగా కేరళ కు చెందిన ఎన్ పి.చేకుట్టీ ,ఏపీకి చెందిన టి.జనార్ధన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ాతీయ కమిటీ సభ్యులుగా యం.వి. రావమా రావు, ఎం. న రేం ద్ర రెడ్డి, ఎన్ నాగార్జున,హెచ్.ఆజాద్ ఎంపికయ్యారు.ప్రతి రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించేలా జాతీయ కమిటీ సభ్యులను ఎంపిక చేసారు.కార్యనిర్వాహక వర్గంలో అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులతో మొత్తం 20 మందిని ఎంపిక చేసారు.తిరువనంతపురం లో మూడురోజులపాటు జరిగిన సమావేశాల్లో రెండోరోజు కేరళ అసెంబ్లీప్రతిపక్ష నాయకుడు, యూడీఎఫ్ నేత సతీషన్ పాల్గొన్నారు. సాయంత్రం ముగింపు సమావేశంలో మిజోరం గవర్నర్ శ్రీధరన్ పిళ్లే,మాజీ కేంద్రమంత్రి కేవీ.థామస్, మాజీ మంత్రి కునాలీకుట్టీ పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టులకు ఫించన్ ,ఆరోగ్య బీమా,తక్షణ అనారోగ్య సహాయం చేయాలని, వారి ఉద్యమానికి తమ మద్దతు తెలిపారు.తీర్మానాలుసీనియర్ జర్నలిస్టులకు జాతీయ ఫించన్ పథకం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం వారికి ఫించను దేశవ్యాప్తంగా ఒకే విధానంలో అమలు చేయాలని సమావేశం ప్రధానంగా తీర్మానం చేసింది.చాలా రాష్ట్రాల్లో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను వీరు ఎదుర్కొంటున్నారు. కేంద్రం నిధులు ఏర్పాటు చేసి అన్ని రాష్ట్రాల లోని సీనియర్ జర్నలిస్టులకు ఫించన్ ఇవ్వాలి. దీనిపై కేంద్రం ఒక నిపుణుల కమిటీ వేసి సమస్యను పరిష్కరించాలి. జాతీయ ఆరోగ్య పథకాన్ని కూడా కేంద్రం ప్రారంభించి రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి నిధులు ఏర్పాటు చేయాలి.2020 కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైల్వే పాసులను పునరుద్ధరించాలి. ప్రకటనల రూపంలో వచ్చే వార్తాసంస్థల ఆదాయంలో జర్నలిస్టుల సంక్షేమ నిధికి కేటాయించాలి. అలాగే కేంద్రం కూడా మ్యాచింగ్ గ్రాంట్ అదే మొత్తంలో ఏర్పాటుచేయాలి. అస్సాంలో పత్రికా స్వేచ్ఛను హరిస్తూ సీనియర్ జర్నలిస్టులు వరదరాజన్, కిరణ్ థాపర్ లపై పెట్టిన దేశ ద్రోహం కేసులను ఉపసంహరించాలని సమావేశం డిమాండ్ చేసింది.


# దుర్గమ్మ ఆలయంలో నేడు సామూహిక వరలక్ష్మి వ్రతాలు

ఇంద్రకీలాద్రి, ఆగస్టు 21, ప్రభాతవార్త ర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం నాడు ఆగస్టు 22న సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఉదయం 7 గంటల నుండి 9 వరకు రు.1500 రుసుముతో ఆర్జిత సేవగా, ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఆర్జిత సేవగా పాల్గొనటానికి ఒక్కటికెట్‌పై ఒక్కరికి మాత్రమే అనుమతి వుంటుందన్నారు. వారికి వ్రతం అనంతరం రు.300 క్యూలైన్ దర్శనం, ఉచిత వ్రతంలో పాల్గొన్న వారికి రు.100 క్యూలైన్ ద్వారా దర్శనం వుంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే అనుమతి వుంటుందన్నారు. ఈ రెండు బ్యాచ్‌ల వ్రతాల్లో పాల్గొన్న వారికి కుంకుమ, జాకెట్ ముక్క, శ్రీ అమ్మవారి ప్రసాదం, శక్తి కంకణం అందిస్తామన్నారు. – దుర్గమ్మవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం : దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రు.1,00,116ల విరాళాన్ని గురువారం గుంటూరుకు చెందిన తిరుమల శెట్టి భార్గవతేజ, సాయిచరిత దంపతులు, వారి కుటుంబసభ్యులు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



దుర్గమ్మ ఆలయంలో నేడు సామూహిక వరలక్ష్మి వ్రతాలు

# ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఊహించని ఫలితాలుంటాయ్..



## తెలుగు ఎంపి లంతా సుదర్శన్ రెడ్డికే మద్దతు ఇవ్వాలి..

## విలేఖరుల సమావేశంలో ఎంపి మల్లు రవి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త: త్వరలో జరగబోయే ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఊహించని ఫలితాలు ఉంటాయని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి వ్యాఖ్యానించారు. తెలుగు ఎంపిలంతా ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికే మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సుదర్శన్ రెడ్డి గురువారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎంపి మల్లు రవి ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో విలేఖరులతో మాట్లాడారు.తెలుగు ఎంపిలు కృషి చేయాలని కోరారు.సుదర్శన్ రెడ్డికి ఏ పార్టీలో సభ్యత్వం లేదు. రాజ్యాంగ పరిరక్షణ కోసమే ఇండియా కూటమి సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది. ఆయన గెలుపు కోసం తెలుగు ఎంపిలంతా కృషి చేయాలి. సుదర్శన్ రెడ్డి త్వరలోనే పలు రాష్ట్రాల్లో పర్యటిస్తారు. తనకు మద్దతు ఇవ్వాలని వివిధ పార్టీలను, ఎంపిలను కోరతారు. ఈ ఎన్నికల్లో విప్ ఉండదు. కాబట్టి ఎంపీలు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం ఉం టుంది. ఈ అవకాశాన్ని సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం వినియోగించుకుంటారని ఆశిస్తున్నామని అని మల్లు వివరించారు.

ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి త్వరలో ఉత్త రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల కు వెళ్తారు. యూపీలో అఖిలేష్ యాదవ్, బెంగా ల్‌లో మమతా బెనర్జీ, తమిళనాడులో స్టాలిన్ మద్దతు కోరతారు. అలాగే ఇండియా కూటమి ఎంపీల మద్దతు కోరతారు. తెలంగాణ ఎంపీల ఫోరం కన్వీనర్‌గా నేను కూడా సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం ఎంపీల మద్దతు కోరతానని మల్లు రవి స్పష్టం చేశారు.

**చంద్రబాబు కృతజ్ఞత చూపాలి:** ఎన్టీఆర్,చంద్రబాబు మధ్య పార్టీ గుర్తు కోసం కేసు నడిచిన సమ యంలో సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టులో న్యాయ మూర్తిగా ఉన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు చంద్రబాబు కృతజ్ఞత చూపాల్సి న సమయం వచ్చిందని రవి వ్యాఖ్యానించారు. సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని మేము అన్ని పార్టీలను, ఎంపీలను విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఆయన జడ్జిగా ఉన్నప్పుడు ఎన్నో కీలక తీర్పు లను చెప్పారు. ఆయన ఎప్పుడూ ప్రజల కోణం లో ఆలోచించే వ్యక్తి అని మల్లు రవి వ్యాఖ్యా నించారు.తెలుగు కేంద్ర మంత్రులకు లేఖలు రాస్తామని తెలిపారు. పార్లమెంట్‌లో ఉభయ సభలను నిర్వహించడంలో బిజెపి ప్రభుత్వం విఫలం అయ్యిందని విమర్శించారు ప్లాన్ ప్రకా రం సభల్లో గందరగోళ పరిస్థితులు సృష్టించారని మల్లు రవి ఆరోపించారు. అలాగే తెలంగాణ ఎంపీలంతా కలిసి కీలక అంశాలపై కేంద్ర ప్రభు త్వానికి లేఖలు రాసినట్టు వివరించారు మల్లు రవి.విభజన సమస్యల పరిష్కారం, సెమీకండక్టర్ యూనిట్స్,తెలంగాణలో ఎయిర్ పోర్టులు, మూసీనదీ ప్రక్షాళన వంటి అంశాలపై సంబంధిత మంత్రులకు లేఖలు రాసినట్టు వెల్లడించారు.

# కక్ష కట్టి టిబిజికెఎస్ నుంచి తొలగించారు

## సింగరేణి కార్మికులకు కవిత బహిరంగ లేఖ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు21: తనపై కక్ష కట్టి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నుంచి తొలగించారని కల్వకుంట్ల కవిత విడుదల చేసిన లేఖ సంచలనంగా మారింది. కుమారుని అడ్మిషన్ నిమిత్తం అమెరికాకు వెళ్లిన కవిత అక్కడి నుంచే సింగరేణి బొగ్గు గని కార్మికులకు రాసిన లేఖను విలేకరులకు పంపించారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన టిబిజికెఎస్ కేంద్ర కమిటి సమావేశంలో కవితను గౌరవాధ్యక్షురాలిగా తొలగించి కొప్పుల ఈశ్వర్‌ను నియమించారు. దీన్ని ఉటంకిస్తూ కవిత విడుదల చేసిన లేఖ సింగరేణి వ్యాప్తంగా సంచలనం రేపుతుంది. టిబిజికెఎస్‌కు గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు కార్మికుల కుటుంబాల్లో ఒక సభ్యురాలుగా సేవలందించానని, కార్మికులను ఏకత్రాటిపైకి తీసుకొచ్చానని పేర్కొన్నారు. టిబిజికెఎస్‌లో జరిగే నిర్ణయాలను గౌరవ అధ్యక్ష హోదాలో తీసుకునేలా తీర్మానం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికుల సంక్షేమానికై పోరాడుతుంటే కొందరు కుట్రలు, కక్షలు పన్ని తొలగించడం దారుణమన్నారు. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించడం తప్పో,ఒప్పో అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతో ఎన్నిక జరిగినట్టుగా అవగతమవుతుందన్నారు. దీని వల్ల తనకు వ్యక్తిగతంగా ఎలాంటి నష్టం లేకున్నా కార్మికుల శ్రేయస్సుకై పోరాడుతున్న తనను లక్ష్యంగా చేసుకొని తొలగించారన్నారు. రెండు దశాబ్దాల పాటు ప్రక్కన పెట్టిన డిపెండెంట్ ఉద్యోగాలను కెసిఆర్‌ను ఒప్పించి కారుణ్య నియామకాల పేరుతో 19,463 మందికి ఉద్యోగాలు కల్పించినట్టు పేర్కొన్నారు. సకల జనుల సమ్మెతో సింగరేణిలో ఒక్క బొగ్గు పెళ్లను సైతం బయటకు రాకుండా చేసి ఢిల్లీ పాలకులకు కనువిప్పు కలిగించామన్నారు. తెలంగాణా ఇంక్రిమెంట్ ఇప్పించామన్నారు. పది లక్షలకు వడ్డీ లేకుండా ఇంటి రుణం, ఉచిత కరెంటు, ఉచిత ఏసి, మ్యాచింగ్ గ్రాంటు పది రెట్లు, ఐఐటి, ఐఐఎం చదివే వారి పిల్లలకు ఫీజు రియింబర్స్‌మెంట్, అంబేద్కర్ జయంతి రోజున పూర్తి సెలవు, సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్‌లకు ఆప్షనల్ హాలీడే, కార్మిక కుటుంబసభ్యులకు కార్పోరేట్ వైద్యం లాంటి వాటి అమలులో క్రియాశీలకంగా పనిచేశానన్నారు. బిఆర్ఎస్‌లో కొన్నేళ్లుగా జరుగుతున్న పరిణామాలు, తన తండ్రికి వ్రాసిన లేఖను అమెరికా పర్యటనలో ఉండగా లీక్ చేయడంతో మనస్థాపానికి గురైనట్టు చెప్పారు. దీన్ని బయటపెట్టాలని కోరితే తనపై కక్ష కట్టారన్నారు. అట్టి కుట్రదారులే వివిధ రూపాల్లో వేదింపులకు గురి చేస్తున్నారన్నారు. మళ్లీ అమెరికాలో ఉన్న సమయంలో కార్మిక చట్టాలకు విరుద్ధంగా టిబిజికెఎస్ కేంద్ర కమిటి సమావేశం నిర్వహించి కొత్త గౌరవ అధ్యక్షున్ని ఎన్నుకున్నట్టు ప్రకటించారన్నారు. టిబిజికెఎస్‌కు గౌరవాధ్యక్షురాలి హోదాలో ఉన్నా లేకున్నా కార్మిక కుటుంబంలో సభ్యురాలిగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. గతంలో ఎలా పనిచేశానో అదే రీతిలో కార్మికులకు చిన్న కష్టం వచ్చినా అండదండగా ఉంటానన్నారు. కాగా, కవిత టిబిజికెఎస్ గౌరవాధ్యక్షురాలి హోదాలో ఉన్న సమయంలోనే, కవిత వ్రాసిన లేఖ లీకు అయిన కొద్ది రోజులకే సింగరేణిలోని 11 ఏరియాలకు సింగరేణి జాగృతి పేరుతో ఇంచార్జిలను నియమించారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్‌తో టిబిజికెఎస్ సమావేశం జరిగినా కవితను గౌరవాధ్యక్షురాలి హోదా నుంచి తొలగించలేదు. కానీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను సింగరేణి టిబిజికెఎస్‌కు ఇంచార్జిగా ప్రకటించారు. కాగా, 15 రోజుల క్రితం కవిత హైద్రాబాద్‌లోని బంజారాహిల్స్ తన స్వంత గృహంలో హెచ్ఎంఎస్ నాయకత్వంతో సమావేశం నిర్వహించి పొత్తు పెట్టుకున్నట్టు ప్రకటించారు.



మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# మహిళలతో కలిసి ఆర్టీసి బస్సులో ఎమ్మెల్యే సునీత ప్రయాణం

అనంతపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త బ్యూరో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై దుష్ప్రచారం చేసేందుకు జనంలోకి వస్తున్న వైసీపీ నాయకులకు చెంప చెల్లుమనిపించడం ఖాయమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. స్త్రీ శక్తి పథకం ప్రారంభమైన వారం రోజులు గడుస్తున్న నేపథ్యంలో మహిళల స్పందన తెలుసుకునేందుకు గురువారం ఆమె ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. గొరిదిండ్ల గ్రామం నుంచి ఆత్మకూరు వరకు ఆమె మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఎమ్మెల్యే సునీత కూడా జీరో ఫేర్ టికెట్ తీసుకున్నారు. అలాగే ఏ పని మీద ప్రయాణం చేస్తున్నారు. బస్సులో ఉచితంగా రావడం వలన మీకు ఎంత మేర డబ్బు ఆదా అవుతోంది. ఈ పథకం రావడం వలన మీకు ఉపయోగం ఉందా.. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. వంటి వాటి గురించి తెలుసుకున్నారు. మహిళల నుంచి ఈ పథకం పై మంచి స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా స్త్రీ శక్తి పథకం అమలవుతుందా లేదా అనే అనుమానం చాలా మందికి ఉండేదన్నారు. కానీ మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు. దీనిపై మహిళల్లో కూడా చాలా సంతోషం వ్యక్తమవుతోందన్నారు. ఇప్పటికే 60లక్షల మందికి పైగా మహిళలు ప్రయాణం చేశారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం విషయంలో ప్రజల నుంచి కొన్ని విజ్ఞప్తులు వస్తున్నాయన్నారు. కర్ణాటక ప్రాంతానికి వెళ్లే బస్సుల్లో ఏపీ బార్డర్ వరకు ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించాలన్నారు. అలా చేయకపోతే చాలా మందికి ఇబ్బంది ఏర్పడే పరిస్థితి ఉందని.. ఇప్పటికే ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి, అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అన్నీ నెరవేరుస్తున్నట్టు చెప్పారు. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇప్పుడు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివి వరుసగా అమలు చేస్తున్నామన్నారు.

# రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమాభివృద్ధిసంస్థ చైర్‌పర్సన్‌గా కమ్మరి పార్వతమ్మ ప్రమాణ స్వీకారం

విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమాభివృద్ధిసంస్థ చైర్పర్సన్ గా కమ్మరి పార్వతమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. పార్వతమ్మతో బిసి కార్పొరేషన్ జాయింట్ డైరెక్టర్ ఉమాదేవి ప్రమాణ స్వీకారం చేయించారు.ఆ వెంటనే బాధ్యతలను చేపట్టారు.బిసి భవన్ లో ఉన్న విశ్వబ్రాహ్మణ సంక్షేమ,అభివృద్ధి సంస్థ కార్యాలయంలో వేద పండితుల ఆశీర్వాద వచనాలతో చైర్పర్సన్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణల సంక్షేమం. అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. విశ్వబ్రాహ్మణులు చేతివృత్తుల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. వారికి ప్రభుత్వం ద్వారా వచ్చేటువంటి సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం తనకు ఇచ్చినటువంటి బాధ్యతను పరిపూర్ణంగా నిర్వహిస్తారని ఆమె తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన మీద పెట్టుకున్నా నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చినటువంటి బాధ్యతలు నిర్విఘ్నంగా నిర్వహిస్తాన్నారు.విశ్వబ్రాహ్మణల అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారానికి రాష్ట్రంలో ఉన్న 13 ఉమ్మడి జిల్లాల నుండి విశ్వబ్రాహ్మణ నాయకులు,శ్రేయోభిలాషులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత,ఎమ్మెల్సీ తెలంగాణ శాసనసభ మాజీ స్పీకర్ మధుసూదనాచారిలు మాట్లాడుతూ పార్వతమ్మ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్రంలో ఉన్న విశ్వబ్రాహ్మణ సమస్యలే కాకుండా బిసిల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిస్కారం కోసం కృషి చేయాలని వారు కోరారు.పార్టీ కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక సమస్యల కోసం పోరాడిన వ్యక్తి అని వారు కొనియాడారు. తిశి సీడ్ కార్పొరేషన్ చైర్మన్ మన్నెం సుబ్బారెడ్డి, నంద్యాల టీడీపీ అధ్యక్షుడు,టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్, నరసింహచారి,వివిధ జిల్లాల విశ్వబ్రాహ్మణ అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# నగల కోసం వృద్ధురాలు హత్య

## నమ్మిన కేర్‌టేకర్ దారుణం

తిరుపతి.ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి: ఒంటిపై ధరించిన నగల కోసం వృద్ధురాలిని దారుణంగా హత్యచేసిన సంఘటన గురువారం ఉదయం తిరుపతిలో జరిగింది. వృద్ధురాలి బాగోగులు చూసుకునే కేర్‌టేకర్ నమ్మకద్రోహంచేసి హత్యచేశాడని ఫిర్యాదు అందింది. అలిపిరి పోలీసుల కథనం మేరకు....తిరుపతి కొరమేనుగుంటలోని సిపిఆర్ అర్బన్ అపార్టుమెంట్ 202 గదిలో ఎన్.ధనలక్ష్మి(73) నివాసముంటుంది. ఆమెకు తోడుగా బండ్లరవి అనే వ్యక్తి కేర్‌టేకర్‌గా ఉంటాడు. మృతురాలి కుమారుడు ఎన్.గణేశ్ సివిల్ ఇంజనీర్‌గా చెన్నైలో ఉంటాడు. అతని తల్లికి తోడుగా మామ ఎస్‌డి షణ్ముగం కూడా ఉంటున్నాడు. గురువారం ఉదయం తల్లి హత్యకు గురైందని మరోమామ శివ ఆనంద్ ద్వారా తెలుసుకుని తిరుపతికి వచ్చాడు. ఆమె చెవులకు రెండు జతల బంగారు కమ్మలు 10గ్రాములు విలువైనవి దోచుకుని తల్లిని హతమార్చారని అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా ధనలక్ష్మి బెడ్‌రూమ్‌లోనే మంచంపై కత్తితో తలపై,గొంతుపై పొడిచి దారుణంగా హత్యచేసినట్లు తెలుస్తోంది. బుధవారం రాత్రి ఈ దారుణానికి పాల్పడిఉంటారని అనుమానిస్తున్నారు. అలిపిరి సిఐ రామకిశోర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బిఎస్ఎన్ఎల్ ట్రిపుల్‌ప్లే ప్లాన్




విజయవాడ, ఆగస్టు 21, ప్రభాతవార్త : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ట్రిపుల్ ప్లే ప్లాన్ ను అందిస్తున్నట్లు బిఎస్ఎన్ఎల్ జిఎం ఎం శేషాచలం తెలిపారు. కేవలం రు.400తో (అని న్నపన్నులు కలుపి) ఇంటర్నెట్, టివి, ఫోన్ సదుపాయాలందిస్తామన్నారు. ఇటివి, మా టివి, జెమిని, జీ, తదితర ప్రముఖ చానల్స్‌తో పాటు 9 ఓటిటి యాప్‌లు, దేశవ్యాప్తంగా అపరిమిత ఫోన్‌కాల్స్, రిజిస్ట్రేషన్ కోసం వాట్సప్ నెం.18004444 కి హై(హెచ్ఐ) లేదా, సమీపంలోని బిఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్ లో, వెబ్‌సైట్లో ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవాలన్నారు. ప్రస్తుతమున్న బిఎస్ఎన్ఎల్ ఎఫ్‌టిటిహెచ్ కస్టమర్లు కేవలం రు.140కే టివి సేవలు పొందవచ్చన్నారు. రాష్ట్ర వ్యాప్తగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో టివి సేవలందిస్తున్న లోకల్ కేబుల్ ఆపరేటర్లు ఇకపై బిఎస్ఎన్ఎల్‌తో కలిసి టెలికాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పార్టనర్‌గా నమోదు చేసుకోవచ్చన్నారు. కేబుల్ ఆపరేటర్ల మేళా బిఎస్ఎన్ఎల్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయాల్లో నిర్వహిస్తామన్నారు.

– రు.1కే ఫ్రీడం ప్లాన్:

ఆత్మనిర్బర్ భారత్‌లో భాగంగా4జి సేవలను ప్రారంభించామని కేవలం రు.1కే ఫ్రీడం ప్లాన్ ను కస్టమర్లకందిస్తామన్నారు. ఉచిత సిం, రోజుకు 2జిబి డేటా, అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు ఇస్తామన్నారు. ముప్పై రోజుల చెల్లుబాటు వుంటుందన్నారు. ఈ సదుపాయాలన్ని కేవలం రు.1కే ఇస్తామనా న్నరు. ఈ ఆఫర్ ఎంఎన్‌పి పోర్ట్ ఇన్ కస్టమర్లకు కూడా వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్లు రవికుమార్ బుంగ, ఎల్ శ్రీను, జనరల్ మేనేజర్లు మురళికృష్ణ, టి వెంకట ప్రసాద్, డిజిఎంలు పాల్గొన్నారు.

# కార్మికులందరికి ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం ఉండాలి

## - రాష్ట్ర కమీషనర్ వీరభద్రస్వామి

బల్లికురవ, ఆగస్టు 21, ప్రభాతవార్త గ్రానైట్ గనులలో పని చేసే ఉద్యోగులు, యజమానుల ప్రయోజనాల కోసం ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నూతనంగా ప్రారంభించిన ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గర్ యోజన కార్యక్రమం గురువారం సాయంత్రం స్థానిక వీటీసీ భవనంలో జరిగింది. గ్రానైట్ గనుల యాజమాన్య ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గ్రానైట్ గనుల్లో పని చేసే కార్మికులందరికి ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం ఉండాలని, రాష్ట్ర పీఎఫ్ కమీషనర్ వీరభద్ర స్వామి అన్నారు. ఇటీవల సత్య కృష్ణ గ్రానైట్ గనిలో పరాయి రాష్ట్రం కార్మికులు మృత్యువాత పడిన నేపథ్యంలో సంబంధిత అధికార యంత్రాంగంలో కదలిక ఆరంభమైంది. గ్రానైట్ గని నిర్వహించే సమయంలో కార్మికులు ఎంత మంది ఉంటే ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించాలి, అందువల్ల యాజమాన్యాలకు, కార్మిక కుటుంబాలకు వనగూరే అదనపు ప్రయోజనాలను వివరిస్తూ ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ పథకం కింద భారత ప్రభుత్వం ఉద్యోగులకు, యాజమానులకు ప్రయోజనాలను నిర్దిష్ట కాలానికి చెల్లిస్తుందని తద్వారా యజమానులపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ పథకం ఈ ఏడాది ఆగష్టు ఒకటి నుండి 2029 జులై 31 వరకు వర్తిస్తుందన్నారు. యాజమాన్యాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్ తానయ్య సెల్వాక్త, ఒంగోలు అసిస్టెంట్ ప్రావిడెంట్ కమీషనర్ పి.గోపాల్ సింగ్, గ్రానైట్ గనుల యాజమాన్య ప్రతినిధి పత్తిపాటి సురేష్, వివరాలను వెల్లడించగా ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌స్పెక్టర్ పఠాన్, వెంకన్నబాబు,యజమానులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం కమిషనర్ లంచం తీసుకుంటూ ఏసీబీ చెరలో

## డేటా ఎంట్రీ ఆపరేటర్‌తో కలిసి రూ.23 వేల స్వీకరిస్తూ పట్టుబడిన వైనం

గండేపల్లి(ఏలేశ్వరం) ఆగస్టు 21 (ప్రభాతవార్త): ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ ఎం.సత్యనారాయణ, డేటా ఎంట్రీ ఆపరేటర్ గుసిడి అరుణాచలం లు రాజమండ్రి అవినీతి నిరోధక శాఖ అధికారుల వలలో చిక్కారు.సివిల్ కాంట్రాక్టర్ టొండరపు రాజబాబు నుంచి 23 వేల రూపాయలు లంచం తీసుకుంటూ గురువారం మధ్యాహ్నం ఏలేశ్వరం శిరిడి కాలనీలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.ఏలేశ్వరం అర్బన్ పిహెచ్.సి తుది బిల్లు రూ.7.34 లక్షలు విడుదల,రోడ్డు కాంట్రాక్ట్ ఈఎమ్.డి బిల్ రూ.1.05 లక్షలు సి.ఎఫ్.ఎమ్.ఎస్ లో అప్‌లోడ్ చేయించేందుకుగాను లంచం ఇవ్వడానికి అంగీకారం కుదుర్చుకున్నారు.దీంతో కాంట్రాక్టర్ ఏసిబి అధికారులను ఆశ్రయించడంతో పథకం ప్రకారం వారికి డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని

డేటా ఎంట్రీ ఆపరేటర్ వేళ్లపై ఫెనాల్ఫ్తలైన్ టెస్ట్ చేయగా పాజిటివ్‌గా తేలింది.ఈ ఆపరేషన్ కు సంబంధించిన ఫైళ్ళను స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ ఆపరేషన్‌ను రాజమండ్రి ఏ సి బి బృందం డీఎస్పీ ఎం.కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో సీఐలు ఎన్.వి.భాస్కరరావు,

డి.వాసు కృష్ణ, వై.సతీష్, ఎస్ఐ ఎస్.విల్సన్ బాబు తదితరులు విజయవంతంగా నిర్వహించారు.

# చెయ్యేరు నదిలో ముగ్గురు ఎంబిఎ విద్యార్థులు మృత్యువాత



మృతులు దిలీప్, చంద్రశేఖర్ రెడ్డి, కేశవ

రాజంపేట, ఆగస్టు21ప్రభాతవార్త ప్రకృతి వనరులను అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. ఇసుకను నదిలో ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపట్టి ముగ్గురు విద్యార్థులను బలిగొన్నారు. వివరాల్లోకి వెళితే... ఉమ్మడి కడప జిల్లా రాజంపేట రాయచోటి రోడ్డులోని బాలరాజ్ పల్లె వద్ద చెయ్యేరు నదిలో గత ప్రభుత్వ హయాంలోనూ, ప్రస్తుతం కూడా ఇష్టారాజ్యంగా గుత్తేదారులు ఇసుకను నదిలో లోడేస్తున్నారు. పెద్ద ఎత్తున గోతులు ఏర్పడ్డాయి. రెండు రోజుల క్రితం పింఛా నది నుంచి 252 క్యూసెక్కుల నీటిని నదిలో విడుదల చేశారు. ప్రవాహం రావడంతో నదిలో పడిన పెద్ద గుంతలు కనిపించలేదు. సరదాగా నీటిలో ఆడుకునేందుకు వెళ్లిన ముగ్గురు ఎంబీఏ విద్యార్థులు ఇసుక తవ్వి వేసిన గుంతలలో ఇరుక్కుపోయారు. ముగ్గురికి ఈత రాకపోవడంతో దుర్మరణం పాలయ్యారు. మృతులంతా స్థానిక అన్నమాచార్య పీజీ కళాశాలలో ఎంబీఏ చదువుతున్నారు. మృతుల్లో రాజంపేట మండలం గాలివారిపల్లి చెందిన దిలీప్, ఒంటిమిట్ట మండలం మండపం పల్లెకు చెందిన కొత్తూరు చంద్రశేఖర్ రెడ్డి, కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణానికి చెందిన పీన రోతు కేశవ గా గుర్తించారు. మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇకనైనా నదిలో ఇష్టారాజ్యంగా పదుల అడుగుల కొద్దీ గోతులు తవ్వకుండా ఇసుక గుత్తేదారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# భారీగా పెరిగిన టమాటా ధరలు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టమాటా ధరలు భారీగా పెరిగాయి. మొన్నటి వరకు ధరలు పడిపోయి కిలో టమాటా ధర రూ.20 నుంచి 30 ఉండగా, తాజాగా ఒక్క సారిగా పెరిగింది. ప్రస్తుతం హోల్ సేల్ మార్కెట్‌లో కిలో టమాటా ధర రూ.60 నుంచి 70పలుకుతుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రంతో పాటు, వివిధ రాష్ట్రాల్లో సైతం టమాటా పంటలు దెబ్బతిన్నాయి. దీంతో డిమాండ్‌కు తగ్గ టమాటా లేకపోవడంతో దాని ప్రభావం ధరలపై పడి ఈ పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంతో పాటు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక తదితర రాష్ట్రాల్లో కూడా వర్షాలకు తోటలు దెబ్బతిని దిగుబడి తగ్గిపోయింది. దీంతో రాష్ట్రానికి వచ్చే టమాటా సరఫరా కూడా ఆగిపోవటం ధరల పెరుగుదలకుకారణంగా చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌కు గతంతో పోల్చితే సగం మాత్రమే దిగుమతి అవుతోంది. మరికొన్ని రోజులపాటు వర్షాలు ఇలాగే కొనసాగితే పంట తీవ్రంగా దెబ్బ తినే అవకాశంఉందనే ఆందోళనవ్యక్తమవు తోంది. దీంతో దిగుబడి తగ్గిధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారవర్గాలు చెబుతున్నాయి.

# సర్కార్ దృష్టికి గిరిజన రైతుల సమస్యలు

## రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రం లోని గిరిజన రైతుల సమస్యలు పరిష్కరిం చడానికి కృషి చేస్తానని రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి హామీ ఇచ్చారు. ఇందుకు గాను గిరిజన రైతు సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో గిరిజన రైతులు సాగు సమస్యలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ గెట్టు సమస్యలు ఉన్నచోట రీసర్వే వెంటనే జరగాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ హక్కుల చట్టంలో పేర్కొన్న విధంగా ఆర్ఓఎఫ్ఆర్ రికార్డును రెవెన్యూ రికార్డును అనుసంధానం చేయడం ద్వారా చాలా వరకు గిరిజన రైతుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. భూ భారతి చట్టాన్ని గిరిజన ప్రాంతంలో అమలు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. బ్యాంకర్లు కూడా అటవీహక్కుల రికార్డు ఆధారంగా రుణాలు ఇచ్చే ఏర్పాటు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఫారెస్టు సెటిల్మెంట్ ప్రక్రియ త్వరతిగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెల్లడించారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులతో పాటు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ఫారెస్ట్ డీసీఎఫ్ రాజారమణ రెడ్డి, సీసీఎల్ఏ, ఐటీడీఏ, గిరిజన సంక్షేమశాఖ తదితర అధికారులు హాజరయ్యారు.

# ప్రభుత్వాల వైఫల్యం వల్లే యూరియా కొరత

## తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం వల్లే రాష్ట్రంలో యూరియా కొరతా ఏర్పడి రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జిలుకర రవికుమార్ ఆరోపించారు. ప్రభుత్వాలకు ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో రైతులు ఒక్క యూరియా బస్తా కోసం తిండి తిప్పలు లేక క్యూలైన్లు కడుతున్నారని ఏ రాష్ట్రంలో లేని యూరియా కొరత తెలంగాణలోనే ఎందుకు ఉందో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో యూరియాను నిలువవుంచి రైతులకు ఎన్ని బస్తాలైనా అందజేసేవారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని. రైతులు ఒక్క యూరియా బస్తా కోసం రోడ్డు ఎక్కే దుస్థితి నెలకొందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి ఇస్తున్నట్లు ప్రకటించిందని ఇది సరిపోదని రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఇచ్చి రైతుల కష్టాలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి బండి సంజయ్ లు మిగతా బిజెపి ఎంపీలు యూరియా కొరతపై ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు.

# ఎస్‌జిటిలకు పిఎస్‌హెచ్‌ఎం పదోన్నతులివ్వాలి

## పాఠశాల విద్య డైరెక్టర్‌కు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య విజ్ఞప్తి

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 21:** రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా బిఇడి అర్హత ఉన్న సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్‌జిటి)కి అవకాశం కల్పించాలని కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య డిమాండ్ చేశారు.

ఈ మేరకు పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్‌కి గురువారం ఎమ్మెల్సీ బాధిత ఉపాధ్యాయులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యుల (పిఎస్‌హెచ్‌ఎం) పదోన్నతుల విషయంలో బిఇడి అర్హత కలిగిన ఎస్‌జిటిలకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అర్హతలు, సీనియారిటీ, అనుభవం ఉన్నప్పటికీ బిఇడి ఉపాధ్యాయులను పదోన్నతుల నుండి వంచించడం తీవ్రమైన అన్యాయమన్నారు. పదోన్నతులు కల్పించకపోవడంతో అర్హులైన ఎస్‌జిటిల్లో నిరుత్సాహం పెరుగుతోందన్నారు. ఇదే అంశంపై ఇప్పటికే తెలంగాణ హైకోర్టు (డబ్ల్యూపి నంబర్ 24087/2025, డేట్ 14.08.2025)లో పిటిషన్ కొనసాగుతోందని నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించినందున, వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య డిమాండ్ చేశారు.

# యూరియా ఇచ్చినవాళ్లకు కెటిఆర్ సపోర్టా!

## వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**హైదరాబాద్,ఆగస్టు 21,ప్రభాతవార్త:** యూరియా ఇచ్చినవాళ్ళకు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సపోర్టు చేస్తామంటూ కెటిఆర్ చేస్తున్న వ్యాఖలు ఆయన రాజకీయ అజ్ఞానంకు నిదర్శనం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు. గురువారం గాంధీభవన్‌లో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అందుబాటులో ప్రజాప్రతినిధులు కార్యాక్రమంలో పాల్గొని విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవం జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని సిఎం రేవంత్ రెడ్డి రిక్వెస్ట్ చేస్తున్నారని ఐతే బిజెపితో కుమ్మక్కై కెటిఆర్ అలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. 30 రోజులు జైల్లో ఉంటే అనర్హులు బిల్లును మేము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఓట్ చోరీని కప్పి పుచ్చుకోవడానికి ఆ బిల్లును తెచ్చారని ఆయన తెలిపారు. దొంగ నాటకాలను బయట పెట్టడానికి రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగ హక్కులను కాపాడడానికి యువ నేత రాహుల్ గాంధీ ముందు ఉండి ప్రజల తరుపున పోరాటంచేస్తున్నారని ఆయన అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు రాజ్యాంగహక్కుల కోసం పోరాటం చేస్తాం అని ఆయన వివరించారు. ఇడి, సిబిఐలను అడ్డం పెట్టుకొని మోడీ రాజ కీయ కక్షలతో దాడులు చేస్తున్నారని ఆరోపించారు. యూరియా రాష్ట్రానికి రావాల్సిన వాటా కోసం ఎంపీలు పోరాటం చేస్తున్నారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ను దోచుకొని మనకు చిప్ప చేతుల్లో పెట్టారు. సిఎంరేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క జోడెద్దుల్లాగా పాలన సాగిస్తున్నారుప్రజా సమస్యలపై 20 దరఖాస్తులు వచ్చాయి. ఎక్కువ అప్లికేషన్లు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చాయి. ప్రతి నియోజకవర్గంలో 3,500ఇండ్లు ఇచ్చాం త్వరలో వాటిని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు.

# 106 కేజీల గంజాయి, మారణాయుధాలు స్వాధీనం

## వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి




పట్టుబడిన గంజాయి, మారణాయుధాలతో ఎక్సైజ్ పోలీసులు

**పాల్వంచ టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** పాల్వంచ మీదుగా చెన్నై తిరుచ్చికి రూ.53 లక్షల ఖరీదు చేసే 106 కేజీల నిషేధిత గంజాయిని, మారణ ఆయుధాలను ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం పాల్వంచ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి వెల్లడించారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిషన్ శాఖ కమిషనర్ హరి కిరణ్, డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ షా నవాజ్ ఖాసీం ఆదేశాల మేరకు పాల్వంచలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఐచర్ వ్యాన్ లో 53 లక్షల ఖరీదు చేసే 106 కేజీల గంజాయి, అలాగే మరొక వాహనంలో ఒక పిస్తోళ్, 5 రివాల్వర్లు, 40 బుల్లెట్లు, 12 ఖాళీ మ్యాగజైన్లు, రూ.35,500లు నగదు లభించినట్లు చెప్పారు. అక్రమ రవాణా వ్యక్తులు కేరళ రాష్ట్రం ఎర్నాకులం వెలుకొండం నావల్ ఆర్నమెంట్ కు చెందిన వి ఎస్ బిలాల్, తమిళనాడు రాష్ట్రం తిరుచ్చి తొరియూర్ కు చెందిన శ్యాంసుందర్, ఇదే రాష్ట్రానికి చెందిన కాశీ నందన్ సంతోష్ లు పట్టుబడగా, తమిళనాడు తిరుచ్చి కి చెందిన జేమ్స పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. సదరు వ్యక్తులను ప్రశ్నించగా ఒరిస్సా రాష్ట్రం నుంచి గంజాయిని లోడు చేసుకొని పాల్వంచ మీదుగా చెన్నై తిరుచ్చికి, మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో అక్రమంగా మారణాయుధాలను కొనుగోలు చేసి కేరళలోని కొచ్చికి తరలిస్తున్నట్లు నిందితులు వివరించినట్లు ఆయన చెప్పారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్, ఇన్స్పెక్టర్ ఎం రమేష్, సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీహరి రావు, సిబ్బంది కరీం, బాలు, సుధీర్, వెంకటేశ్వర్లు, హనుమంతరావు, విజయ్, హరీష్ , వీరబాబు, ఉపేందర్ లను ఆయన అభినందించారు. విలేకరుల సమావేశంలో జనార్దన్ రెడ్డి తో పాటు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ తిరుపతి, జానయ్య పాల్వంచ సీఐ ప్రసాద్ లు పాల్గొన్నారు

# కెటిఆర్! అహంకారం తగ్గించుకో

## దేశ స్వాతంత్రం కోసం కాంగ్రెస్ పోరాటం చేసింది: ఆర్అండ్‌బి మంత్రి వెంకటరెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు21,ప్రభాతవార్త:** దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని డర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనమని ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా? నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు అన్నారు. నీ తండ్రి కెసిఆర్, నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా? అని ప్రశ్నించారు. మా పార్టీ పోటీకి నిలిపిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్రఏర్పాటు కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడని పేర్కొన్నారు. తెలంగాణబిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు. మీ తెలంగాణ వాదంపై సందేహాలు తలెత్తుతున్నాయి. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరని హెచ్చరించారు. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బు ఉందని కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్ అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు అని ఆయన అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటుంబం పై చులకనగా మాట్లాడడం, అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్నా అని అన్నారు. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం రాజీవ్‌గాంధీ అనిపించుకున్నారు దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ చేశారని కొనియాడారు. యూరియా ఎందుకు రావట్లేదో నీకు అంత మాత్రం తెలియదా? కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే నువ్వు అది మాట్లాడక పోగా, అజ్ఞానంతో మాట్లాడుతున్నావని ఆయన అన్నారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఇస్తే దానిపై క్యాబినెట్ లో చర్చించాం, అవినీతి చేయకుంటే ఢిల్లీ నుండి లాయర్లను తెప్పించి హైకోర్టు కు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. మీ అవినీతి ప్రజల ముందు పెడతామనిహెచ్చరించారు. మీకు ఏ శిక్ష వేయాలో ప్రజలే నిర్ణయిస్తారజగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయికి నేను దిగజారలేదని ఆయన అన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక్కనాడు మహాత్మగాంధీ యూనివర్సిటీ కి పోలేదు. నేను ఇప్పుడు లా, ఫార్మసీ కోర్సులు కొత్తగా తెచ్చాను. వైటిపిఎస్ మీద విచారణ జరుగుతుంది. ఆయన వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో తేలుస్తాం. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గురించి, నా గురించి మాట్లాడేంత స్థాయా ఆయనది అన్నారు. నల్గొండకు ఏం చేసాము ప్రజలకు తెలుసు త్వరలోనే నీ బాగోతం బయటపడుతుందని హెచ్చరించారు.

# తెలంగాణ గ్రామీణాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలి

## కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రికి విజ్ఞప్తి చేసిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,ఆగస్టు21, ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామీణాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సింగ్‌కు మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. గురువారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ సచివాలయం నుండి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలు సజావుగా జరుగుతోందని, కేంద్రం నుంచి మరింత సహకారం అవసరమని అన్నారు. ప్రధాన మంత్రి కృషి సించాయి యోజనలో భాగంగా కేంద్రం కేటాయించిన రూ.368.7 కోట్లలో ఇప్పటివరకు రూ.129.64 కోట్లు (35 ) వినియోగించామని, మిగిలిన నిధులను నవంబర్ లోపు పూర్తిగా ఖర్చు చేస్తామని తెలిపారు. దక్కన్ పీఠభూమి నేలల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, ఈ పథకానికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి సీతక్క విజ్ఞప్తికి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించారు. వచ్చే సెప్టెంబర్ 4,5తేదీల్లో రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో దేశవ్యాప్తంగా గ్రామీణాభివృద్ధి మంత్రుల చింతన్ శివిర్" జరుగనుందని, అందులో తెలంగాణ అవసరాలపై ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు. తెలంగాణలో అమలవుతున్న వినూత్న పథకాలను ఆ వేదికపై ప్రదర్శించాలని సూచించారు. అలాగే గ్రామీణమహిళల ఆర్థిక బలోపేతం కోసం కేంద్రం నుంచిపూర్తిస్థాయి సహకారం అందిస్తామని హామీ ఇవ్వగా మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.

# ఇంటర్నేషనల్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్ ఒలింపియాడ్స్

# రెండు బంగారు పతకాలు సాధించిన నారాయణ విద్యార్థులు



**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 21:** నారాయణ విద్యాసంస్థ ఓ చరిత్రాత్మక విజయాన్ని ఆవిష్కరించింది. నారాయణ విద్యాసంస్థలకు చెందిన ఇద్దరు విద్యార్థులు బణిబ్రత మాజీ, అక్షత్ శ్రీవాస్తవ, ముంబైలో ఆగస్టు 11 నుంచి 21 వరకు జరిగిన ప్రతిష్టాత్మకమైన 18వ ఇంటర్నేషనల్ ఆస్ట్రానమీ అండ్ అస్ట్రోఫిజిక్స్ ఒలింపియాడ్ (ఐఓఏఏ) -2025లో బంగారు పతకాలు సాధించారు. ఈసారి ప్రపంచదేశాలతో పోటీ పడి ఐఓఏఏ- 2025 నిర్వహణకు భారత్ వేదిక అయ్యింది. భారత్ తరపున గ్లోబల్ వేదికపై పోటీ పడ్డ బణిబ్రత, అక్షత్ 300 మంది ప్రపంచంలోని ప్రతిభావంతులైన విద్యార్థుల మధ్య పోటీపడి ఈ స్వర్ణ విజయాన్ని అందుకున్నారు. భారత్ తరఫున మొత్తం 4 బంగారు పతకాలు, ఒక రజత పతకం సాధించగా అందులో 2 బంగారు పతకాలు నారాయణ విద్యార్థులే సాధించటం విశేషం. ఐఓఏఏ ప్రపంచంలో అత్యంత క్లిష్టమైన అకడమిక్ పోటీల్లో ఒకటి. ఇందులో పోటీదారులను ఆధునిక సిద్ధాంత జ్ఞానం, డేటా విశ్లేషణ, పరిశీలనా నైపుణ్యాలపై పరీక్షలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో బణిబ్రత మాజీ, అక్షత్ శ్రీవాస్తవ సాధించిన విజయాలు అసాధారణమైన ప్రతిభ, కృషి, పట్టుదలకి నిదర్శనం. ముఖ్యంగా జేఈఈ మెయిన్-2025లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన బణిబ్రత, మరోసారి తన అసాధారణమైన ప్రతిభను ప్రపంచ వేదికపై చూపి అబ్బురపరిచాడు. వీరి విజయాలు వ్యక్తిగత కృషికి తోడు, నారాయణలో లభించే బలమైన అకడమిక్ మద్దతు, వ్యక్తిగత శ్రద్ధకు అద్దంపడుతున్నాయి. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి.సింధూర నారాయణ మాట్లాడుతూ "బణిబ్రత, అక్షత్‌ల ప్రతిభపై మాకు అపారమైన నమ్మకం ఉంది. అంతే కాదు వారు ఎలాంటి వేదికపై అయినా అలవోకగా విజయం సాధించగలరు అనే విశ్వాసం మాకు ఏర్పడింది. ఐఓఏఏ- 2025లో వీరి విజయం కేవలం ఒక్క నారాయణకే కాకుండా యావత్ భారతావనికే గర్వకారణం అని పేర్కొన్నారు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ "ఈ రెండు బంగారు పతకాలు మా విద్యార్థుల ప్రతిభ, పట్టుదల, కష్టానికి నిదర్శనం. బణిబ్రత, అక్షత్ తమ తోటి విద్యార్థులకు ప్రేరణగా నిలిచారు. నారాయణలో మేము ఎల్లప్పుడూ సరైన వాతావరణం, మార్గదర్శకత, అవకాశాలు అందిస్తూ విద్యార్థులు ఒలింపియాడ్ కలలను నిజం చేసే దిశగా కట్టుబడి ఉన్నామన్నారు. ఈ ఘనవిజయం నారాయణ యొక్క 46 ఏళ్ల విశిష్టమైన విద్యాప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచింది. జాతీయ, అంతర్జాతీయ ఒలింపియాడ్లతో పాటు జేఈఈ, నీట్ వంటి పోటీల్లోనూ నారాయణ నిరంతర విజయాలు సాధిస్తోంది. ప్రతి విజయం విద్యార్థులను వారి అసలైన సామర్థ్యానికి దగ్గర చేస్తుందన్నారు.

# బిసి గురుకులాలు, హాస్టల్స్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

## నాణ్యమైన భోజనం అందించాలి

## అధికారులలో టెలికాన్ఫరెన్స్‌ను నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 21:** రాష్ట్రంలో కొనసాగుతున్న బిసి గురుకులాలు, హాస్టల్స్ లోని విద్యార్థులందరికీ విధిగా ఆరోగ్య పరీక్షలను నిర్వహించాలని అధికారులను బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. గురుకులాలతోపాటు, హాస్టల్స్ లోని విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బిసి సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి పొన్నం గురువారం టెలికాన్ఫరెన్స్ ను నిర్వహించారు. సమావేశంలో బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, కమిషనర్ బాల మాయాదేవి, గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు, జాయింట్ సెక్రెటరీలు శ్యామ్‌ప్రసాద్, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కుస్తుండటం, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉండడంతో గురుకుల పాఠశాలలు, హాస్టల్స్ లోని విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్ని పాఠశాలల ప్రిన్సిపల్స్, వార్డెన్‌లను మంత్రి ఆదేశించారు. విద్యార్థులకు విధిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. సరైన సమయం లో పాఠ్యాంశాలు పూర్తి చేయాలని అన్ని పాఠశా లల్లో 100 శాతం సీట్లు భర్తీ అయ్యానని చెప్పిన మంత్రి ఎక్కడైనా ఖాళీలు ఉంటే భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.



# గూడ్స్ షెడ్ రివర్స్ లో అదుపు తప్పిన రైలు

## తృటిలో తప్పిన ప్రమాదం

**వరంగల్ క్రైం, ఆగస్టు21ప్రభాతవార్త:** వరంగల్ రైల్వే స్టేషన్లో ఓ గూడ్స్ రైలు రివర్స్ వస్తు రైల్వే స్టేషన్ ముందున్న ఏటీఎం పక్క గోడను తగిలి విధ్వంసం సృష్టించింది. గోడ ధ్వంసం జరిగినా ఎలాంటి ప్రాణ నష్టం ఎవరికి ఏమి జరగక పోకపోవడంతో రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సంబంధిత అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కాకినాడ నుండి వరంగల్ కు కాంప్లెక్స్ ఎరువులతో రావలసిన గూడ్స్ రైల్ ప్లాట్ ఫాం పైకి రివర్స్ తీసుకు వచ్చి నిలిపేస్తారు. అనంతరం ఎరువులను దిగుమతి చేసే ప్రక్రియ ఉంటుంది. ఈ క్రమంలో రైల్ రివర్స్ నిలిపే సమయంలో గాడ్ తో పాటు సిబ్బంది ట్రైన్ పైలెట్ కు ఇంస్ట్రక్షన్స్ ఇవ్వాల్సి ఉంటుంది ఈ సమయంలో సిబ్బందికి ట్రైన్ పైలెట్‌కు అవగాహనలోపంతో నిర్ణీత సమయంలో ఆగాల్సిన ట్రైన్ సుమారు ఐదు ఫీట్ల డిస్టెన్స్ అదుపు తప్పు వెనక్కి రావడంతో సపోర్ట్ ఉండాల్సిన ప్రహరీ గోడ ధ్వంసం అయ్యింది.

# నేటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా పంచాయతీరాజ్ పనుల జాతర

## పనుల జాతర-2025 పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క





**హైదరాబాద్,ఆగస్టు21 , ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, పల్లెల్లో మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా "పనుల జాతర-2025" శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒకేసారి ఈ కార్యక్రమాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభిస్తారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ గంగారం మండలంలోని పుట్టల భూపతి గ్రామంలో పనుల జాతరను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దినసరి అనసూయ సీతక్క లాంఛనంగా ప్రారంభించనున్నార. ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు గ్రామీణాభివృద్ధి బాటలో ఈ పనుల జాతర కీలక మైలురాయిగా నిలుస్తుంది. ఇది రాజకీయాలకు అతీతమైన పండుగ. ఎమ్మెల్యేలంతా ఈ పనుల జాతరలో పాలుపంచుకోవాలి" అని మంత్రి సీతక్క ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేక లేఖలు రాసి, తమ తమ నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సచివాలయం వేదికగా పనుల జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క, పనుల జాతర లో భాగంగా చేపట్టి పనుల వివరాలను వెల్లడించారు. ఈ జాతరలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు అమలు చేయనున్నారు. పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, చెక్‌డ్యాములు, ఊటకుంటలు, ప్లాస్టిక్ వేస్ట్ యూనిట్లు, గ్రామీణ రహదారులు, కమ్యూనిటీ టాయిలెట్లు, అంగన్వాడీ, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం పాఠశాలల్లో మరుగుదొడ్లు వంటి పనులను చేపడతారు. ఈ పనుల జాతరలో రూ. 2,199 కోట్లతో 1,01,589 పనులను చేపట్టనున్నారు. మార్చ్ 2026 నాటికి అన్ని పనులను పూర్తి చేసేలా కార్యచరణ రూపొందించారు. గతేడాది నవంబర్‌లో రూ. 4,529 కోట్లతో నిర్వహించిన పనుల జాతర-2024" విజయవంతం అయినట్లుగానే ఈ దఫా పనుల జాతరను విజయవంతం చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. "ఈ పనుల జాతర పల్లెల్లో ఉపాధి అవకాశాలను పెంచడమే కాకుండా, జల సంరక్షణ, వ్యవసాయ అభివృద్ధి, జీవన ప్రమాణాల పెరుగుదలకూ దోహదం చేస్తుంది. పల్లెల్లో నిజమైన అభివృద్ధి పండుగ జరగనుంది" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గ్రామాల్లో చేపట్టాల్సిన పనుల జాబితాను జిల్లా దీఆర్‌డీవీ అధికారులు సిద్ధం చేశారు.

పనుల జాతరలో భాగంగా ప్రతి గ్రామంలో ఇప్పటికే పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు, కొత్త పనులకు శంకుస్థాపన జరగనుంది. దీంతో మరోసారి పల్లెల్లో అభివృద్ధి పండుగ వాతావరణం నెలకొననుంది.

# తెలుగు ప్రజలకు సాహిత్యభిక్ష పెట్టిన కె.వి.రాఘవాచార్య

## సంస్కృత అకాడమీ అధ్యక్షుడు, సంస్కృతి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య పెన్నా మధుసూదన్



పురస్కారాల స్వీకర్తలతో మధుసూదన్, శ్రీరంగాచార్యులు, కె.వి.రమణాచార్య, ప్రభాకరశర్మ, నరసింహాచార్య తదితర అతిథులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 21 ప్రభాతవార్త :** ఉభవ వేదాంత ప్రవీణ్య కె.వి.రాఘవాచార్య సంస్కృత గ్రంథాలను తెలుగులోని అనువదించి తెలుగు ప్రజలకు సాహిత్య భిక్షపెట్టారని సంస్కృత అకాడమీ అధ్యక్షుడు, సంస్కృతి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య పెన్నా మధుసూదన్ కొనియాడారు. డా. కె.వి. రమణాచారి కని పెంచిన తల్లిదండ్రులే కనిపించే దైవాలని ప్రగాఢ విశ్వాసమని, వారిని కొలిస్తే ఆ భగవంతుని కొలిచి నట్లేనని నమ్ముతానని ప్రారంభోపన్యాసంలో తెలిపారు. ఆ నమ్మకంతోనే తనతండ్రి రాఘవాచార్యను స్మరించుకొంటూ వారిపేరిట స్మారక పండిత పురస్కారం డా. సముద్రాల వెంకట రంగరామానుజాచార్య స్వీకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాఘవాచార్య మనస్సు మేధస్సును కలిపి అడుగడుగునా తమనుపెంచినతీరే నేటి నా ఉన్నతస్థితికి కారణమని స్పష్టం చేశారు. అలాగే యువతకు స్ఫూర్తిని రేకెత్తించేందుకు స్ఫూర్తి పురస్కారం అందిస్తున్నట్లు విపులీకరించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో సాధవ సాహితి స్రవంతి, తిరుమల చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని డా. పెరుంబుదూరు శ్రీరంగాచార్యులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య పెన్నా మధుసూదన్ విశిష్ట అతిథులు తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి, డా.దోర్భల ప్రభాకర వర్మ, డా. సిహెచ్.లక్ష్మీనాధాచార్యులు, ఆచార్య పిల్లలమర్రిరాములు, నరేంద్రాచార్య సంస్థ అధ్యక్షుడు సాధన నరసింహాచార్య, కార్యదర్శి శంభునికుమార్ తదితరులతో కలిసి డా. సముద్రాల వెంకట రంగరామానుజాచార్యను ఘనంగా సత్కరించి కె.వి.రాఘ వాచార్య స్మారక పండిత పురస్కారం; వర్తమాన యువ ప్రవచనకర్త డా. గంగిశెట్టి లక్ష్మీనారాయణను ఘనంగా సన్మానించి డా. కె.వి. రమణాచార్య స్ఫూర్తి పురస్కారం 2025లను ప్రదానం చేసి శుభాభినందనలు తెలిపారు. ముందుగా సాధన నరసింహాచార్య స్వాగతోపన్యాసంలో గత 8 సంవత్సరాలుగా డా. కె.వి.రమణాచారి అందిస్తున్న ఈ పురస్కారాల గురించి విశదీకరించారు.

# ప్రధాన మంత్రి కృషి సంచాయి యోజనతో రైతుల ఆదాయం పెరుగుదల

## కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎంపిలు

**హైదరాబాద్,ఆగస్టు 21,ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన తెలంగాణలో అమలు చేస్తే వ్యవసాయ ఉత్పాదకత పెరగడం తోపాటు రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని తెలంగాణ ఎంపిలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, సురేష్ షెట్కర్, రఘురామిరెడ్డిలు అన్నారు. గురువారం కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎంలు కలిశారు పిఎంకె ఎస్‌వై ప్రాజెక్టులను సకాలంలో మంజూరు చేసి రాష్ట్ర ప్రయోజనాలకు దోహదపడాలని విజ్ఞప్తి చేశారు. స్థిరత్వంలేని రుతుపవనాల వల్ల పడే వర్షాలపై ఆధారపడటం క్రమంగా తగ్గుతుందని వారు మంత్రికి వివరించారు. దీనివల్ల శాస్త్రీయ నీటి పారుదల పద్ధతుల ద్వారా భూగర్భ జలాలను పరిరక్షి ంచుకోవచ్చని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలం గాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పిఎంకెఎస్‌వై ప్రాజెక్టులు మంజూరు చేయాలని మంత్రికి విన్నవించారు. పిఎంకెఎస్‌వై పాజెక్టుల ద్వారా ' హర్ ఖేత్ కో పానీ'ని

# మెగాస్టార్ చిరంజీవి 'విశ్వంభర' మెగా బ్లాస్ట్ గ్లింప్స్ రిలీజ్



సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల 'పరదా' అనే మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా టీజర్ ట్రైలర్ పాటలు మంచి బజ్ క్రియేట్ చేశాయి. ప్రిమియర్స్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. 'పరదా ఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**పరదా కథ విన్న తర్వాత మీ ఫస్ట్ రియాక్షన్ ఏమిటి?**

పరదా చాలా కొత్తకథ. ఇలాంటి కథలు తెలుగు సినిమాలోనేకాదు ఇండి యన్ సినిమాలోకూడా చాలా అరుదు. ఇలాంటి ఫ్రెష్ కాన్సెప్ట్ నా దగ్గరికి ఎప్పుడురాలేదు. డైరెక్టర్ ప్రవీణ్ నాకు కథ చెప్పినప్పుడు

## 'పరదా'లో ఛాలెంజింగ్ క్యారెక్టర్ చేశా

### -అనుపమ పరమేశ్వరన్

పరదాలోనే నా క్యారెక్టర్ ఎక్కువగా కనిపించింది. బాడీ లాంగ్వేజ్ డైలాగ్‌తో ఎలా నటించగలను అనేది ఒక ఛాలెంజ్‌గా తీసుకొని ఈ సినిమాని చేయడం జరిగింది. ఇందులో చాలా సీన్స్ నేను సైలెంట్‌గా ఉండొచ్చు. కానీ పరదా వెనుక నా క్యారెక్టర్ ఎమోషన్ ఉంటుంది. ఇప్పుడు ప్రీమియర్స్ చూసిన చాలా మంది ఆడియన్స్ నేను కేవలం కళ్లతోనే కాదు బాడీ లాంగ్వేజ్, వాయిస్‌తో కూడా యాక్ట్ చేయగలనని చెప్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. పరదా ప్రిమియర్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ కథ నాకు రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఒక యాక్టర్‌గా ఛాలెంజింగ్‌గా ఉండే రోల్ చేశాను.

**ఈ సినిమా ప్రమోషన్స్‌లో మీరు చాలా ఎమోషనల్ గా మాట్లాడారు.. కారణం?**

ఈ కథకి నేను చాలా కనెక్ట్ అయ్యాను. ఒక అమ్మాయి మాత్రమే దాన్ని అర్థం చేసుకోగలదు. చాలా హానెస్ట్‌గా తీసిన సినిమా ఇది. కచ్చితంగా మీరు క్యారెక్టర్స్‌తో రిలేట్‌అవుతారు. సినిమాఅంటే ఒకసెలబ్రేషన్. అలాంటి సినిమాలుతో పాటు ఇలాఒక్కసారి మనల్ని మనం ఆలోచింప జేసుకునే సినిమాలు కూడా రావాలి. నిజాయితీగా ఒక కథ చెప్పాము. ఆడియన్స్ యాక్సెప్ట్ చేస్తారనే నమ్మకం ఉంది.

**ఈ సినిమాలో మీరు చాలా ఎమోషనల్ గా కనెక్ట్ అయిన సీన్?**

రాజేంద్ర ప్రసాద్ గారితో ఒక సీన్ ఉంటుంది. ఆ సీన్‌కి నేను చాలా కనెక్ట్ అయ్యాను. ఇప్పటికి కూడా ఆ సమస్యకి నా దగ్గర ఆన్సర్ లేదు. ఆడియన్స్ చూసినప్పుడు అక్కడ చెప్పిన పక్షి కథ ఖచ్చితంగా మనల్ని ఆలోచనల్లోకి నెట్టేస్తుంది. ఆ సినిమా కథ మొత్తం ఆ సీన్‌లోనేఉంది. పరదా ఒక బోల్డ్ అటెంప్ట్. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఒక్క సెకండ్ ఆలోచించగలిగిన అది సక్సెస్‌గా భావిస్తాను.

**మీరు ఇండస్ట్రీకి వచ్చి పదేళ్లు అవుతుంది.. ఈ జర్నీ ఎలా అనిపిస్తుంది ?**

అదృష్టంగా భావిస్తున్నాను. మరో స్టేట్‌కి వెళ్లి ఇంత ఫేమస్ అవుతానని, ఇలాంటి ఒక లైఫ్ ఉంటుందని ఎప్పుడూ అనుకోలేదు. తెలుగు ఆడియన్స్ ఎంతగానో ఆదరించారు. తెలుగు ఆడియన్స్ ఇచ్చిన ప్రేమ వల్లే నేను తెలుగు నేర్చుకున్నాను. తెలుగు ప్రేక్షకులకు ఎప్పుడు కృతజ్ఞతతో ఉంటాను.



రేపు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విశ్వంభర టీమ్ అభిమానులకు స్పెషల్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సోషల్‌ఫాంటసీ స్పెక్టకిల్‌కు సంబంధించిన గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. వశిష్ట డైరెక్ట్ చేస్తున్న ఈ భారీ చిత్రాన్ని యువీ క్రియేషన్స్ పతాకంపై విక్రం, వంశీ, ప్రమోద్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈ గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలు క్రియేట్ చేస్తూ ఎపిక్ టోన్ సెట్ చేసింది. ఓ బాబు, పెద్దాయన మధ్య జరిగే సంభాషణతో గ్లింప్స్ మొదలౌతుంది. విశ్వంభరలో జరిగిన పరిణామాల గురించి ఆ పెద్దాయన చెబుతాడు. ఒకరికి వచ్చిన స్వార్థం కారణంగా జరిగిన యుద్ధం.. సమూహం ఎదురుచూసే రక్షకుడు ఎంట్రీ ఇవ్వడం హైలైట్‌గా నిలిచింది. చిరంజీవి మాస్ లుక్‌లో, రక్షకుడిగా ఇచ్చిన పవర్‌ఫుల్ ఎంట్రీ గూస్‌బంప్స్ తెప్పించింది. వశిష్ట విజన్‌తో క్రియేట్ చేసిన ఈ యూనివర్స్ అద్భుతమైన గ్రాండియర్‌తో అదిరిపోయింది ప్రొడక్షన్ డిజైనర్ ప్రకాశ్ విశ్వంభర యూనివర్స్‌ని అద్భుతంగా తీర్చిదిద్దగా, సినిమాటోగ్రాఫర్ చోటా కె.నాయుడు ఫ్రేమ్‌లతో మ్యాజిక్ క్రియేట్ చేశారు. ఎం.ఎం.కీరవాణి ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇంపాక్ట్ రెట్టింపు చేసింది. విజువల్స్, జునీశ్రీ హాలీవుడ్ రేంజ్‌లో ఉండగా, యూవీ క్రియేషన్స్ హై ప్రొడక్షన్ వాల్యూస్ ప్రతీ షాట్‌లో అద్భుతంగా కనిపించాయి. చిరంజీవి కెరీర్‌లో ఈ చిత్రం మరో మైలురాయి కాబోతుందని గ్లింప్స్ ప్రామిస్ చేస్తోంది. ఈ గ్లింప్స్ మెగాస్టార్ పర్ఫెక్ట్ బర్త్‌డే గిఫ్ట్ గా ఆకట్టుకుంది. ఈ సినిమాలో త్రిష హీరోయిన్‌గా నటిస్తుండగా, అశికా రంగనాథ్, కునాల్ కపూర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే ప్రకటించినట్లుగా విశ్వంభర 2026 సమ్మర్ బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది.

తారాగణం: మెగాస్టార్ చిరంజీవి, త్రిష కృష్ణన్, ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్, ప్రత్యేక పాటలో మోని రాయ్

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వశిష్ట, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, బ్యానర్: యువి క్రియేషన్స్, సంగీతం: ఎంఎం కీరవాణి, భీమ్స్ సిసిరోలియో, డిఒపి: చోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, పిఆర్ఒ: వంశీశేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో

## 'కన్యా కుమారి' ప్రీరిలీజ్ ట్రైలర్ లాంచ్

ప్రముఖ నటి మధు శాలిని ప్రెజెంటర్‌గా రూరల్ లవ్ స్టొరీ 'కన్యా కుమారి' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ అండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.



ట్రైలర్‌లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్న లగడ్డ మాట్లాడుతూ.. 'మధు ఎప్పటినుంచో నాకు తెలుసు. తను ఒక సినిమాని ప్రజెంట్ చేస్తుందంటే తప్పకుండా అందులో కంటెంట్ ఉంటుంది. ఈ సినిమా టీజర్ చూడగానే రైటింగ్ ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. టీజర్‌లో వైబ్ వుంది. శ్రీ చరణ్, గీత్ పెర్ఫార్మన్స్ చాలా ఆర్గానిక్ గా ఉంది. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది. ఆగస్టు 27న అందరూ థియేటర్స్‌కి వచ్చి సినిమాని ఎంకరేజ్ చేయాలి. టీమ్ అందరికీ కంగ్రాజులేషన్' అన్నారు. డైరెక్టర్ శశికుమార్ తిక్క మాట్లాడుతూ.. శాలినితో గూడచారి సినిమాకి వర్క్ చేసాం. నిజంగా తన ఒక ఫైటర్. ట్రైలర్ నాకు చాలా నచ్చింది. శ్రీచరణ్ చాలా అద్భుతంగా నటించాడు. గీత్ ఫైర్ బ్రాండ్ తన పాత్రలో అత్యద్భుతంగా పెర్ఫార్మన్స్ చేసింది. పర్ఫెక్ట్ మీటర్లు పెర్ఫార్మన్స్ ఉంది. ట్రైలర్ చూడగానే ఈ సినిమా ఖచ్చితంగా మంచి విజయం సాధిస్తుందనిపిచింది. టీమ్ అందరు కూడా అద్భుతంగా వర్క్ చేశారు ఆగస్టు 27న థియేటర్స్‌లో కలుద్దాం' అన్నారు. మూవీ ప్రజెంటర్ మధుశాలిని మాట్లాడుతూ.. 'సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్ గీత్ వాళ్లిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు యాక్ట్ చేశారు. ఈ సినిమాకి సపోర్ట్ చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. బన్నీ వాసు గారు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. ఆగస్టు 27న ఈ సినిమా రిలీజ్ కాబోతోంది. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్‌లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను' అన్నారు. హీరోయిన్ గీత్ సైని మాట్లాడుతూ.. ' డైరెక్టర్ సుజన్ గారు ఈ సినిమా కోసం అహర్నిశలు కష్టపడ్డారు. ఇన్ని సవాళ్లు ఎదుర్కొని ఇంత అద్భుతమైన సినిమా తీశారు. తప్పకుండా ఆగస్టు 27న ఈ సినిమా థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను' అన్నారు.

డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ.. సినిమా నిర్మించడం కూడా ఒక గుడి కట్టడం లాంటిదే. కన్యాకుమారిని అలానే నిర్మించాను. ప్రేక్షకులు సినిమా చూసి గొప్ప ఆనందాన్ని పొందాలని మంచి ఉద్దేశంతో ఈ సినిమా చేశాను. అందుకే ఈ సినిమాకి ఆర్గానిక్ ప్రేమ కథ ని పెట్టాను. ఇందులో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమా చూసి మీకు నచ్చితే ఆ క్రెడిట్ బన్నీ వాసు గారికి దక్కుతుంది. ఆగస్టు 27న సినిమా చూడాలనుకుంటే మా కన్యాకుమారి కూడా ఉందని కన్సిడర్ చేయండి' అన్నారు.

శ్రీ చరణ్ మాట్లాడుతూ...'ఇది నాకు డ్రీమ్ కం ట్రూ మూమెంట్. నన్ను ఈ క్యారెక్టర్‌లో బిలీవ్ చేసి అవకాశం ఇచ్చిన డైరెక్టర్ గారికి థాంక్యూ సోమచ్. ఈ సినిమా కోసం చాలా గ్రౌండ్ వర్క్ చేశాను. ఈ సినిమా కథ కథనాలు క్యారెక్టర్స్ అన్నీ చాలా బాగుంటాయి. సినిమా చాలా బ్యూటిఫుల్‌గా నేచురల్ గా ఉంటుంది. ఆగస్ట్ 27న తప్పకుండా అందరూ థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను అన్నారు.



కీర్తి సురేష్

## టిడిఆర్ సినిమాస్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నంబర్.1 ప్రారంభం



టిడిఆర్ సినిమాస్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్.1 గా కుంచం శంకర్ దర్శకత్వంలో తలారి దినకరణ్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు గురు వారంనాడు ఘనంగా జరిగాయి. ముహు ర్తపు సన్నివేశానికి రామ్ అబ్బరాజు క్లాప్ నివ్వగా, ప్రశాంత్ కుమార్ దిమ్మెల కెమెరా స్విచాన్ చేసి గౌరవ దర్శకత్వం వహించారు. రామ్ అబ్బరాజు, ప్రశాంత్ దిమ్మెల, అడి దాల విజయ్‌పాల్ రెడ్డి స్క్రిప్ట్ అందించారు. పవన్ కేసరి, కావ్యాకళ్యాణ్ రామ్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతాన్ని అందించ నుండగా.. కెమెరామెన్‌గా సాయి పనిచేయనున్నారు. ఇక ఈమూవీ ప్రారంభోత్సవం సందర్భంగా హీరో పవన్ కేసరి మాట్లాడుతూ 'నా బాల్య స్నేహితుడు సన్నీ స్థాపించిన ఈ బ్యానర్ మీద సినిమాను చేస్తుండటం ఆనందంగా ఉంది. కావ్య ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్నారు. విజయ్ అన్న మంచి సంగీతాన్ని ఇవ్వబోతోన్నారు. డిఒపి సాయితో మంచి బాండింగ్ ఏర్పడింది. హీరోయిన్ కావ్యాకళ్యాణ్‌రామ్ మాట్లాడుతూ 'టిడిఆర్ సినిమాస్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్.1 చిత్రంలో నేను హీరోయిన్‌గా నటిస్తున్నాను. దర్శక, నిర్మాతలు ఎంతో ప్యాషన్‌తో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. మా టీంలో ఇప్పటికే విజయ్ గారు మంచి ట్యూన్స్ ఇచ్చారు. ఓ మంచి చిత్రాన్ని ఆడియెన్స్ ముందుకు తీసుకు వస్తున్నామ'ని అన్నారు. తలారి హేమావతి రెడ్డి మాట్లాడుతూ 'పవన్, కావ్యతో పని చేస్తుండటం ఆనందంగా ఉంది. శంకర్ గారు ఓ మంచి కథతో రాబోతోన్నారు. టీంకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు. డైరెక్టర్ కుంచం శంకర్ మాట్లాడుతూ 'మా చిత్ర ప్రారంభోత్సవానికి వచ్చిన మీడియాకు థాంక్స్. నాకు సహకరించి ఇక్కడకు వచ్చిన మామూవీ టీంకు థాంక్స్' అని అన్నారు. విజయ్ బుల్గానిన్ మాట్లాడుతూ 'మా మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నేను ఇంత వరకు కొత్త దర్శకులతోనే పనిచేశాను. శంకర్‌గారు మంచి కథను రాసుకు న్నారు. పవన్ పెద్ద హీరో అవుతాడని అనిపిస్తోంది. కావ్య గారు ఈ మూవీకి పెద్ద ఎస్సెట్ అవుతారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మిగిలిన వివరాలను త్వరలోనే ప్రకటించనున్నారు.

## వైభవంగా 'ఆత్మ కథ' చిత్రం ప్రారంభం

వారాహి ఎంటర్టైన్మెంట్ ప్రైవేటు లిమిటెడ్ బ్యానర్‌పై శ్రీనివాస్ గుండ్రెడ్డి రచన దర్శకత్వంలో ప్రముఖ నటుడు జెమిని సురేష్ ముఖ్యపాత్రలో అఖిల నాయర్ తో జంటగా సమ్మట గాంధీ, బలగం విజయలక్ష్మి, చింటూధనరాజ్, తాగుబోతు రమేష్, మహేష్ విట్టా, నూకరాజు, గుర్రపు విజయ్ కుమార్, సుదర్శన్ రెడ్డి, బాబా శంకర్ తదితరులు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎంవి గోపి డిఓపిగా చేయగా రాఘవేంద్ర రెడ్డి ఎడిటింగ్ చేస్తున్నారు. సోమేశ్వరరావు నిర్మాతగా రానున్న ఈ చిత్రానికి అర్థం వారాహి శ్రేయాస్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్ర కథను నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్, అలాగే జెమిని కిరణ్ గారి చేతుల మీదగా



అందుకోగా తొలిగా కెమెరా స్విచ్ ఆన్ చేశారు. జెమిని సురేష్ తల్లి జెమిని సుబ్బలక్ష్మి గారు ఈ చిత్రానికి తొలి క్లాప్ కొట్టి చిత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెమిని సురేష్ మాట్లాడుతూ... "నేను మీ జెమిని సురేష్. ఇది నా తొలి చిత్రం. నా 18 సంవత్సరాల కల నేడు నెరవేరబోతుంది. ఒక మంచి కథతో ప్రేక్షకులు ముందుకు రావాలి అని అనుకున్నాను. ఒకమంచికథతో నాకు శ్రీనివాస్ 'ఆత్మకథ' చిత్రంతో అవకాశంఇచ్చారు. నా ఈ చిత్ర పూజ కార్యక్రమానికి నాకు దేవుడు ఇలాంటి వ్యక్తి జెమిని కిరణ్‌గారు వచ్చి ఆశీర్వదించినందుకు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నాను. అలాగే నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్ గారు పాల్గొ నడం సంతోషకరం. అలాగే దండు శ్రీనివాస్ రాజు గారికి నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. నా తొలి చిత్రానికి మా అమ్మ చేతిలో మీదగా క్లాప్ కొట్టడం అనేది మరింత సంతోషకరం. అలాగే సమ్మట గాంధీగారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే ఈచిత్రంలో నటిం చిన నటీనటులకు, సాంకేతిక బృందానికి నాప్రత్యేక ధన్యవా దాలు తెలియజేసుకుంటున్నాను. మీడియా నుండి వచ్చిన తొలి హీరో నేనే కాబట్టి మీడియా వారుఉంటే నాకు కచ్చితంగా సపోర్ట్ చేస్తారని నమ్ముతున్నాను. ప్రేక్షకులు నన్ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను' అన్నారు. నటి అఖిల మాట్లా డుతూ... "మా చిత్ర బృందానికి అందరికీ ఆల్ ద బెస్ట్ చేసుకుంటున్నాను. నాకు అవకాశం ఇచ్చిన డైరెక్టర్ గారికి, ప్రొడ్యూసర్ గారికి, జెమిని సురేష్ గారికి ప్రత్యేకధన్యవాదాలు. అందరూ మా చిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

సీనియర్ నటుడు సమ్మెట గాంధీ మాట్లా డుతూ... 'ఆత్మకథ అనే చిత్రంలో నటించే అవకాశం నాకు జెమిని సురేష్ ద్వారా వచ్చింది. ఈ చిత్ర దర్శకులు శ్రీనివాస్ గారికి నిర్మాతలకు అలాగే ఇతర నటీనటు లకు, సాంకేతిక బృందం వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ చిత్రంలో నా పాత్ర ఎంతో కీలకం. ఇటీవల కాలంలో ఇటు వంటి చిత్రం రాలేదు. మరొకసారి అందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుం టున్నానుచి" అన్నారు. దర్శకుడు శ్రీనివాస్ గుండ్రెడ్డి మాట్లా డుతూ... "నేను ఇప్పటికే ఒక హిందీ సినిమాకు, నాలుగు కన్నడ చిత్రాలకి అలాగే ఒక తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించాను. కథని హీరోగా అనుకుని ఆత్మకథ అనే చిత్రాన్ని రచించాను. ఈ చిత్రంలో జెమిని సురేష్ గారు, సమ్మటి గాంధీ గారు రెండు స్తంభాలు వంటి వారు. నన్ను నమ్మి ముందుకువచ్చిన ప్రొడ్యూసర్‌గారికి నా ధన్యవా దాలు అనుకుంటున్నాను. అలాగే శ్రేయాస్‌ను అతి చిన్న వయసులోనే సంగీత దర్శకునిగా తీసుకోవ డానికి కారణం అతని టాలెంట్. ఈ చిత్రాన్ని అందరూ కలిసి ముందుకు తీసుకు వెళ్లాల్సిందిగా కోరుకుం టున్నాను" అన్నారు.

## 'అర్జున్ చక్రవర్తి' ట్రైలర్ లాంచ్



విజయ రామరాజు టైటిల్ రోల్ పోషించిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాని నిర్మాత శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. ఇటివలే రీలీజైన టీజర్, సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. ఆద్యంతం ఆకట్టుకున్న ట్రైలర్ సినిమాపై అంచనాలని పెంచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ విక్రాంత్ రుద్ర మాట్లాడుతూ.. 'అర్జున్ చక్రవర్తి' కేవలం సినిమా మాత్రమే కాదు నా తొమ్మిది సంవత్సరాల కల. మా టీమ్ అంతా ఆరేళ్ల పాటు హార్డ్ వర్క్ చేశారు. మా నిర్మాత ఇచ్చిన సపోర్ట్‌ని మర్చిపోలేను. హీరో విజయ్ ఈ సినిమా కోసం ప్రాణం పెట్టి పనిచేసాడు. చాలా రిస్కులు తీసుకు న్నాడు. అర్జున్ చక్రవర్తిగా కనిపించడానికి 100శాతం ఎఫర్ట్ పెట్టాడు. మైనస్ డిగ్రీల్లో షర్టు లేకుండా నటించాడు. ఇందులో హీరో క్యారెక్టర్‌తో పాటు దయా క్యారెక్టర్‌కూడా ఫిజికల్‌గా ట్రాన్స్ఫర్మేషన్ వుంది. డిఒపి జగదీష్ అద్భుతమైన విజు వల్స్ అందించారు. సిజ దేవిక పాత్రలో ఒదిగిపోయింది. అజయ్ మాకు ఎంతగానో సపోర్ట్ చేశారు. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుందని నమ్మకం ఉంది అన్నారు. హీరో విజయరామరాజు మాట్లాడుతూ... మా ట్రైలర్‌ని లాంచ్ చేసిన మీడియా మిత్రులకు ధన్యవాదాలు. ఇప్పుడు వరకు మేము రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మా నిర్మాత మమ్మల్ని ఎంతగానో బిలివ్ చేశారు. ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా సినిమా తీశారు. సినిమా కూడా చాలా మంచి సక్సెస్ వస్తుందని ఆశిస్తున్నాం. సిక్స్ ప్యాక్‌లో షూట్ చేసినప్పుడు రెండు రోజులు పాటు ఏమీ తినలేదు. ఈ సినిమానే మమ్మల్ని ముందుకు తీసుకెళ్లింది. నా కెరియర్‌లో బెస్ట్ మూవీ చేశానని ఫీల్ అవుతు న్నాను. 29న ఆడియన్స్ అదే ఫీల్ అవుతారు. అజయ్ గారు ఇందులో చాలా మంచి పాత్ర చేశారు. హీరోయిన్ సిజకి తెలుగులో చాలా మంచి అవకాశాలు వస్తాయి. అందరూ కూడా మమ్మల్ని సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు. హీరోయిన్ సిజ రోజ్ మాట్లాడుతూ.. మాకు ఇది చాలా ఎమోషనల్ మూమెంట్. ఈ సినిమా కోసం చాలా ఏళ్లు కష్టపడ్డాం. ఈ సినిమాల్లో భాగం కావడం చాలా ఆనందంగా ఉంది. ఇంత అద్భుతమైన సినిమాలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇది నా ఫస్ట్ తెలుగు మూవీ. మీరు సాంగ్స్‌కి ఇచ్చిన రెస్పాన్స్ నాకు ఎంతో ఆనందం ఇచ్చింది. ఇది వెరీ బ్యూటిఫుల్ సినిమా. తప్పకుండా మీ అంద రికీ నచ్చుతుంది అన్నారు.. ఆగస్టు 29 థియేటర్స్ లో కలుద్దాం అన్నారు. నిర్మాత శ్రీని గుబ్బల మాట్లాడుతూ.. 'గత నెల రోజులుగా మీడియా మా సినిమాకు చాలా సపోర్ట్ చేసింది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది అన్నారు.

క్వీన్ అనుష్క శెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి అద్భుతమైన ట్రైలర్ రిలీజ్ తర్వాత అంచనాలు నెక్స్ట్ లెవల్‌కి చేరుకున్నాయి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. యువి క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించారు.


మేకర్స్ ఇప్పుడు సినిమా సెకండ్ సింగిల్ దస్సోరాను రిలీజ్ చేశారు. సాగర్ నాగవెల్లి కంపోజ్ చేసిన ఈ సాంగ్ స్టార్ట్ అవగానే ఎనర్జీ, కల్చర్, వైబ్రెన్స్‌తో ఫుల్‌గా మూడ్ బూస్ట్ చేస్తుంది. ఘాటీల జీవన శైలిని, వారి కల్చర్‌ని ట్యూన్ అద్భుతంగా క్యాచ్ చేసింది.

ఇఎస్ మూర్తి రాసిన లిరిక్స్ ఘాటీల లైఫ్, వాళ్ల స్ట్రగుల్స్, పట్టుదలని రిఫ్లెక్ట్ చేశాయి. గీతా మాధురి, సాకేత్, శృతి రంజనీ పాడిన పవర్‌ఫుల్ వోకల్స్ ఈ పాటకి మరింత ఫీల్‌ని యాడ్ చేశాయి

విజువల్స్‌లో అనుష్క శెట్టి, విక్రం ప్రభు, ఇంకో ఘాటీల టీమ్ గంజా సీక్రెట్‌గా ట్రాన్స్‌పోర్ట్ చేస్తూ, పోలీసుల్ని తప్పించుకుంటున్న సీన్స్ చూపించారు. ఇది సినిమా నేరేటివ్ ఎంత హైస్టేక్స్‌లో ఉంటుందో ప్రజెంట్ చేసింది. బిగ్ స్క్రీన్ మీద ఈ సాంగ్ ఇంకా బలంగా ఇంపాక్ట్ చేయబోతుంది.

టెక్నికల్‌గా కూడా సినిమా టాప్‌నాచ్‌గా ఉంది. మనోజ్ రెడ్డి కటాసాని సినిమాటోగ్రఫీ, సీనియర్ ఆర్ట్ డైరెక్టర్ తోటతరణి అద్భుతమైన సెట్‌లు డిజైన్ చేశారు. సాయి మాధవ్ బుర్ర డైలాగ్స్ రాశారు. చాణక్య రెడ్డి తూర్పు, వెంకట్ ఎన్. స్వామి

## 'ఘాటి' సెకండ్ సింగిల్ దస్సోరా రిలీజ్



ఎడిటింగ్ చేశారు. యాక్షన్ సీక్వెన్స్‌లు రామ్ కృష్ణన్ మాస్టర్ కంపోజ్ చేశారు.

సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కోసం సిద్ధమవుతోన్న ఘాటి, తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో పాన్ ఇండియా రిలీజ్ కానుంది. ఇప్పటికే భారీ అంచనాలు వున్న ఈ చిత్రం ఈ ఏడాది మోస్ట్ ఎవైటెడ్ రిలీజ్ లో ఒకటిగా నిలబడబోతోంది. తారాగణం: అనుష్క శెట్టి, విక్రమ్ ప్రభు, చైతన్య రావు, రవీంద్రన్ విజయ్, జగపతి బాబు

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, నిర్మాతలు: రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి, ప్రెజెంట్స్: గీజు క్రియేషన్, బ్యానర్: ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: మనోజ్ రెడ్డి కాటసాని, ఆర్ట్ డైరెక్టర్: తోట తరణి, సంగీతం: నాగవెల్లి విద్యా సాగర్, డైలాగ్స్: సాయి మాధవ్ బుర్రా, కథ: చింతకింది శ్రీనివాసరావు
ఎడిటర్: చాణక్య రెడ్డి తూరుపు, వెంకట్ ఎన్ స్వామి
యాక్షన్ కొరియోగ్రఫీ: రామ్ కృష్ణ

# ఈ తరమైనా మారాలని..



**పీరియడ్... ఈ మాట బయటికి వచ్చిందో లేదో పక్కవారి నోట్లోంచి 'ష్... మెల్లగా' అన్న సూచన వచ్చేస్తుంది. ఆ సమయంలో వచ్చే ఇబ్బందిని చెప్పాలన్నా ఎవరైనా ఉన్నారేమోనని చుట్టూ పరిశీలించు కోవడం. ఈ ఇబ్బందులన్నీ తట్టుకోలేకే ఎంతోమంది అమ్మాయిలు ఇప్పటికీ చదువు మానేస్తున్నారు. ఆ పరిస్థితిని మార్చాలనుకున్నారు ప్రీతి శర్మ. అందుకే నెలసరిపై అవగాహన కల్పిస్తున్నారామె.**

ఉత్తరప్రదేశ్‌లోని గోకుల్... ప్రీతి శర్మది. స్కూల్లో మాములుగానే అమ్మాయిలు తక్కువ. ఇక నెలసరి మొదలైందంటే పూర్తిగా చదువు మానేసేవారు. కొందరైతే సరైన సౌకర్యాలు లేవని ఆ సమయంలో స్కూలుకే వచ్చేవారు కాదు. తన పరిస్థితి అంతే. అయితే ఇదంతా కొన్నేళ్ల క్రితం! కానీ ఇప్పటికీ... దాదాపు రెండు దశాబ్దాల తరవాత... తన కూతుళ్ల సమయంలోనూ ఎన్నో ఇబ్బందులు. చదివే స్కూళ్లు మంచివే. సేవలపరంగా ఎలాంటి డోకా లేదు. కానీ పీరియడ్ సమయంలో ఇబ్బందులను బయటికి చెప్పే వీలే లేదు. నవ్వుతారేమో, హేళన చేస్తారేమోనన్న భయం. తన పరిస్థితి ఈ తరాలకు రాకూడదనుకున్నారు ప్రీతి. నెలసరి కారణంగా ఎవరూ చదువుకి దూరం కాకూడదని అనుకున్నారు. 2018లో రాజస్థాన్‌లో 'ప్రజు ఫౌండేషన్' ప్రారంభించారు. దానిద్వారా స్కూలు విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఓ నివేదిక ప్రకారం కేవలం 2019లో 2.3 కోట్లమంది అమ్మాయిలు నెలసరి ప్రారంభమయ్యాక చదువులు మానేశారు. ఇప్పటికీ శానిటరీ ప్యాడ్ కొనుక్కోలేని వారు ఉన్నారంటే నమ్ముతారా? అందుకే మొదట శానిటరీ, శుభ్రత కిట్లను అందించడంపైనే దృష్టిపెట్టా. కానీ అదొక్కటే చాలదనిపించి 'కిశోరి' పేరుతో నెలసరి శుభ్రత, ఆరోగ్యాలపై అవగాహన కలిగించడం ప్రారంభించా. ఉపాధ్యాయులు, పిల్లలనూ పూర్తిగా చేశా. అప్పుడే వారికి అమ్మాయిల ఇబ్బందులు అర్ధమవుతాయి. అమ్మాయిలూ ధైర్యంగా సమస్యని అందరి ముందు మాట్లాడతారు. నెలసరి సిగ్గుపడాల్సిన, అసహ్యించుకునే విషయం కాదనీ తెలిసొస్తుంది. అయితే ఒక్కసారి ఉత్పత్తులు ఇవ్వడం సాధ్యం కాదు, అవగాహన కార్యక్రమం నిర్వహించే మార్పు కాదు. అందుకే ప్రభుత్వ స్కీముల సాయం తీసుకుంటున్నా అనే ప్రీతి 'అక్షర్ కక్ష్', షేరింగ్ కేరింగ్, 'ఫన్జార్ట్' వంటి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆర్థికంగా వెనకబడిన మహిళలకీ వర్క్‌షాప్‌లు ఉన్నారు. వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ఉపాధి శిక్షణ ఇస్తున్నారు. మురికివాడల పిల్లలను బడిబాట పట్టిస్తున్నారు. ఈ అవార్డులే కాదు, ఆ రాష్ట్ర ప్రభుత్వం నుంచి కితాబులూ అందుకున్నారు ప్రీతి. ఆమె ప్రయత్నాన్ని అభినందించాల్సిందే కదూ!



**ప్రపంచంలోనే అతి పొడవైన నదుల్లో ఒకటి బ్రహ్మపుత్ర. అత్యంత ప్రమాదకరమైనది కూడా. అలాంటి నదిలో 28 రోజుల సాహసానికి సిద్ధమైంది మన ఆర్మీ! విజయవంతంగా పూర్తి చేసి శభాష్ అనిపించుకుంది. ఆ బృందంలో ఏకైక మహిళగా చరిత్ర సృష్టించారు మేజర్ కవితా వాసుపల్లి, ఈ తెలుగింటి ఆడపడుచు గురించి తెలుసుకుందాం..**

# నోరు తెరిస్తే చనిపోయేదాన్నే!

శ్రీకాకుళం ఏర్పాటు మెట్టూరు కవిత. నాన్న వాసుపల్లి రామారావు రైల్వేలో క్లార్క్, అమ్మ రమ్య. వైజాగ్‌లో స్కూలింగ్, శ్రీకాకుళం ప్రభుత్వ వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ చేశారు. ఆర్థిక కారణాల రీత్యా పిజి పూర్తిచేయలేని పరిస్థితి తప్పక ఉద్యోగం సంపాదించాలి. ఏం చేద్దామనుకుంటున్నప్పుడు ఆర్మీ గురించి తెలిసింది. వైద్యులూ ఆర్మీ యూనిఫాం ధరించొచ్చని అప్పటివరకూ ఆమెకు తెలియదు. తెలిశాక చేరాలనుకున్నారు. ఇక్కడ పోటీ తక్కువేమీ కాదు. 550 సీట్లలో 50 మాత్రమే అమ్మాయిలకు ఉండేవి. చాలా కష్టపడి సాధించారు. కవితకు సాహస క్రీడలంటే ఆసక్తి, వైద్యవిద్య చదువుతున్నప్పుడే ట్రెక్కింగ్ చేసేవారు. మౌంటెనీరింగ్‌కి ప్రత్యేకంగా స్త్రీ కోర్సులుంటాయని తెలిసి... ఆర్మీలో చేరాక సెలవుపెట్టి మరీ పూర్తిచేశారు. దీనితో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అడ్వెంచర్ స్పోర్ట్స్ (ఎన్ఐఎంఏఎస్)లో మెడికల్ ఆఫీసర్‌గా పోస్టింగ్ దక్కింది. ఏడాదిలో అయిదుసార్లు 1800 అడుగులు ఎత్తు వరకూ ఎత్తు వరకూ ఎక్కేవారు. అదీ 15 కేజీల బరువుతో! నెట్‌వర్క్ కూడా ఉండదు. ఆమె పట్టుదల చూసి సంస్థ డైరెక్టర్.. రాఫ్టింగ్ కోర్సు చేయమన్నారు.

**ఇది రెండోది!....** ఆమె తొలి ఎక్స్ పెడిషన్ అరుణాచల్ ప్రదేశ్‌లోని గోరిచెన్. రెండో అవకాశం... బ్రహ్మపుత్ర నదిలో ఈ సాహసం. ఇండో టిబెటన్ బోర్డరు నుంచి ఇండో బంగ్లాదేశ్ బోర్డరు వరకు సాగింది. పన్నెండుమంది బృందంలో కవిత ఒక్కరే అమ్మాయి. రోజూ ఎంత దూరం వెళ్లాలి. ఎక్కడ బస చేయాలన్న గ్రౌండ్ వర్క్ అంతా ఈమే చేశారు. 28 రోజుల్లో 1040 కి.మీ. ప్రయాణించారు. తెల్లవారుజామున అల్పాహారం చేసి రాఫ్ట్‌లోకి వెళ్తే ఏ సాయంత్రమో ఆపేవాళ్లం భోజనమూ నీళ్లల్లోనే అత్యంత ప్రమాదకరమైన సాహసమనే చెప్పాలి. నీటి లోతు ఎక్కువ. 11 అడుగులు ఎత్తువరకూ ఎగిసిపడే అలలు. గ్లేసియర్‌కి దగ్గరగా ఉంటుంది కదా! క్షణ! క్షణం వాతావరణం మారిపోతుంది. తొలివారం ఊపిరి బిగపట్టి మరీ కొనసాగాం. నిజానికి తొలిరోజే ప్రమాదానికి కారణం. రాఫ్ట్‌లోంచి అందరం నీళ్లల్లో పడ్డాం. నేనైతే నీటి సుడిగుండంలో చిక్కుకున్నా. కొన్ని క్షణాలేం అర్థం కాలేదు. అర్థమయ్యాక నాకు నేనే 'ఏదేమైనా నోరు తెరవకు. లేదంటే చావు ఖాయం. కాస్త ఓపికపట్టు' అంటూ ధైర్యం చెప్పుకొన్నా. దాన్నుంచి బయటపడేసరికి పెద్ద అల. దాన్నీ తప్పించుకుని, ఈదుకుంటూ రాఫ్ట్ను చేరుకున్నా, మరోసారి లైఫ్ గార్డు కాపాడారు అనే కవితకి ఇలాంటి అనుభవాలు చాలానే ఎదురయ్యాయి. నాలుగుసార్లు రాఫ్ట్ నుంచి పడిపోయినా ధైర్యంగా ముందుకే సాగారు. ఒకరోజులో 70 కి.మీ., ఏకదాటిగా 12గం. రాఫ్టింగ్ చేసిన సందర్భాలు ఉన్నాయి.



**ఒకే జీవితం ...** రాఫ్టింగ్ వంటి సాహసక్రీడల్లో ఆర్మీ శిక్షణ తీసుకోవడం తప్పనిసరి. ఇక మనదేశంలో అడ్వెంచర్ టూరిజానికి ఆదరణ పెరుగుతోంది. బ్రహ్మపుత్ర రాఫ్టింగ్ లేదా కయాకింగ్‌కి ఉత్తమ ప్రదేశం. పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దితే స్థానికంగా ఉపాధి పెంచడం కాదు, సంస్కృతినీ బతికించగలమన్న ఉద్దేశంతో ఈ ప్రయోగం చేశారు. అందరి మన్ననలూ అందుకున్నారు. 'బ్రహ్మపుత్ర ఎక్స్ పెడిషన్ చేసిన తొలి మహిళగా నిలవడం ఆనందంగా ఉంది. ఏదైనా చేస్తానన్నప్పుడు అమ్మాయిలకు 'వద్దు, నీవల్ల కాదు, చేయలేవు' అన్నమాటలే వినిపిస్తున్నాయి. మా ఇంట్లో తొలి గ్రాడ్యుయేట్, ఆర్మీ వ్యక్తిని. సాహస క్రీడల్లోకి అడుగు పెట్టిందీ నేనే! విశిష్ట సేవా మెడల్‌నీ అందుకున్నా. నిజానికి ఆర్మీలోకి వెళ్తానన్నప్పుడు, ఎన్ఐఎంఏఎస్‌లో చేరతానన్నప్పుడూ అంతా వద్దన్నవారే. పట్టుదలగా సాగ. ఒక్క జీవితం... ఎదుటివారి అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవచ్చు. కానీ బతకాల్సింది మాత్రం మనమే. అందుకే నచ్చింది ప్రయత్నించాలి, చేయాలి. త్వరలో పీజీలో చేరతా. మౌంట్ గోరిచెన్ మాత్రమే ఎక్కా. మిగతావీ ఎక్కాలి' అంటారు మేజర్ కవిత.

# ఫోన్‌తో గొడవలా..



ప్రస్తుతం **ఫోన్ అందరి జీవితంలో** భాగమైపోయింది. దీని మాయలో పడి చుట్టూ ఉన్నవాళ్లని పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా భార్యాభర్తల మధ్య గొడవలకు కారణం మొబైలే అంటున్నారు నిపుణులు. అవేంటో చూసేద్దాం..

వివాహబంధాలు బలహీన పడడానికి సోషల్ మీడియా, సాంకేతికత చాలా వరకూ కారణం అవుతున్నాయి. రోజులో సగంపైనే ఫోన్‌లో వీడియోలు చూడటం, చిన్న విషయాలకు మెసేజ్, మెయిల్ రూపంలో సమాధానం ఇచ్చుకోవడం వల్ల ఇద్దరిమధ్యా కమ్యూనికేషన్ తగ్గుతుంది. తిరిగి అడిగినదానికి అనాసక్తిగా సమాధానాలు చెబితే కోపాలు తలెత్తుతాయి. భాగస్వామితో సంభాషించేటప్పుడు ఫోన్‌ను దూరంగా ఉంచండి. ఇది ఇద్దరిలో సఖ్యతను పెంచుతుంది.

◆. సోషల్ మీడియాలో ఇతరులతో పరిచయాలు పెంచుకుంటే అది భాగస్వామిలో అసూయకీ, అపనమ్మకానికీ దారితీస్తుంది. ఫలితంగా సంబంధాలూ దెబ్బతింటాయి. కాబట్టి ఇద్దరి మధ్య అపార్థాలు రావద్దు అంటే మీ పరిచయాలు గురించి మీ భాగస్వామితో చెప్పండి. దాంతో మీ దాంపత్యం దృఢంగా మారుతుంది.

◆. వారాంతంలో కుటుంబంతో సమయం గడపకుండా ఫోన్ చూస్తుండడం వల్ల ఇద్దరి మధ్య ప్రేమ తగ్గుతూ పోతుంది. సెలవురోజు అయినా కాస్త భాగస్వామితో బయటకు వెళ్లడం కలిసి భోజనం చేయడం వంటివి మీ బంధాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.



# ఈ నీళ్లతో ఊబకాయం రాదు..

గత వారం స్ట్రాబెర్రీ ఇన్‌ఫ్యూజ్‌డ్ వాటర్ తాగితే ఎన్ని లాభాలో తెలుసుకున్నాం కదా! యాపిల్ నీళ్లు కూడా చాలా మంచిది. దిన్నెల చేయాలంటే యాపిల్‌ను సన్నగా స్లైసులుగా కట్ చేసి ఒక పాత్రలో వేయాలి. అందులో దాల్చినచెక్క ముక్కలు రెండు జతచేయాలి. నిండా నీళ్లు పోసి రెండు మూడు గంటలు నానబెట్టి.. యాపిల్, దాల్చినచెక్క తీస్తే సరిపోతుంది. యాపిల్ రుచి, వాసనలతో ఈ నీరెంతో రుచిగా ఉండి ఇష్టంగా తాగాలనిపిస్తుంది. శరీరం డీహైడ్రేట్ అవదు. ✦ శక్తి పెరుగుతుంది. నీరసం, నిస్సత్తువ ఉండవు. ✦ యాపిల్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్, సి-విటమిన్ చర్మానికి రక్షణ ఇస్తాయి. ముఖానికి నునుపుదనం, మెరుపు వస్తాయి. ✦. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ ప్రక్రియ సజావుగా ఉంటుంది. వాపు, దద్దుర్లు లాంటి ఇబ్బందులు తలెత్తవు. కొవ్వు పేరుకోదు, ఊబకాయం రాదు. కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. గుండె జబ్బులకు చెక్ పెట్టినట్టవుతుంది. నెలసరిలో వచ్చే కడుపు నొప్పి వంటి ఇబ్బందుల నుంచి ఉపశమనం కలుగుతుంది.

# చిన్న చిట్కాతో.. పెద్ద మార్పు!

వంటచేసే క్రమంలో వెలువడే కొన్ని వాయువులు పర్యావరణాన్ని కలుషితం చేయడంతో పాటు మన ఆరోగ్యానికీ ముప్పు తెచ్చిపెడతాయి. ఇలా జరగకుండా ఉండాలంటే వంట చేసే క్రమంలో చిన్న చిన్న జాగ్రత్తలు, చిట్కాలు పాటించడం మంచిదంటున్నారు నిపుణులు.

✦ వంట చేసే క్రమంలో కొంతమంది పాత్రలపై మూత పెట్టరు. మరికొందమంది సగం వరకే పెట్టి వదిలేస్తారు. మూత పెట్టకుండా వండుకోవడం వల్ల 20 శాతం అదనంగా ఇంధనం వాడాల్సి వస్తుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి కాబట్టి ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవడం మంచిది.

✦ ఆహారాన్ని మాటిమాటికీ వేడి చేయడం ఆరోగ్యకరం కాదు. పైగా దీని వల్ల కూడా గ్యాస్ వృథా అవుతుంది. తద్వారా పర్యావరణానికీ నష్టమే.

✦ ఓపిక లేకో, సమయం సరిపోకో.. కొంతమంది కాయ గూరలను పెద్ద పెద్ద ముక్కలుగా తరుగుతారు. పెద్ద అయితే ముక్కలు ఉడకడానికి ఎక్కువ సమయం పడుతుంది.. గ్యాస్ కూడా వృథా! అదే చిన్న ముక్కలుగా కట్ చేస్తే.. త్వరగా ఊడికి పోతాయి.. కాలుష్యమూ తగ్గుతుంది.. అంతేకాదు.. కూర రుచి గానూ ఉంటుంది. కిచెన్‌లో పోగయ్యే తడి చెత్త కూడా వాతావరణం కాలుష్య కారకమే! అయితే ఈ వృథాతో పాటు కుళ్లిపోయిన కాయగూరలు/పండ్లు, వాడిన కాఫీ/టీ పొడి పిప్పి, కోడిగుడ్డు పెంకులు, టీబ్యాగ్స్.. వంటివన్నీ కలిపి కంపోస్ట్ ఎరువుగా మార్చితే.. ఇటు దీన్ని ఇంట్లో పెంచుకునే మొక్కలకు ఎరువుగానూ ఉపయోగపడుతుంది.



ఎవరి కిచెన్‌లో చూసినా ప్లాస్టిక్ డబ్బాలు, ప్లాస్టిక్ కవర్లే దర్శనమిస్తుంటాయి. నిత్యావసరాలు, కాయగూరలు తీసుకురావ డానికి చాలామంది ప్లాస్టిక్ సంచులే ఉపయోగిస్తారు. వీటికి బదులుగా క్లాత్ బ్యాగ్స్ ఉపయోగించడం, నిత్యావసరాలను గాజు/ స్టీల్/సిలికాన్‌తో తయారుచేసిన డబ్బాల్లో భద్రపరచుకోవడం.. వంటివీ కిచెన్‌లో కాలుష్యాన్ని తగ్గించుకునేందుకు చక్కటి ప్రత్యామ్నాయ మార్గాలు అంటున్నారు నిపుణులు.

# మెరిసే చర్మం కోసం..

**మచ్చల్లేని చర్మంతో ఉండాలని ఎవరి కుండదు. కానీ చర్మంపై అక్కడక్కడా వచ్చే తెల్ల మచ్చలు అందాన్ని పాడుచేస్తాయి. శరీరంలో మెలనిన్ ఉత్పత్తి తక్కువ కావడంతో ఈ మచ్చలు ఏర్పడు తుంటాయి. కొన్ని చిట్కాలను పాటించడం ద్వారా నివారించవచ్చు.**

**దానిమ్మ తొక్కలు ...** చెంచా దానిమ్మ తొక్కల పొడికి అదే పరిమాణంలో రోజ్‌వాటర్‌ను కలిపి ముఖానికి రాయాలి. పావుగంటాగి చల్లటి నీటితో కడిగి శుభ్రం చేస్తే సరి. ఇది చర్మాన్ని లోపలి నుంచి హైడ్రేట్ చేస్తుంది. దురద, యాక్నే నుంచి రక్షణ కల్పించి ముఖాన్ని మెరిపిస్తుంది. మచ్చలనీ తగ్గిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి.



**టీ ట్రీ ఆయిల్..** చర్మంపై మచ్చలు, మురికిని తొలగించడంలో సమర్థవంతంగా పని చేస్తుంది. ఇందులోని యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ లోణాలు చర్మాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి. శరీరం నుంచి వెలువడే చెమట బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని కారణంగా అనేక చర్మ సమస్యలు కలుగు తాయి. ఇలా కాకూడదంటే టేబుల్‌స్పూన్ ఆలివ్ ఆయిల్‌కి అదే పరిమాణంలో కొబ్బరి నూనె, పదిచుక్కల టీ ట్రీ ఆయిల్ కలిపి మృదువుగామర్దన చేయాలి. అరగంటాగి గోరువెచ్చని నీళ్లతో శుభ్రపరచాలి. ఇలా రోజూ రెండు సార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

**కొబ్బరినూనె:** ఇందులో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు పుష్కలం.ఇవి చర్మంపై ఫంగల్ ఇన్‌ఫెక్షన్లను తొలగించి ముఖాన్ని మెరిపిస్తాయి. రోజూ నిద్రించే ముందు రాస్తే..తగిన తేమ అంది చర్మం నిగనిగలాడుతుంది.

**నిమ్మ, చక్కెర స్క్రబ్..** చెంచా చక్కెరకికొద్దిగా నిమ్మరసం తేనె కలిపి సమస్యల ఉన్న చోట రాయాలి. నిమ్మలోని సి విటమిన్ పిహెచ్ స్థాయుల్ని సమతుల్యం చేస్తుంది. తెల్లమచ్చలను నివారిస్తుంది. తేనేలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి తగినంత తేమను అందించిమెరిసేలా చేస్తాయి.

**చందనం, రోజ్‌వాటర్‌మాస్క్:** తగినంత చందనం పొడికి సరిపడా గులాబీనీరు కలిపి మెత్తని పేస్టు చేసుకోవాలి. దీన్ని తెల్లమచ్చలున్న చోట రాసి ఆరాక చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి. గంధంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ముఖాన్ని తేమగా కాంతమంతంగా కనిపించేలా చేస్తాయి.

# దైవకృప

ముఖ్యంగా చేసిన పని విజయవంతమైనప్పుడు అది తన కృషితోనే సాధ్యమైంది అనడం పరిపాటి. కానీ దైవకృప లేనిదే ఏదీ పూర్తికాదని, మనం నిమిత్తమాత్రులమే అని మహనీయులు ఉద్ఘాటించారు. అర్జునుడు మత్స్య యంత్ర పరీక్షలో నెగ్గి ద్రౌపదిని వివాహం చేసుకున్నాడు. ఆ సందర్భంలో స్వయంవర మేడుకకు విచ్చేసిన రాజులు, పెద్దలు అందరూ అర్జునుణ్ణి అభినందించారు. కృష్ణుడు మాత్రం నోరు మెదపక పోవడంతో బావ, నువ్వొక్కడివే నన్ను ప్రశంసించ లేదు. ఎందుకో తెలుసుకోవచ్చా? అనడిగాడు అర్జునుడు. అప్పుడు కృష్ణుడు ఇందులో నీ గొప్పతనం ఏముంది అర్జునా? అన్నాడు. అదేంటి విలువిద్యలో అన్ని మెలకువలూ ఉపయోగించి ఏకాగ్రతతో మత్స్యయంత్రంలో ఉన్న చేపకన్నును, కింద జలాశయంలో దాని నీడను చూసి బాణం ప్రయోగించడం చిన్న విషయమా? తక్కిన రాజులు చేయలేని పనిని నేను చేశాను కదా' అన్నాడు అర్జునుడు. కృష్ణుడు నవ్వి అర్జునా! నీకంటే ముందు వాళ్లకి జలాశయంలో నీళ్లు గాలికి అలలుగా కదలడం వల్ల చేప నీడను సరిగా చూడలేక పోయుంటారు. అలా గురి తప్పి ఉంటుంది. నువ్వు బాణం ఎక్కుపెట్టినప్పుడు వాయుదేవుడు సహకరించి నందున అలలు లేక చేప కన్నును స్పష్టంగా చూసి గురిపెట్టగలిగావు. అంతే అన్నాడు. కనుక నేను అనే అహం లేకుండా ప్రయత్నించాలి. దానికి దైవకృప తోడైతేనే పనిలో విజయం సాధ్యమౌతుంది.



ఆధ్యాత్మికం

# విమర్శల్ని విందాం!

**'పని బాగా చేశారు' అన్నది వినడానికి చాలామంది ఇష్టపడతారు.** విమర్శను మాత్రం తట్టుకోలేరు. ముఖ్యంగా ఎంత కష్టపడి పనిచేసినా... అమ్మాయిల విషయంలో మాత్రం ఆఫీసుల్లో ప్రత్యేక లెన్స్‌లు పనిచేస్తాయి. అంటే వారి, ప్రవర్తన దుస్తులు... ఇలా ఎన్నో అంశాల ఆధారంగా జడ్జ్ చేస్తారు. అలాంటప్పుడు కోపం, బాధ, అసహనం వంటివి కలగడం సహజమే. అలాగని వాటిని వినడానికి అయిష్టత ప్రదర్శించలేదు కదా? ఎవరైనా ఏదైనా అన్నారనుకోండి వెంటనే సమాధానం ఇవ్వొద్దు. విమర్శ, ఫీడ్‌బ్యాక్... ఏదైతేనేం పూర్తిగా వినండి మనం వింటేనే అవతలివాళ్లూ తరవాత మనం చెప్పేది వింటారు. ముఖ్యంగా పూర్తిగా వింటేనే దానికి దీటైన సమాధానాన్నీ ఇవ్వగలం. పోనీ అవతలివాళ్ల ఆలోచనలైనా తెలుస్తాయి. ఇదీ మంచిదే. దీన్నో బలహీనతగానూ భావించొద్దు. ఈ ఓపిగ్గా వినడం, భావోద్వేగాల



నియంత్రణ, సహానుభూతి వంటి ఎన్నో నైపుణ్యాలను మీకు తెలియకుండానే చేజిక్కించుకుంటారు. ఇవి మిమ్మల్ని మరింత శక్తిమంతంగా మలుస్తాయి. అయినా అన్నిసార్లూ ప్రశంసలు మేలే చేయవు. వాస్తవానికి దూరంగాను తీసుకెళ్లగలవు. అప్పుడప్పుడు విమర్శలనీ తీసుకోవాలి. అప్పుడే మనల్ని మనం తీర్చిదిద్దుకోగలం. మార్చుకుంటూ ముందుకు సాగాలం. కాబట్టి... ఈసారి ఎవరైనా మీ వ్యక్తిత్వం, పనితీరులోపాల గురించి చెబుతుంటే వినండి. అలాగని అవి వాస్తవమని భావించి, మిమ్మల్ని మీరు మార్చుకోమని కాదు. కేవలం వినండి. అవసరమైతే ఉదాహరణలతో చెప్పమనండి. వాస్తవమే అనిపించిందా... 'థాంక్స్' చెప్పి పాటించండి. లేదంటారా వదిలేయండి. ఎంతచెప్పినా ఒకరు 'నువ్విది... ఇలా చేశావ్ లేదా చేస్తావ్' అంటే తెలిసీ తెలియక చేసినా అది బాధగానే అనిపిస్తుంది. వ్యక్తిగత దాడిగానూ తోస్తుంది. అయితే వాళ్లముందు బయటపడాల్సిన పనిలేదు కదా! ఇదీ నేర్చుకోవడమే అనుకుని వినండి. కానీ దానికీ ఓ హద్దు ఉంటుంది. మాట తూలినా, అగౌరవంగా మాట్లాడినా ఊరుకోవద్దు. అయితే ఇది ఎదుగుదలలో ఓ భాగం కాబట్టి, భయపడొద్దు.. ప్రశాంతంగా ఎదుర్కోండి,

### ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో
# ఎయిర్ రైఫిల్ టీమ్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఎయిర్ రైఫిల్ టీమ్ స్వర్ణం గెలుచుకుంది. గురువారం కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరిగిన 2025 ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో రుద్రాంక్ష్ పాటిల్, అర్జున్ బబౌతా, కిరణ్ జాదవ్‌లతో కూడిన భారత పురుషుల ఎయిర్ రైఫిల్ జట్టు బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఈ ముగ్గురూ కలిపి మొత్తం 1892.5 పాయింట్లు సాధించి చైనా (1889.2) కొరియా (1885.7)లను వరుసగా 2వ మరియు 3వ స్థానాలకు నెట్టి, గత 4 ఎడిషన్ల ఆసియా ఛాంపియన్‌షిప్‌లలో భారతదేశం తరపున మూడవ స్వర్ణాన్ని గెలుచుకున్నారు. 2022 విజయం తర్వాత, ఈ ముగ్గురి జట్టుకు ఇది రెండవ ఆసియా స్వర్ణం, అదే సంవత్సరం వారు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో బంగారు పతకాన్ని కూడా సాధించారు.
రుద్రాంక్ష్ పాటిల్ (632.3) మరియు అర్జున్ బాబుటా (631.6) కూడా వ్యక్తిగత ఎయిర్ రైఫిల్ ఫైనల్‌కు అర్హత సాధించారు కానీ వరుసగా నాల్గవ మరియు ఐదవ స్థానంలో నిలిచిన తర్వాత వారి ఖాతాలో మరో పతకాన్ని చేర్చలేకపోయారు. భారత బృందం ఇప్పటికీ సీనియర్స్ పతకాల జాబితాలో 7 పతకాలు, 2 స్వర్ణాలు, 1 రజతం మరియు 4 కాంస్య పతకాలతో చైనా తర్వాత రెండవ స్థానంలో కొనసాగుతోంది.

### ఇంటర్‌స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో
# ధనలక్ష్మికి స్వర్ణం




**న్యూఢిల్లీ:** జాతీయ సీనియర్ ఇంటర్‌స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో ధనలక్ష్మి శేఖర్ అద్భుత విజయంతో సత్తా చాటింది. తమిళనాడులోని చెన్నైలో జరిగిన ఇంటర్ స్టేట్ సీనియర్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మూడు సంవత్సరాల తర్వాత అత్యంత పోటీ నడుమ మహిళల 100 మీటర్ల ఫైనల్లో 27 ఏళ్ల ఆమె స్వర్ణ పతకం సాధించింది. ఆమె 11.36సెకన్ల స్ప్రింట్ వ్యక్తిగత అత్యుత్తమ సమయం అయినప్పటికీ, తమిళనాడుకు చెందిన అభినయ రాజరాజన్ (11.58 సెకన్లు) మరియు కర్ణాటకకు చెందిన స్నేహ ఎస్ఎస్ (11.61 సెకన్లు) వరుసగా రెండవ మరియు మూడవ స్థానంలో నిలిచారు. ఈ రేసులో నిత్య గాంధే (తెలంగాణ) 11.61 సెకన్ల సమయంతో పోడియంను తృటిలో మిస్ అయ్యారు, సాక్షి చవాన్ (గుజరాత్) 11.70 సెకన్ల సమయంతో అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. అగస్టు 2022లో ధనలక్ష్మి కెరీర్‌లో ఆ ఏడాది ప్రారంభంలో డోప్ పరీక్షలో విఫలమైన తర్వాత తన ప్రదర్శనను నిలిపివేసింది. ఈ నిషేధం తొలగింపు తర్వాత ఆమె ప్రాధాన్యత కలిగిన మొదటి సీనియర్ ఈవెంట్ ఈ ఇంటర్ స్టేట్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో విజయంతో స్వర్ణ పతకాన్ని సాధించడం విశేషం. ఇక ఇతర ఫైనలిస్టులలో మహారాష్ట్రకు చెందిన సుదేశ శివంకర్ (11.75సె), కేరళకు చెందిన జిల్నా ఎంవి (11.80సె), మరియు అనుభవజ్ఞుడైన స్ప్రింటర్ ఒడిశాకు చెందిన శ్రబని నందా (11.84సె) ఉన్నారు.

# ఓపెనింగ్ జోడీలో ఛేంజ్
### సవాల్‌గా ప్లేయింగ్ ఎలెవన్.. ప్లేయర్ల బాధ్యతలపై టీమిండియా కసరత్తు




**న్యూఢిల్లీ:** టీం ఇండియా తన ఆసియా కప్ ప్రచారానికి ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. సెప్టెంబరు 10 నుండి ఆసియా కప్ ప్రారంభం కానుంది. తన మొదటి మ్యాచ్‌లో భారత జట్టు యుఎఇ తో, తర్వాత సెప్టెంబర్ 14న తన ప్రత్యర్థి పాకిస్తాన్ తో తలపడుతుంది. మొదటి రౌండ్ చివరి మ్యాచ్‌లో భారత్, ఒమన్ జట్లు తలపడతాయి. ఇందుకోసం 15 మందితో బలమైన భారత జట్టును ప్రకటించారు. వీరిలో స్టార్ ఆటగాళ్లు కూడా ఉన్నారు. దీంతో ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంపిక చేయడం అతిపెద్ద సవాలు కానుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్లేయర్ల బాధ్యతలపై కసరత్తు జరుగుతోంది. జట్టులో ముగ్గురు ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్స్, నలుగురు ఆల్ రౌండర్లు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆసియా కప్ తొలి మ్యాచ్‌లో అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ టీమ్ ఇండియా తరపున ఓపెనింగ్‌లు చేయడం ఖాయం. అభిషేక్ గతంలో కూడా ఓపెనర్‌గా అద్భుతంగా రాణించాడు. ఇప్పుడు, శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా ప్రవేశించడంతో, సంజు శాంసన్ తన ఓపెనింగ్ స్థానాన్ని కోల్పోతాడు. తిలక్ వర్మ మూడో స్థానంలో బరిలోకి దిగడం అవకాశాలు ఉన్నాయి. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాలుగో స్థానంలో. హార్దిక్ పాండ్యా ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. ఇక సంజు శాంసన్ ఆరో స్థానంలో వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్‌గా అవకాశం పొందే అవకాశం ఉంది. శివం దూబే ఏడో స్థానంలో, అక్షర్ పటేల్ ఎనిమిదో స్థానంలో కనిపించే వీలుంది. యుఎఇ పిచ్‌లు స్పిన్నర్లకు అనుకూలంగా ఉండటంతో అక్షర్ పటేల్ స్పిన్ ఆల్ రౌండర్‌గా బరిలోకి దిగే అవకాశం ఉంది. జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి బౌలర్లుగా ప్లేయింగ్ ఎలెవన్‌లో కనిపిస్తారు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శివం దూబే ఆల్ రౌండర్లుగా ఉండటం వలన, టీం ఇండియా ఆరుగురు బౌలర్లను ఉపయోగించుకోగలు గుతుంది. అభిషేక్ శర్మను అదనపు బౌలర్‌గా ఉపయోగించుకునే అవకాశం ఉంది. అందువల్ల టీం ఇండియా 8 మంది బ్యాటర్లతో ప్లేయింగ్ ఎలెవెన్‌ను ఏర్పాటు చేసే అవకాశం ఉంది.




### యూరప్ స్మాష్ క్వార్టర్ ఫైనల్స్‌కు
# మానవ్, మనుష్
### మనుష్, దియా నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** యూరప్ స్మాష్-2025, పురుషుల డబుల్స్ విభాగంలో భారత్ జోడీ మానవ్-మనుష్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. అలాగే మిక్స్‌డ్ డబుల్స్ క్వార్టర్ ఫైనల్‌లో మరో భారత్ జంట మనుష్ షా-దియా చిటాలే రొమేనియన్ ద్వయం చేతిలో నిష్క్రమించింది. స్వీడన్‌లోని మాల్మో అరీనాలో గురువారం జరిగిన యూరప్ గ్రాండ్ స్మాష్‌లో ఐదవ సీడ్ భారత పురుషుల డబుల్స్ జోడీ మనుష్ షా-మానవ్ ఠక్కర్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. ఈ జంట 9-11, 11-4, 11-5, 11-6 తేడాతో నాలుగు ఆటలలో పోలిష్ జంట మిలోజ్ రెడ్జిమ్స్కి-మాసీజ్ కుబ్లిక్ లను ఓడించి, వరుసగా నాలుగోసారి డబ్ల్యూటిటి గ్రాండ్ స్మాష్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో భారత ప్రచారం ముగిసింది. రెండవ రౌండ్‌లో ఏకైక భారతీయుడు మానవ్ ఠక్కర్, దక్షిణ కొరియాకు చెందిన పదహారవ సీడ్ అన్ జాహ్యూన్ చేతిలో 10-12, 7-11, 11-4, 12-14 తేడాతో ఓడిపోయాడు. అలాగే ఆరో సీడ్ భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ మనుష్ షా-దియా చిటాలే కూడా క్వార్టర్ ఫైనల్స్‌లో రొమేనియన్ ద్వయం ఎడ్వర్డ్ ఐయోనెస్కు-బెర్నాడెట్ స్జోక్స్ చేతిలో 10-12, 3-11, 7-11 తేడాతో వరుస గేమ్‌లతో ఓటమి పాలయ్యారు. మహిళల డబుల్స్ విభాగంలో దియా, యశస్విని ఘోడ్పాడేతో కలిసి రెండో రౌండ్లోనే నిష్క్రమించింది. బలమైన జర్మన్ జంట సబీన్ వింటర్-యువాన్ వాన్ చేతిలో 5-11, 10-12, 12-10, 9-11 తేడాతో నాలుగు గేమ్‌ల హోరాహోరీ పోరులో ఓడిపోయింది.

### ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో
# తపస్యాకు స్వర్ణం, శృష్టికి రజతం

**న్యూఢిల్లీ:** అండర్ 20 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025 మహిళల విభాగంలో భారత్ ఖాతాలో తొలి స్వర్ణం జమ అయింది. భారత్ అథ్లెటిక్ తపస్యా స్వర్ణంతో మెరవగా, శ్రుష్టి రజత పతకం గెలుచుకుంది. బల్గేరియాలో గురువారం జరిగిన ఈ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో తపస్యా మహిళల 57 కిలోల బరువు విభాగంలో పోటీ పడి ఫైనల్లో నార్వేకు చెందిన ఫెలిసిటాస్ డొమాజెవాను 5-2 తేడాతో ఓడించింది. తాప్స్య ముందుగా టోర్నమెంట్‌లో తన ప్రచారాన్ని మొదటి రౌండ్‌లో డోల్జోన్ సింగువాపై విజయంతో ప్రారంభించింది. ఆమె తన ప్రత్యర్థిని ఓడించే సమయానికి 6-0తో ఆధిక్యంలో ఉంది. ఆ తర్వాత క్వార్టర్ ఫైనల్స్‌లో ఫ్రాన్స్‌కు చెందిన రొమైస్సా ఎల్ ఖర్రౌబీని ఓడించి, ఆపై ఉత్కంఠభరితమైన సెమీఫైనల్‌లో జపాన్‌కు చెందిన సోవాకా ఉచిడా నుండి 4-3 తేడాతో గట్టి పోటీని ఎదుర్కొంది. ఇక మహిళల 68 కిలోల విభాగంలో భారత్‌కే చెందిన సృష్టి బంగారు పతక పోరులో ఓడిపోయి రజత పతకాన్ని సాధించింది. రే హోషినోతో తలపడిన ఈ భారత క్రీడాకారిణి జపనీస్ క్రీడాకారిణితో పోటీ పడలేకపోయింది, ఆమె చివరి బౌట్‌ను 0-7తో ఓడించింది. శృష్టి అంతకుముందు సెమీఫైనల్లో జర్మనీకి చెందిన లారా కోహ్లర్‌ను 73 తేడాతో ఓడించి బంగారు పతక పోరులో తన స్థానాన్ని సంపాదించుకుంది. అలాగే భారత్‌కు చెందిన ప్రియా మాలిక్, రీనా బరువు విభాగాలలో ఫైనల్‌కు చేరుకున్నారు. మహిళల 76 కిలోల విభాగంలో ప్రియా 10-0 తేడాతో సెర్బియాకు చెందిన ఎవెలిన్ ఉజెల్జిని ఓడించి ఫైనల్‌కు చేరుకోగా, మహిళల 55 కిలోల సెమీఫైనల్లో రీనా 11-1 తేడాతో రొమేనియాకు చెందిన వోయిక్యులెస్కు అలెగ్జాండ్రాను ఓడించింది.







## జియో 799 రీచార్జి రద్దు అవాస్తవం

**హైదరాబాద్, ఆగస్టు21, ప్రభాతవార్త:** రిలయన్స్ జియో రీఛార్జి ప్లాన్ విషయంలో నెలకొన్న గందరగోళంపై ఆ కంపెనీ స్పందించింది. రూ.799 రీఛార్జి ప్లాన్ ను రద్దు చేసినట్లు జరుగుతున్న ప్రచారాన్ని జియో తోసిపుచ్చింది. ఆ ప్లాన్ కొనసాగుతుందని, యూజర్లు ఎప్పటిలానే రీఛార్జి చేసుకోవచ్చని స్పష్టతనిచ్చింది. జియో వెబ్‌సైట్‌తో పాటు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లలో ఈ ప్లాన్ తో అందుబాటులోనే ఉంచినట్లు వివరణ ఇచ్చింది. యూజర్ల అవసరాలకు అనుగుణంగా, అందుబాటు ధరలో రీఛార్జి ప్లాన్లను అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు జియో పేర్కొంది. రూ.799 రీఛార్జి ప్లాన్ తో రీఛార్జి చేసుకుంటే 84 రోజుల వ్యాలిడిటీ పొందవచ్చని, రోజుకు 1.5 జీబీ డేటాతో పాటు అపరిమిత కాల్స్ చేసుకోవచ్చని వివరించింది. అదేవిధంగా ఈ ప్లాన్‌లో రోజుకు వంద ఎస్ఎంఎస్ లు పొందవచ్చని కంపెనీ పేర్కొంది.



## 2030కి రిటైల్‌రంగం రెట్టింపు!

**హైదరాబాద్,ఆగస్టు21, ప్రభాతవార్త:** దేశీయ రిటైల్ రంగం 2030నాటికి సుమారు రూ.168లక్షల కోట్లకు చేరొచ్చని డెలాయిట్-ఫిక్కీ నివేదికలో అంచన వేసింది. వార్షికంగా 10శాతం సమ్మిళత వృద్ధి చెందుతుందని వెల్లడించింది. అయితే హైదరాబాద్, బెంగళూర్ వంటి నగరాలే మొత్తం రిటైల్ స్థలాల్లో గతేడాది 60శాతం వాటా కలిగి ఉన్నాయని పేర్కొంది. ప్రపంచ వాణిజ్య అస్థిరత పరిస్థితుల్లోనూ రాణిస్తున్న గృహ విపణితో రిటైల్ రంగం ఊపందుకుంటుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. పట్టణ, అభివృద్ధి చెందుతున్న విపణుల్లో డిజిటల్ స్వీకరణ, ప్రీమియమైజేషన్, ఈ-కామర్స్ వేగంవంతంగా ఎదుగుతుండడంతో పాటు బలమైన దేశీయ వినియోగం ద్వారా దేశ రిటైల్ రంగంతో పాటు వినియోగదార్ల ధోరణిలో మార్పు సంభవిస్తుందన్నారు. స్పాటింగ్ ఇండియాస్ ప్రైమ్ ఇన్నోవేషన్‌లో మూమెంట్ నివేదిక ప్రకారం 2024లో దేశ రిటైల్‌రంగం విలువ కేవలం రూ. 1.06 లక్షల కోట్ల డాలర్లు (సుమారు రూ.92లక్షల కోట్లు) నమోదైంది. అయితే మాల్స్, హై-స్ట్రీట్ స్థలాలు అనుభవ కేంద్రాలుగా అభివృద్ధి చెందుతుండడంతో బెంగళూర్, హైదరాబాద్ వంటి నగరాల్లో రిటైల్ స్థలాల సెర్చ్‌లో 60% వాటఉందని డెలాయిట్-ఫిక్కీ వివరించింది.

# జిఎస్టిలో ఇక రెండే శ్లాబులు!

## పన్ను సంస్కరణలకు మంత్రుల బృందం ఆమోదం
### త్వరలో జిఎస్టీ కౌన్సెల్ తుది నిర్ణయం



**హైదరాబాద్,ఆగస్టు21, ప్రభాతవార్త:** వస్తు సేవల పన్ను సంస్కరణల విషయంలో కేంద్రం ముందడుగు వేసింది. ఈ క్రమంలో పరోక్ష పన్నుల విధానంలో రెండు శ్లాబులు ఉంచాలనే ప్రతిపాదనలకు కేంద్రమంత్రుల బృందం ఆమోదించింది. 12,28 శాతం శ్లాబులు తొలగించి 5,18 శాతం శ్లాబులు ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపినట్లు బిహార్ డిప్యూటి సిఎం, రేటు హేతుబద్ధీకరణ జీవోఎం కన్వీనర్ సామ్రాట్ చౌదరి పేర్కొన్నారు. అయితే హేతుబద్ధీకరణపై కేంద్రం చేసిన రెండు ప్రతిపాదనలను జీవోఎం ఆమోదించినట్లు మీడియాకు వివరించారు. కేంద్ర ప్రతిపాదనల్లో అల్ట్రా లగ్జరి, సిన్‌గూడ్స్ లపై 40శాతం పన్ను విధించనున్నట్లు యూపీ ఆర్థికమంత్రి సురేశ్‌కుమార్ ఖన్నా వివరించారు. కార్లు, సిన్‌గూడ్స్‌వంటి అల్ట్రా లగ్జరీ వస్తువులపై ప్రస్తుత పన్ను రేటు కొనసాగించేందుకు తమ రాష్ట్రం 40శాతం జీఎస్టి రేటుపై లెవీని ప్రతిపాదించిందని పశ్చిమబెంగాల్ ఆర్థికమంత్రి చంద్రిమాభట్టాచార్య అన్నారు. అయితే కొత్త శ్లాబుల అమలు తర్వాత కేంద్రం, రాష్ట్రాలకు కలిగే ఆయా నష్టాల గురించి ప్రతిపాదనల్లో ప్రస్తావించలేదని ఆమె వెల్లడించారు. రేటు హేతుబద్ధీకరణపై సామ్రాట్ చౌదరి ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యుల మంత్రుల బృందం గురువారం భేటి అయింది,
ఇందులో ప్రస్తుత నాలుగు శ్లాబుల స్థానంలో రెండు మాత్రమే ఉంచనున్నారు.దీంతో హానీకర ఉత్పత్తులకు 40శాతం జీఎస్టి విదించేందుకు ఆమోదం అంగీకరించింది. జీఎస్టి కౌన్సిల్‌లో ఫైనల్ నిర్ణయం తీసుకోనున్నారు.ఇదిలా ఉండగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీకి సంబంధించి కొద్ది రోజులుగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. దీనిని సరళీకరించే దిశగా సంస్కరణలు తీసుకురానున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ ఇటీవల స్వయంగా ప్రకటించిన సంగతి తెలిసిందే.

**బీమా పాలసీలపై మినహాయింపు...**
సామాన్యులు ఎక్కువగా వినియోగించే నిత్యావసరాలపైనే జీఎస్టీ రేట్లను క్రమంగా తగ్గించనున్నట్లు స్పష్టం చేశారు. ఇక హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంపైనా జీఎస్టీ మినహాయించేందుకు కేంద్రం సుముఖంగా ఉంది. బీమా మార్కెట్ విస్తరణ ప్రాధాన్యం, పెట్టుబడుల కోసం మరింత ఆకర్షణీయంగా మార్చే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే ఇప్పటికే బీమా పాలసీలపై జీఎస్టీ మినహాయించాలని కేంద్రం భావిస్తుంది.ప్రస్తుతం హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ కొత్త పాలసీ లేదా రెనివల్ అయితే దాని ప్రీమియంపై 18 శాతం జీఎస్టీ ఉంది. మీ ప్రీమియం రూ. 20 వేలు అయితే జీఎస్టీతో కలిపి రూ. 23,600 చెల్లించాలి. జీఎస్టీ మినహాయిస్తే.. కేవలం రూ. 20 వేలు చెల్లిస్తే సరిపోతుంది. ప్రస్తుత మీ ప్రీమియం జీఎస్టీ కలిపి ఉంటుంది కాబట్టి.. మినహాయింపు నిర్ణయంతో దాదాపు 15 శాతం వరకు బీమా ధర తగ్గొచ్చని అంచనా వేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో జీవిత, ఆరోగ్య బీమాలు రూ. 8262 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి అందజేశాయి.
రీఇన్సూరెన్స్ మరో రూ. 1500 కోట్లు తెచ్చింది. ఈ ప్రతిపాదన చట్టరూపం దాల్చితే ప్రీమియం తగ్గుతుంది. అయితే బీమా కంపెనీలు ఇప్పటివరకు డిస్ట్రిబ్యూషన్, కస్టమర్ సర్వీస్, టెక్నాలజీ వంటి వాటిపైన చెల్లించిన వ్యయాల్ని ఇన్‌పుట్ టాక్స్ రూపంలో వెనక్కి తీసుకుంటున్నాయి. ఇప్పుడు జీఎస్టీ తొలగిస్తే ఇన్‌పుట్ క్రెడిట్ సరాసరి ఆగుతుంది. అప్పుడు బీమా సంస్థల వ్యయాలు వెనక్కిరావు. అప్పుడు వాటి నష్టాల్ని భర్తీ చేసుకునేందుకు బేస్ ప్రీమియం ధరల్ని బీమా కంపెనీలు పెంచొచ్చు. పాలసీలపై జీఎస్టీని సున్నా స్థాయికి తీసుకురావాల్సి ఉంటుంది. అయితే సెప్టెంబరులో జరిగే జిఎస్టి కౌన్సిల్ మీట్‌లో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.




## జిసిసి చూపు హైదరాబాద్ వైపే!

**హైదరాబాద్,ఆగస్టు21, ప్రభాతవార్త:** బడాస్థాయి కంపెనీలకు చెందిన జిసిసి (గ్లోబల్ కేపాబిలిటి సెంటర్)లను ఆకర్షించడంతో హైదరాబాద్ పేరే చక్కర్లు కొడుతుంది. రోజురోజుకు కొత్త కంపెనీలు ఇక్కడ ఏర్పాటవుతున్నాయి. ఇందులో ఆర్థిక సేవలు, జీవశాస్త్రాల విభాగానికి చెందిన సంస్థలు ఎక్కువ ఉన్నాయి. అయితే కొన్ని వారాల్లోనే అమెరికా, ఆస్ట్రేలియా, ఐరోపా దేశాలకు చెందిన కంపెనీలు తమ జిసిసిలను నగరంలో ఏర్పాటుచేశాయి. యూఎస్‌కు చెందిన సంపద నిర్వహణ, ఆర్థికసేవల సంస్థ అమెరిప్రైస్ ఫైనాన్షియల్, అమెరికాకే చెందిన డెయిరీ,పశుపోషక ఉత్పత్తుల సంస్థ లాండ్ఓలేక్స్, ఆటోమేటివ్ సర్వీసెస్ సంస్థ హాల్‌మ్యాన్‌లు స్థాపించాయి. ఇక ఆస్ట్రేలియాకు చెందిన ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ మెక్వారీ గ్రూపు,జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌స్టాక్ ఎక్స్ఛేంజిని నిర్వహించే సంస్థ కూడా డాయిష్ బోర్స్ సైతం హైదరాబాద్‌లో జిసిసి కేంద్రాలు ప్రారంభించాయి. ప్రముఖ 10ఫార్మ కంపెనీల్లో ఎనిమిది కంపెనీలు ఉన్నాయి. ఎలీలిల్లి, నొవార్టిస్, బిఎంఎస్, సనోఫి, రోష్, ఆమ్‌జాన్‌చబేయర్, ఎంఎస్‌డీతో పాటు హెల్త్‌కేర్ సేవా సంస్థ, ఎవర్‌నార్త్, ఇక ప్రపంచంలోని అతిపెద్ద యానిమల్ హెల్త్‌కంపెనీ అయిన జోటిఫ్ పరిశోదన కేంద్రం, ఫార్మ, ఐటీసైన్స్‌సంస్థలు నెలకొల్పాయి. అలాగే రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సేవల సంస్థ అయిన వెస్టియన్ నివేదిక ప్రకారం కొత్త జిసిసిలను హైదరాబాద్ ఆకట్టుకుంటుందని, బెంగళూర్‌తో పోటీపడుతుంది. దేశంలో 1700 జిసిసిలు ఉండగా, ఇందులో బెంగళూర్‌లో 487 కేంద్రాలు ఉండగా...హైదరాబాద్‌లో 273 ఉన్నాయి. తర్వాత స్థానాల్లో చెన్నై, ఢిల్లీ, ఎన్‌సిఆర్, ముంబాయ్ ఉన్నాయి. 2028నాటికి జిసిసిల సంఖ్య 2100కు చేరుతుందని ప్రభుత్వ వర్గాలు, వాణిజ్య నిపుణులు భావిస్తున్నారు.

### చైనా దిగుమతులు తగ్గించి..
# దేశీయ ఉత్పత్తులు పెంచాలి

**హైదరాబాద్,ఆగస్టు21, ప్రభాతవార్త:** చైనా ఎగుమతులైనా అరుదైన ఖనిజాలు, ఎరువులపై ఆంక్షలను సడలించేందుకు చైనా నిర్ణయించడం సానుకూల పరిణామమేనని గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనిషియేటివ్ (జిటిఆర్ఐ) వెల్లడించింది. అయితే చైనాపై ఆధారపడటాన్ని తగ్గించి భారత్‌లో తమదైన స్థాయిలో ఉత్పత్తులు పెంచాల్సిన అవసరం ఉందని వివరించింది. అదేవిధంగా 100బిలియన్ డాలర్ల వాణిజ్య లోటును భారత్ కలిగి ఉండడం ఆందోళనకర పరిస్థితికి సంకేతమని పేర్కొంది. 2014 నుంచి 2024 నడుమ భారత్ దిగుమతుల్లో చైనా పాత్ర మరింత పెరిగింది. దేశీయ తయారీదార్ల ప్రయోజనాలను పరిరక్షించాలంటే చైనా నుంచి దిగుమతులను తగినగంచుకోవడమే కాకుండా తయారీపై మరింతగా పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందని జీటిఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ తెలిపారు. చైనాకు భారత్ ఎగుమతులు తగ్గుతుండడంతో వాణజ్య లోటు భారీగా పెరిగేందుకు కారణం. ఇరు దేశాల మద్య ద్వైపాక్షిక వాణిజ్యంలో భారత్ వాటా రెండు దశాబ్ధాల క్రితం 42.3శాతం కాగా...ప్రస్తుతం 11.2శాతం తగ్గిందని వివరించింది. దీంతో భారత్ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ముప్పు అవకాశాలు పెరుగుతాయి. ఈ క్రమంలో దేశీయ ఉత్పత్తి సామార్థ్యాన్ని పెంచుకోవడంపై దృష్టిపెట్టాలని పేర్కొన్నారు. భారత్ టెలికాం, ఎలక్ట్రానిక్స్ దిగుమతుల్లో చైనా వాటా 57.2శాతానికి చేరగా.. యంత్రాలు, హార్డ్‌వేర్‌ల విభాగంలో 44శాతం రసాయానాలు, ఔషదాల విభాగంలో 28.3శాతం దిగుమతులు చైనా నుంచే భారత్‌కు చేరుతున్నాయని వెల్లడించారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.